# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, జూన్ 23, 2025 | సంపుటి - 20 | సంచిక 262 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## బనకచర్ల విషయంలో తగ్గే ప్రసక్తే లేదు

### టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రివర్గంలో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బనకచర్ల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని అన్నారు. అయినవారి పేర్లు వెల్లడించాలని సిట్ ను కోరుతున్నానని చెప్పారు. 2లో



## కల్తీ విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు

### క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు చేయాలి

మూడున్నరేళ్లలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

కరీంనగర్ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు

కరీంనగర్ : కల్తీ విత్తనాలు అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకుంటా మని, క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు చేయాలని సంబంధిత అధికారులను ఐటీపరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొన్నం ప్రభాకర్లతో కలిసి కరీంనగర్ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాబోయే మూడున్నరేళ్లలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని,ఈ విషయంలో రాజకీయాలకు తావు లేదని,పార్టీలకు అతీతంగా నిరుపేదలకు ఇళ్లను కేటాయిస్తామన్నారు. అక్రమాలకు తావు లేకుండా ఇందిరమ్మ కమిటీల ద్వారా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని, మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. వరి మాత్రమే కాకుండా ఆదాయాన్ని అందించే ఇతర పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కల్తీ విత్తనాలు అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్యం, వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తోందని,అందుకు అనుగుణంగానే కలెక్టర్లు క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింత పెంచేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. క్షేత్రస్థాయిలో ఇప్పుడిప్పుడే మార్పు కనిపిస్తుందని, ఇందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులు, అధికారులకు మంత్రి అభినందనలు తెలిపారు. మిగతా 2లో



## ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం

### ఇజ్రాయెల్‌పై క్షిపణులతో విరుచుకుపడుతున్న ఇరాన్

జెరూసలెం: ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. ఇజ్రాయెల్ దాడులకు దీటుగా ఇరాన్ ప్రతీకార దాడులు నిర్వహిస్తోంది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడుతోంది. ఇరాన్‌లోని సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులకు పాల్పడుతోంది. ఇరాన్ మిస్సైల్ లాంచర్లను ఇజ్రాయెల్ ధ్వంసం చేసింది. రెండు ఇరాన్ డ్రోన్లను ఇజ్రాయెల్ కూల్చేసింది. టెల్ అవీవ్, జెరూసలెం సహా పలు ప్రాంతాల్లో పేలుళ్లు జరుగుతున్నాయి. మిగతా 2లో

## బాంబు పేల్చిన ఇరాన్..

### 'హర్మ్యూజ్ జలసంధి' మూసివేత!




టెహ్రాన్ : తమ దేశంలోని అణు స్థావరాలే లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేస్తున్న నేపథ్యంలో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఇరాన్ ప్రపంచ దేశాలకు షాక్ ఇచ్చింది. ప్రపంచ చమురు మార్కెట్‌కు కీలకంగా ఉన్న హర్మ్యూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయానికి ఇరాన్ పార్లమెంట్ ఆమోదం తెలిపింది.



## తెలంగాణకు ఏకైక రక్ష బీజేపీ మాత్రమే

- ఆరు గ్యారెంటీలు పూర్తిగా అమలు చేయలేక రేవంత్ ప్రభుత్వం చేతులెత్తేసింది..
- మోదీ ప్రభుత్వం ఒక్క రూపాయి దుర్వినియోగం చేయలేదు..
- మోదీ ప్రభుత్వంలో సాహెూసోపేత ఆపరేషన్లు..
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఫైర్

హైదరాబాద్ : మహిళలు, రైతులు, నిరుద్యోగ యువకులు, దళితులకు డిక్లరేషన్ల పేరుతో అనేక హామీలు ఇచ్చి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెన్నుపోటు పొడిచారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులు ఇచ్చేవారు లేరని, తనను నమ్మేవారు లేరని.. సీఎం రేవంత్‌రెడ్డి చేతులెత్తేశారని విమర్శించారు. ఈ మేరకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. పరిపాలన చేతగాక, హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేతులెత్తేసిందని మండిపడ్డారు. 2లో



## మూడున్నరేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

నల్లగొండ : రానున్న మూడున్నరేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇళు కట్టించి తీరుతామని, లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగబోమని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా, నకిరేకల్ మినీ స్టేడియంలో స్థానిక మిగతా 2లో

## కెసిఆర్‌కు రేవంత్ సర్కారే రక్షణ కవచం

### కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బిజెపిపై విషప్రచారం


### కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్ : కెసిఆర్‌కు రేవంత్ సర్కారే రక్షణ కవచంలా మారిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కుటుంబానికి ఎటిఎంలా మారిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బిజెపిపై విషప్రచారం జరుగుతోందని, ఈ ప్రాజెక్టు విషయంలో తమ పార్టీ స్టాండ్ వెరీ క్లియర్‌గా ఉందని, ప్రధానమంత్రి మోడీ చెప్పిన మాటలే పార్టీ విధానం అన్నారు. ఈ ప్రాజెక్టుపై సిబిఐ విచారణ జరపాలన్నదే తమ డిమాండ్ అన్నారు. గత ఎన్నికల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయమని, దీనిపై సిబిఐ విచారణ జరపాలని మిగతా 2లో

## నక్సల్స్‌ను వర్షాకాలంలోనూ నిద్రపోనీయం


### కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా



రాయపూర్: వర్షాకాలం సీజన్‌లోనూ నక్సల్స్‌ను విశ్రాంతి తీసుకోనీయమని, నక్సల్స్ ఏరివేత ఆపరేషన్ ఆ సీజన్‌లోనూ కొనసాగు తుందని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా హెచ్చరించారు. నక్సల్స్ తో చర్చల ప్రసక్తే లేదని పునరుద్ఘా టించారు. ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని నవ రాయ్‌పూర్ అటల్ నగర్‌లో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్శిటీ సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు అమిత్‌షా ఆదివారంనాడు శంకుస్థాపన చేశారు. 2లో

## నేడు పంచాయతీ ఎన్నికలపై కీలక నిర్ణయం

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సోమవారం జరిగే మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు, జిల్లా మండల పరిషత్ ఎన్నికల్లో వేటికి ముందుగా నిర్ణయించాలనే అంశంపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరుగనున్నది. 2లో




## నాన్ టాక్స్ రెవెన్యూపై దృష్టి సారించండి

### సచివాలయంలో ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ అండ్ కేపిటెల్ సబ్ కమిటీ సమావేశం

### సబ్ కమిటీ ఛైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

నాన్ టాక్స్ రెవెన్యూ రాబడులను పెంచడంపై అధికారులు సీరియస్‌గా దృష్టి సారించాలని ఇన్ ఫ్రా స్ట్రక్చర్ అండ్ కేపిటెల్ సబ్ కమిటీ ఛైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన అసెట్స్ సబ్ కమిటీ మంత్రివర్గ ఉప సంఘం భేటీలో మంత్రులు, కమిటీ సభ్యులైన ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమవేశం నిర్వహించారు. నాన్ టాక్స్ రెవెన్యూ తో పాటుగా కేంద్ర నిధులను కూడా సాధించుకోవలని చెప్పారు.



హైదరాబాద్ : గత ప్రభుత్వ పథకాలను ఒక్కటి కూడా ఆపకుండా కొత్తగా 33,600 కోట్ల రూపాయల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. అధికారంలోకి వచ్చిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన ప్రభుత్వానికి ఔటర్ రింగ్ రోడ్, ఎక్సైజ్ ఆదాయాలు రాకుండా పోయాయని ఆయన చెప్పారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక, మహాలక్ష్మి, ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు సహా పలు కొత్త పథకాలను ప్రజలకు ఇస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. బడ్జెట్ నిధులు కొన్ని శాఖలు అధికంగా, మరికొన్ని శాఖలకు అతి తక్కువగా అందుతున్నాయి. 2లో



# కల్తీ విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు

బడిబాటలో చురుగ్గా పాల్గొనాలని ప్రజా ప్రతినిధులను ఆయన కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఇప్పటికే ప్రభుత్వం తరఫున ప్రత్యేక శిక్షణ ఇప్పించామని,రాబోయే రోజుల్లో మరిన్ని శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని, శ్రీధర్ బాబు అన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థుల నమోదు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు.కరీంనగర్ లోని జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితుల పై నివేదిక అందించాలని సంబంధిత జిల్లా కలెక్టర్ ను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.

# బనకచర్ల విషయంలో తగ్గే ప్రసక్తే లేదు

మాజీ సిఎం కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రమేయంతోనే ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు భావిస్తున్నాం అని తెలియజేశారు. ఫోన్ ట్యాపింగ్‌లో భాగమైన ప్రతీ ఒక్కరూ జైలుకు వెళ్లారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# బిజెపిపై తప్పుడు ప్రచారం చేయడం తగదు

కాంగ్రెస్, బిఆర్ఎస్ రూపాయి నాణేనికి బొమ్మా బొరుసు లాంటివని విమర్శలు గుప్పించారు. అందుకే కెసిఆర్ అవినీతికి పాల్పడ్డారని ఆధారాలున్నా అరెస్ట్ చేయడం లేదని సిఎం రేవంత్ రెడ్డికి చురకలంటించారు. కాళేశ్వరంపై బిజెపి స్టాండ్ వెరీ క్లియర్ గా ఉందని, పిఎం మోడీ స్టాండే బిజెపి స్టాండ్ అని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఊసరవెల్లి మాదిరిగా విధానాలు మార్చుకునే పార్టీ బిజెపి కాదని వివరించారు. కాళేశ్వరం కెసిఆర్ కుటుంబానికి ఎటిఎంగా మారిందన్నది నగ్న సత్యమన్నారు. 10 ఏళ్లు నీతివంతమైన పాలన చేసిన మోడీ ఏ ఆధారాల్లేకుండా కెసిఆర్ కుటుంబానికి కాళేశ్వరం ఎటిఎంగా మారిందని చెబుతారా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. కాళేశ్వరం పూర్తి అవినీతిమయమైన ప్రాజెక్టు అని 38 వేల కోట్ల ప్రాజెక్టును 1.2 లక్షల కోట్ల అంచనాలు పెంచి కెసిఆర్ దోచుకున్నది ముమ్మాటికీ నిజం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన కొందరు అధికారులు వందల కోట్లు సంపాదించారంటే ఎంత అవినీతి జరిగిందో ప్రజలు ఆలోచించు కోవాలన్నారు. అధికారులనే బలి చేసి కెసిఆర్ కుటుంబాన్ని కాపాడతా మంటే ఎట్లా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బండి సంజయ్ నిలదీశారు.

# కెసిఆర్‌కు రేవంత్ సర్కారే రక్షణ కవచం


రాహుల్ గాంధీ చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రూ.38 వేల కోట్ల ప్రాజెక్టును రూ.1.2 లక్ష కోట్ల అంచనాలు పెంచిన కెసిఆర్ కుటుంబం వేల కోట్లు దోచుకుందని ఆరోపించారు. ఇన్ని లక్షల కోట్లతో చేపట్టిన ఈ భారీ ప్రాజెక్టుతో ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. 11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతూ నీతివంతమైన పాలన అందిస్తున్న మహానాయకుడు మోడీ ఏ ఆధారాల్లేకుండా కాళేశ్వరం కెసిఆర్ కుటుంబానికి ఎటిఎంగా మారిందని చెబుతారా? ఆలోచించాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన అధికారులే వందల కోట్లు సంపాదించారంటే, ఇక కెసిఆర్ కుటుంబం ఏస్థాయిలో అవినీతికి పాల్పడిందో అర్థం చేసుకోవచ్చున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ కుటుంబాన్ని వదిలేసి కొందరు అధికారులనే బలి చేయాలనుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. కెసిఆర్ అవినీతికి పాల్పడ్డారని ఆధారాలున్నా ఇంకా ఎందుకు ఆయనను అరెస్ట్ చేయడం లేదన్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విచారణపై తమకు నమ్మకం లేదని, సిబిఐ విచారణ జరపాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అన్నారు. కేబినెట్ ఆమోదం, సబ్ కమిటీ సిఫారుసులతో కాళేశ్వరం కట్టా రని బిఆర్ఎస్ చెబుతుంటే%ౌ% ఆ ఆధారాలు ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. తుమ్మల నాగేశ్వరరావు ఇప్పుడు కూడా మంత్రిగా ఉన్నారు కదా? వాస్తవాలు ఆధారాలతో సహా ప్రజల ముందుంచాలని కోరుతున్నామని అన్నారు. కాళేశ్వరం వల్ల వచ్చిన లాభమేంది? రూ.లక్ష కోట్ల ప్రజా ధనాన్ని దోచుకోవడం తప్ప సాధించిందేముంది? కాళేశ్వరం వల్ల భూగర్భజలాలు పెరిగాయి.. పంట దిగుబడి పెరిగింది.. కాల్వలు నిండాయని చెప్పడం పచ్చి అబద్ధం అని మండిపడ్డారు. కాళేశ్వరంలో నీళ్లు లేకపోయినా ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో పంట దిగుబడి వచ్చింది కదా? మరి దీనికేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. వానలు పడి కాలువలు, చెరువులు నిండితే కాళేశ్వరం వల్లే అవనీ నిండినట్లు ఫోజులు కొట్టిన దుర్మార్గులు బిఆర్ఎస్ నేతలని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా ముందుకు సాగాలన్నదే తమ పార్టీ అభిమతం అన్నారు. 'కెసిఆర్‌కు నోటీసులు ఒట్టి డ్రామా%ౌ%. అందుకే ఎన్ని కేసులున్నా అరెస్ట్ చేయడం లేదు.. మాకు అధికారం ఉంటే ఈపాటికే కెసిఆర్‌ను, అవినీతిపరులను ఎప్పుడో జైల్లో వేసేవాళ్లం. రాష్ట్ర ప్రభుత్వంతో పనిలేకుండా కేంద్రమే నేరుగా సిబిఐతో విచారణ చేయించే అవకాశముంటే%ౌ% కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఈపాటికే వాళ్లను బొక్కలో వేసేవాళ్లం' అని అన్నారు.

కాంగ్రెస్, బిఆర్ఎస్ వేర్వేరు కాదు..

నిజానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కానేకాదని, సంయుక్తంగా ప్రభుత్వాన్ని నడుపుతున్నాయని వ్యాఖ్యానించారు. ఈ రెండు పార్టీలు నాణేనికి బొమ్మాబొరుసులాంటివి. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేనందునే డిజైన్‌ను మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించామని చెప్పడం పచ్చి అబద్ధమని అన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర 165 టిఎంసిల నీటి లభ్యత ఉందని సాక్షాత్తు సిడబ్ల్యూసిఎ రిపోర్ట్ ఇచ్చిందన్నారు. తుమ్మడిహట్టి దగ్గర ప్రాజెక్టు కడితే రూ.38 వేల కోట్లతోనే పూర్తయితది, కానీ కెసిఆర్ కుటుంబానికి కమీషన్లు రావు.. అందుకే కాళేశ్వరం పేరుతో డిజైన్‌ను మార్చి 38 వేల కోట్ల ప్రాజెక్టును 1 లక్షా 20 వేల కోట్లకు పెంచి ఎటిఎంలా వాడుకున్నరని ఆరోపించారు. 'కాళేశ్వరం సహా అన్ని నిర్ణయాలు కెసిఆర్ ఒక్కరే సొంతంగా తీసుకున్నారన్నది నిజం. ఆ మాట ఆయనే చాలాసార్లు చెప్పిండు కదా. నదులకు నడక నేర్పింది కెసిఆరేనని ఆ కుటుంబమంతా మాట్లాడింది కదా? ఇయాళ ఎందుకు మాట మారుస్తున్నారు? కాళేశ్వరం ప్రాజెక్టు నిర్ణయం తనది కాదని ఎందుకు తోకముడుస్తున్నారు..? ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

జర్నలిస్టు స్థలాలపై మంత్రి ఉత్తమ్‌తో మట్లాడతా..

కరీంనగర్ జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలకు సంబంధించిన ఫైల్ విషయంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడానని పేర్కొన్నారు. సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితోనూ మాట్లాడి తప్పకుండా స్థలాలిచ్చేలా కృషి చేస్తానని అన్నారు. మిగిలిన అర్హు లైన జర్నలిస్టులందరికీ కూడా స్థలాలు ఇప్పించేందుకు యత్నిస్తానని తెలిపారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే తప్పకుండా స్థలాలిచ్చే బాధ్యత తీసుకుంటానని అన్నారు.



# నాన్ టాక్స్ రెవెన్యూపై దృష్టి సారించండి

బడ్జెట్‌ని అన్ని శాఖల, డిపార్ట్మెంట్లకు సమానంగా పంచాలి. డిపార్ట్మెంట్ల మధ్య ఖర్చు అంతరాలను తగ్గించి.. అన్నింటిని ఒకే స్థాయిలోకి తీసుకురావాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపులను అన్ని శాఖలు, డిపార్ట్మెంట్లకు సమానంగా పంచబడాలి. అలాగే రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో పెండింగ్ లో ఉన్న మేజర్ ప్రాజెక్టులను ప్రాముఖ్యతను అనుసరించి వెంటనే పూర్తి చేయాల ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రం అవసరాలను, ప్రాముఖ్యతల మేరకు బడ్జెట్ నిధులను ఖర్చు చేయాలి. డిపార్ట్ ఖర్చులను కూడా రేషనలైజేషన్ చేసుకుని ప్రయారిటీల అధారంగా ముందుకు వెళ్లాలి. రెవెన్యూ తీసుకువచ్చే శాకలు, డిపార్ట్ మెంట్లపై సీరియస్ గా దృష్టి సారించాలి. అవసరాల మేరకు ఖర్చును చేయాలని సూచించాను. స్టేట్ రియలిస్టిక్ గా, లాజికల్ గా ఖర్చులను చేయాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. రెవెన్యూను పెంచడం, నాన్ టాక్స్ రెవెన్యూపై అధికారులంతా సీరియస్ గా దృష్టి సారించాలన్నారు. పబ్లిక్ ఇంట్రస్ట్, అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజా ప్రభుత్వం ఆలోచనల మేరకు అందరూ పని చేయాలని అన్నారు. రేషనలైజేషన్ మేరకు పనులను పూర్తి చేయాలి. స్పిల్ ఓవర్ వర్క్ కూడా ప్రయారిటీల మేరకు పూర్తి చేయాలన్నారు. అన్ని శాఖలు సమానంగా అభివృద్ధి చెందితేనే.. రాష్ట్రం సంపూర్ణ స్థాయిలో ముందకు వెళుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాక రాబోయే పది రోజుల్లో రేషనలైజేషన్ పూర్తి చేసి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బాంబు పేల్చిన ఇరాన్..




ప్రపంచవ్యాప్తంగా రోజూవారి చమురు అవసరాల్లో 20 శాతం హర్మూజ్ ద్వారానే రవాణా అవుతుంది. దీంతో దీన్ని మూసివేయడం ద్వారా శత్రువులపై ప్రతీకారం తీర్చుకోవడమే కాక.. ప్రపంచదేశాల మద్దతును కూడగట్టుకోవాలనే యోచనలో ఇరాన్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ నిర్ణయం ద్వారా భారత్‌పై కూడా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత్ తన అవసరాల్లో 90 శాతం ముడి చమురును విదేశాల నుంచి ఎగుమతి చేసుకుంటోంది. అందులో 40 శాతం హర్మూజ్ జలసంధి ద్వారానే రవాణా అవుతోంది. దీంతో ప్రభుత్వం తన 74 రోజుల చమురు నిల్వలను తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అంతేకాక.. అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ నిర్ణయం రూపాయి విలువపైనా పడుతుంది. ప్రపంచదేశాలు వినియోగించే లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జి)లోనూ 20 శాతం ఇక్కడి నుంచే సరఫరా జరుగుతోంది. ఈ నౌకలన్నీ హర్మోజ్ జలసంధి మీదుగానే రాకపోకలు సాగించాలి. ఇప్పుడు ఈ జలసంధిని మూస్తూ ఇరాన్ తీసుకున్న నిర్ణయం కారణంగా భారత్‌లో ఇంధన ధరలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం

దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రజలకు భద్రతా బలగాలు కీలక హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు సురక్షితప్రాంతాలకు వెళ్లాలని ఇజ్రాయెల్ ప్రభుత్వం సూచించింది. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలోకి అమెరికా అడుగుపెట్టింది. ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడులు చేస్తోంది. ఇరాన్‌లోని 2 అణు స్థావరాలపై అమెరికా దాడులు చేసింది. ఫార్డో, నతాంజ్, ఇస్ఫహాన్ అణు స్థావరాలపై దాడికి పాల్పడింది. బి2 స్పిరిట్ బాంబర్లతో ఇరాన్‌పై అమెరికా దాడి చేసింది. అమెరికా సైన్యం దాడులు జరిపినట్లు ఆ దేశపు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌పై దాడుల నేపథ్యంలో అమెరికాలోనూ హై అలర్ట్ ప్రకటించారు. భద్రతా సంస్థలు ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాయి. న్యూయార్క్‌లోని మత, సాంస్కృతిక ప్రదేశాలు, రాయబార కార్యాలయాల దగ్గర పోలీసుల బందోబస్తు పెంచారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిర్ణయం చరిత్రాత్మకమన్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రశంసించారు. ఇరాన్ పై అమెరికా బాంబు దాడుల చేయడంతో ట్రంప్ తో నెతన్యాహు ఫోన్ లో మాట్లాడారు. ఇరాన్‌పై అమెరికా దాడుల తర్వాత ఇజ్రాయెల్‌లో హై అలర్ట్ ప్రకటించారు. ఇరాన్‌పై అమెరికా దాడి చేయడంతో హౌతీ హెచ్చరికలు జారీ చేసింది. ఎర్రసముద్రంలో అమెరికా నౌకలను హౌతీ టార్గెట్ చేస్తోంది.

# మూడున్నరేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

ఎంఎల్ఎ వేముల వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపిక చేసిన 3,500 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ నాయకులు రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు వేసుకుంటున్నారని, ఇది దేనికి సంకేతమని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శాంతిభద్రతలతో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఏం చేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. తమ ప్రభుత్వానికి శాంతిభద్రతల విషయంలో చిత్తశుద్ధి ఉందన్నారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రజలే వాళ్లకు బుద్ధి చెబుతారని అన్నారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేదోడి ఇంటికలను నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ముఖ్యమంత్రి సహచర మంత్రులు అందరం కలిసి ప్రణాళిక రూపొందించి ముందుకెళ్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పదేల్ల కాలంలో 93 వేలు ఇల్లు మొదలుపెట్టి 66 వేలు పూర్తి చేసి 30 వేలు మొండిగోడలు మిగిల్చిందన్నారు. ప్రతి ఎన్నికలు వచ్చినప్పుడు ప్రకటనలు, పబ్లిసిటీ తప్ప చేసింది శూన్యమని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు చొప్పున మంజూరు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేద వాడి ఇంటి కలను నెరవేర్చి దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శించారు. 8 లక్షల 19 కోట్ల రూపాయలు అప్పు చేసిందని చెప్పారు. దానికి నెలకు రూ.6,500 కోట్లు అసలు, వడ్డీ కలిపి తాము బ్యాంకులకు చెల్లిస్తున్నామని తెలిపారు.. అప్పు ఉన్న మాట వాస్తవం. అప్పు పుట్టని మాట వాస్తవం.. అయినా ఎక్కడ కూడా తగ్గకుండా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 8 లక్షల 60 వేల దరఖాస్తులు వచ్చాయని, ఆగస్టు 15 నాటికి వీటిలో న్యాయమైన వాటిని పరిష్కరించి రైతులకు స్వాతంత్ర్యాన్ని కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. నకిరేకల్ శాసనసభ్యుడు కోరిన విధంగా వారం రోజుల్లో రామన్నపేట, నకిరేకల్ తహసిల్దార్ కార్యాలయాలకు భవనాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికార యంత్రాంగం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిబంధనలు సడలించాలని కోరారు. సన్న బియ్యం, రైతు భరోసా, బీమా అన్నింటి పట్ల ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతున్నదని తెలిపారు. భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పిలుపునిచ్చిన గరీబీ హఠావోకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. భూమి ఉన్న ప్రతి వ్యక్తికి భూ భారతి చట్టం ఒక వరం అన్నారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల జాబితా తయారుచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేలు, శాసనమండలి మాజీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమీత్, ఆర్‌డిఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జెడ్‌పి సిఓఓ శ్రీనివాసరావు, బిసి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పూజార్ల శంబయ్య, నకిరేకల్ మున్సిపల్ ఛైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, వ్యవసాయ కమిటీ మార్కెట్ ఛైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నక్సల్స్‌ను వర్షాకాలంలోనూ నిద్రపోనీయం

గత ఏడాది జనవరి నుంచి రాష్ట్రంలోని వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 400 మంది నక్సల్స్‌ను భద్రతా బలగాలు మట్టుబెట్టాయని అమిత్‌షా ఈ సందర్భంగా చెప్పారు. ప్రతిసారి రుతుపవనాల సీజన్‌లో సహజంగా నక్సల్స్ రెస్ట్ తీసుకుంటూ ఉంటారని, కానీ ఈసారి ఆ సీజన్‌లోనూ వారిని నిద్ర పోనీయమని, 31/3 (2026 నాటికి నక్సల్స్ నిర్మూలన) లక్ష్యం సాధించే దిశగా మరింత ముందుకు దూసుకు వెళ్తామని చెప్పారు. నక్సల్స్ లొంగిపోవాలని, లొంగుబాటు పాలసీని అందిపుచ్చుకుని ప్రయోజనాలు పొందాలని పిలుపునిచ్చారు.

చర్చలు అవసరం లేదు.. 'చర్యల అవసరం లేదు. కేవలం ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవడమే. ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని వారిని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్రం ప్రకటించిన హామీలన్నీ ఖచ్చితంగా అమలయ్యేలా చూస్తాం. అంతకంటే ఎక్కువగా కూడా వారికి సాయం చేసేందుకు ప్రయత్నిస్తాం' అని అమిత్‌షా నక్సల్‌కు సూచించారు.

# నేడు పంచాయతీ ఎన్నికలపై కీలక నిర్ణయం

ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్ల ప్రాజెక్ట్, రాజీవ్ యువ వికాసం, రైతు భరోసా తదితర అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. కేబినెట్ సమావేశంలో జిల్లా పరిషత్, మండల పరిషత్, పంచాయతీ స్థాయిలో జరిగే ఎన్నికల షెడ్యూల్‌పై ప్రాథమిక చర్చ జరిగే అవకాశం ఉంది. తద్వారా స్థానిక సంస్థల పాలనను మరింత బలోపేతం చేయాలనే ప్రభుత్వ యోచిస్తున్నట్లు తెలిసింది. మంత్రివర్గ సమావేశం నిర్ణయాల ద్వారా ప్రజల సంక్షేమానికి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

# తెలంగాణకు ఏకైక రక్ష బీజేపీ మాత్రమే

నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. కేసీఆర్‌ని వద్దనుకొని, సోనియాగాంధీ మాటలు, ఆరు గ్యారెంటీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్‌కి ఓటు వేస్తే.. గడిచిన ఏడాదిన్నరలో ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారని కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని తెలిపారు. త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ కేసీఆర్ కుటుంబం చేతిలో పడి ఏ రకంగా నష్టపోయిందో మనకు తెలుసునని చెప్పారు. ధనిక రాష్ట్రంగా మొదలైన తెలంగాణ.. లక్షల కోట్ల అప్పులపాలైందని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం అవినీతి పాలనతో, దోపిడీ, కుంభకోణాలతో, అహంకారంతో తెలంగాణను దెబ్బతీశారో చూశామని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా బీఆర్ఎస్ పనిచేసిందని ధ్వజమెత్తారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా.. మోదీ నాయకత్వంలో తెలంగాణలో కాషాయజెండా ఎగరడం ఖాయమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణకు ఏకైక రక్ష బీజేపీ మాత్రమేనని స్పష్టం చేశారు. మోదీ నాయకత్వంలో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు పనిచేయాలని కోరారు. తెలంగాణకు మేలు జరగాలంటే, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే, ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మబలిదానం చేసుకున్న? అమర వీరుల ఆత్మలు శాంతించాలంటే.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీతోనే సాధ్యమని ఉద్ఘాటించారు. ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా ఎంపీగా నిరంతరం ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తున్న ఈటల రాజేందర్?ని తెలంగాణ బీజేపీ తరఫున మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈరోజు ప్రధాని మోదీ నేతృత్వంలో గ్రామీణ ప్రాంతంలో స్వచ్ఛభారత్? టాయిలెట్? నుంచి మొదలు పెడితే చంద్రమండలంలో త్రివర్ణ పతాకం ఎగురవేసే వరకు ప్రతి రంగంలో అద్భుత ప్రగతి సాధించామని అన్నారు. ప్రజాప్రతినిధులు అంటే ప్రజలకు అందుబాటులో ఉంటూ.. సమస్యల పరిష్కారం కృషి చేసేవారని ప్రధాని మోదీ అనేవారని తెలిపారు. దేశవ్యాప్తంగా 11 ఏళ్లలో ప్రధాని మోదీ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి నేడు ప్రజల ముందు కనిపిస్తోందని అన్నారు. దేశంలో కాంగ్రెస్సేతర పార్టీ 11 ఏళ్లపాటు పరిపాలించడంతోపాటు మరో 11 ఏళ్లు పరిపాలించేందుకు ప్రజల మద్దతుతో బీజేపీ ముందుకు వెళ్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలో.. మొట్టమొదటి కాంగ్రెస్సేతర ప్రభుత్వం.. నీతివంతంగా, పారదర్శకంగా, అద్భుత, సమర్థమంతమైన పరిపాలన అందిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. యూపీఏ హయాంలో.. ఏ రోజూ పేపర్?, టీవీ చూసినా.. కుంభకోణాలే కనిపించేవని విమర్శించారు. పతాక శీర్షికల్లో కాంగ్రెస్? అవినీతి వార్తలు ఉండేవని చెప్పుకొచ్చారు. ఈ దేశంలో అవినీతి ప్రభుత్వం, కీలు బొమ్మ ప్రభుత్వం ఉండకూడదని, సమర్థమంతమైన ప్రభుత్వం కావాలని 2014లో దేశ ప్రజలు మోదీ నేతృత్వంలోని బీజేపీని గెలిపించారని గుర్తుచేశారు. ప్రజల ఆకాంక్షలు, ఆశలను పరిగణనలోకి తీసుకొని ఈ 11 ఏళ్లు ప్రధాని మోదీ సుపరిపాలన అందించారని కొనియాడారు. ఏ పత్రికలో, ఏ టీవీ చానళ్లలో గానీ గత 11 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వానికి సంబంధించి ఏ ఒక్క అవినీతి వార్త రాలేదంటే.. మోదీ పారదర్శక పాలనను అర్థం చేసుకోవచ్చని చెప్పారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.

మన్మోహన్ సింగ్ నేతృత్వంలో రిమోట్ కంట్రోల్ ప్రభుత్వం..

ఆనాడు మన్మోహన్ సింగ్ నేతృత్వంలో ఒక రిమోట్? కంట్రోల్? ప్రభుత్వం ఉండేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్? నగరంలో బీజేపీ నాయకులతో సహా, పోలీస్? అధికారులపై తీవ్రవాదులు దాడులు చేశారని అన్నారు. దిల్‌సుఖ్?నగర్?, గోకుల్? చాట్‌తో? సహా నగరంలో మూడు చోట్ల ఉగ్రవాదులు బ్లాస్టింగ్స్? చేశారని గుర్తుచేశారు. ఏమీ చేయలేని పరిస్థితిలో భారతదేశం నష్టాన్ని భరించిందని వెల్లడించారు. ఎన్ని దాడులు జరిగినా.. ఆనాటి ప్రభుత్వం పాకిస్థాన్‌ను ఏమీ చేయలేని దుస్థితిలో ఉండేదని తెలిపారు. మరి ఈరోజు ప్రధాని మోదీ నాయకత్వంలో ఎలాంటి మార్పు వచ్చిందో చూస్తునే ఉన్నామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి. ఆనాడు పాకిస్థాన్? ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా.. దేశంలోని అన్ని నగరాల్లో ఐఎస్?ఐ ఏజెంట్లను పెట్టుకునేదని కిషన్‌రెడ్డి ఆరోపించారు. సర్జికల్? స్ట్రైక్స్?, ఎయిర్? స్ట్రైక్స్? కావొచ్చు.. ఆపరేషన్? సిందూర్? లాంటి సాహోసోపేత ఆపరేషన్లను మోదీ ప్రభుత్వం చేపట్టిందని వెల్లడించారు. ప్రపంచ దేశాలు నివ్వెరపోయేలా భారత సైనికులు ఆపరేషన్? సిందూర్‌ని సక్సెస్? చేశారని తెలిపారు. గతంలో ఉగ్రదాడులు జరిగితే.. క్యాండిల్స్? వెలిగించే వాళ్లం.. ఎర్రగులాబీలు పెట్టే వాళ్లం.. కానీ ఇప్పుడు పాకిస్థాన్‌కి బుద్ధి చెబుతున్నామని చెప్పుకొచ్చారు. ఆ దేశం నుంచి ఒక్క డ్రోన్? వచ్చినా.. భారత్? నుంచి హైదరాబాద్‌లో తయారైన బ్రహ్మోస్? క్షిపణి దూసుకువస్తుందని హెచ్చరిస్తున్నామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

ఆ ఘనత ప్రధాని మోదీది.. 'గ్రామీణ ప్రాంతాల్లోని పంచాయతీలకు నిధులు, రోడ్లకు నిధులు, మహిళా సంఘాలకు లోన్లు.. జాతీయ రహదారులతో సహా అమెరికా లాంటి దేశాల్లోని రోడ్లను తలదన్నే విధంగా ఈ రోజు భారతదేశంలో నేషనల్? హైవేల నిర్మాణం జరిగింది. ఇదే హైదరాబాద్? నగరం నుంచి.. ఎక్కడికెళ్లినా.. ప్రపంచస్థాయి రోడ్లు ఉన్నాయి. తెలంగాణలో కొత్తగా 33 జిల్లాలు అయితే.. చాలా తక్కువ సమయంలో 32 జిల్లాల్లో రోడ్లను జాతీయ రోడ్లకు అనుసంధానం చేసిన ఘనత ప్రధాని మోదీది. తెలంగాణలో లక్షా 50 వేల కోట్ల రూపాయలతో జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోంది. 40 రైల్వేస్టేషన్లు ఏకకాలంలో ఆధునీకీకరిస్తున్నారు. కాంగ్రెస్? హయాంలో ఒక్కటంటే ఒక్క రైల్వే స్టేషన్‌ను కూడా డెవలప్? చేయలేదు. దేశవ్యాప్తంగా 1300 రైల్వే స్టేషన్లను అత్యద్భుతంగా మోదీ ప్రభుత్వం నిర్మిస్తోంది. ఈ దేశంలో ఏ ఒక్క గ్రామం కూడా విద్యుత్? సౌకర్యం లేకుండా ఉండకూడదని.. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి విద్యుత్? సరఫరా అందిస్తున్న ఘనత ప్రధాని మోదీది. విదేశీ ఎగుమతులు, ఐటీ, డిఫెన్స్? ఎగుమతుల్లో ప్రపంచ దేశాలతో భారత్? పోటీ పడుతోంది. ప్రపంచంలో భారత్? బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. అన్నిరంగాల్లో వృద్ధి కొనసాగుతోంది. మన దేశంలో కొన్ని రాజకీయ శక్తులు.. ఇతర దేశాలు కొన్నింటికి మోదీ నాయకత్వం, దేశం ఎదుగుదల నచ్చడం లేదు. అందుకే దేశంపై బురద జల్లుతున్నారు. ప్రపంచ దేశాలు ఏ సమావేశం నిర్వహించినా.. భారత ప్రధానిగా మోదీ ఫ్రంట్? లైన్ మధ్యలో నిలబడేంతా స్థాయికి భారత్? ఎదిగింది. ఈరోజు 140 కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా మోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. కరోనా సమయంలో పేదలకు కడుపునిండా.. అన్నం పెట్టడం కోసం 80 కోట్ల ప్రజలకు మోదీ ప్రభుత్వం ఈరోజు వరకు కూడా ఉచిత రేషన్? అందజేస్తోంది. 140 కోట్ల మంది ప్రజలకు కరోనా వ్యాక్సిన్? ఇచ్చాం' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఎక్కడికక్కడే నిలిచిపోయిన గ్రామ పంచాయతీల అభివృద్ధి




నిధులు విడుదల లేకపోవడంతో గ్రామ పంచాయతీల అభివృద్ధి ఎక్కడికక్కడే నిలిచిపోయిందని, గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు పేర్కొన్నారు. గ్రామాల్లో కుంటుపడిన పారిశుద్ధ్యం, మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లుల చెల్లింపు, పంచాయతీ నిధుల విడుదల, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ, ఇతర సమస్యల గురించి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)కు మాజీ మంత్రి హరీష్ రావు ఆదివారం లేఖ లేఖ రాశారు. గ్రామాలలో వీధి దీపాల నిర్వహణ లేక పల్లెలు అంధకారంలో ఉంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేక, ఆర్‌టిఎ టాక్స్ కట్టలేక అధికారులకు తాళాలు అప్పగిస్తున్న దుస్థితి వచ్చిందని అన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధిలో భాగంగా 2019లో కె.చంద్రశేఖర్ రావు నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం వారు ఎంతో శ్రమించారని చెప్పారు. గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు మంజూరు చేయడం, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ అధికారుల కృషి వల్ల తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచాయని వ్యాఖ్యానించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పరిస్థితులు ఇందుకు భిన్నంగా మారాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినప్పటికీ, పంచాయతీ అధికారులు అప్పులు తెచ్చి మరీ నిర్వహణ కొనసాగించే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. ఒకవైపు రోజురోజుకీ అప్పులు పెరగటం, మరోవైపు ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడం వల్ల పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం మరింత పెరిగిందని, దీంతో వారు మానసిక ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తే నిధులు విడుదల మరింత కష్టతరం అవుతుందని బాధపడుతున్నారని తెలిపారు. అదే విధంగా మాజీ సర్పంచులు సైతం చేసిన పనులకు బిల్లులు రాక తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన నిధులు, చేసిన పనులకు గాను మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల డిమాండ్ చేశారు. అలాగే అభయహస్తం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించాలని, వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో స్పెషల్ డ్రైవులు నిర్వహించి, పారిశుద్ధ్యం పెంపొందించాలని అన్నారు. గత మూడు నెలలుగా పారిశుధ్య కార్మికులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వెంటనే వారికి వేతనాలు చెల్లించాలని పేర్కొన్నారు. గతేడాది నవంబర్‌లో నిర్వహించిన ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇప్పటి వరకు వేతనాలు చెల్లించకపోవడం శోచనీయం అని, వెంటనే వారి వేతనాలు విడుదల చేయాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

# జి7 సదస్సులో భారత్ కీలక ప్రతిపాదనలు

కెనడాలోని కనానస్కిస్‌లో 2025 జూన్ 18 -19 తేదీలలో జరిగిన 51వ జి-7 సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఔట్‌రీచ్ సెషన్‌లో పాల్గొని, ఉగ్రవాదం, ఇంధన భద్రత, కృత్రిమ మేధస్సు (ఎఐ), గ్లోబల్ సౌత్ ఆకాంక్షలపై కీలక ప్రతిపాదనలు చేశారు. ఈ సమావేశం ప్రపంచ శాంతి, స్థిరమైన అభివృద్ధి కోసం సమష్టి చర్యల అవసరాన్ని నొక్కి చెప్పింది. మోడీ ప్రసంగం భారత్‌ను గ్లోబల్ సౌత్ దేశాల ప్రతినిధిగా నిలబెట్టడమే కాక, ఉగ్రవాద నిర్మూలన, స్థిరమైన ఇంధన విధానాలపై దృఢమైన సందేశాన్ని అందించింది. ఈ సమ్మిట్‌లో చర్చించిన అంశాలు, భారత్ ప్రతిపాదనలు, ఇతర దేశాల స్పందనలు ప్రపంచ రాజకీయ, ఆర్థిక డైనమిక్స్‌ను అర్థం చేసుకోవడానికి కీలకమైనవి. జి-7 సదస్సులో ఉగ్రవాదం ప్రధాన అంశంగా నిలిచింది. పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ మోడీ దీనిని మానవత్వంపై దాడిగా అభివర్ణించారు. 'ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరి ఉండకూడదు. దీనిని సమర్థించే దేశాలు తగిన మూల్యం చెల్లించాలి' అని ఆయన హెచ్చరించారు. పాకిస్తాన్‌ను పరోక్షంగా ఉగ్రవాద కేంద్రంగా ఆరోపిస్తూ, దాని వత్తాసుతోనే పహల్గాం దాడి జరిగిందని వ్యాఖ్యానించారు. ఉగ్రవాద నిర్మూలనకు అంతర్జాతీయ సమన్వయం, ఆర్థిక ఆంక్షలు, సమాచార భాగస్వామ్యం అవసరమని సూచించారు. ఈ వ్యాఖ్యలు పాకిస్తాన్‌పై ఒత్తిడి (%ాతీవంంబతీవ ్రఖునెఙఖఅ%) తీసుకురావడంతో పాటు, భారత్ జాతీయ భద్రతా విధానాన్ని ప్రపంచ వేదికపై స్పష్టం చేశాయి. ఇంధన భద్రత మరో కీలక చర్చా అంశం. మోడీ స్థిరమైన, సరసమైన ఇంధన వనరుల అవసరాన్ని నొక్కి చెప్పారు. గ్లోబల్ సౌత్ దేశాలు ఇంధన అనిశ్చితులను ఎదుర్కొంటున్నాయని, సౌర, పవనశక్తి వంటి పునరుత్పాదక వనరులపై పెట్టుబడులు పెంచాలని సూచించారు. భారత్‌లో సౌరశక్తి, గ్రీన్‌హైడ్రోజన్ వంటి చొరవలను హైలైట్ చేస్తూ, అంతర్జాతీయ సహకారం కోసం పిలుపునిచ్చారు. ఎఐ సాంకేతికత శక్తివంతమైనది అయినప్పటికీ, దాని అధిక ఇంధన వినియోగం సవాలని, దీనికి పరిష్కారంగా గ్రీన్ డేటా సెంటర్ల అభివృద్ధిని ప్రతిపాదించారు.ఈ సూచనలు భవిష్యత్-కేంద్రిత దృష్టిని, భారత్ పర్యావరణ నిబద్ధతను ప్రతిబింబించాయి. గ్లోబల్ సౌత్ దేశాల ఆకాంక్షలను మోడీ బలంగా వినిపించారు. ఆర్థిక అసమానతలు, సాంకేతిక వెనుకబాటుతనం, ఇంధన అవసరాలు వంటి సమస్యలను లేవనెత్తి, ఈ దేశాలకు సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. ఎఐ ఆవిష్కరణలలో సమన్యాయం, సాంకేతిక బదిలీ ద్వారా గ్లోబల్ సౌత్ దేశాల సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. ఈ ప్రతిపాదనలు భారత్‌ను అభివృద్ధి చెందుతున్న దేశాల స్వరంగా నిలబెట్టాయి. జి-7 దేశాల నాయకుల స్పందన సానుకూలంగా ఉంది. కెనడా ప్రధాని మార్క్ కార్నీ మోడీని ఆహ్వానించడం వెనుక భారత్ పెరుగుతున్న ఆర్థిక, రాజకీయ ప్రభావాన్ని గుర్తించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన ద్వైపాక్షిక చర్చలలో పహల్గాం దాడికి ప్రతిగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరిగినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఇటలీ, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలు ఉగ్రవాద నిర్మూలనకు ఐక్యత అవసరమని సమర్థించాయి. అయితే ఆంక్షల విధానంపై ఏకాభిప్రాయం సాధించడం సవాలుగా కనిపిస్తోంది. ఇంధన భద్రత, ఎఐపై భారత్ సూచనలు గ్లోబల్ సౌత్ దేశాల నుండి విశేష ఆదరణ పొందాయి. జి -7 దేశాలు సహకారం కోసం ముందడుగు వేసే సూచనలు కనిపించాయి.

విశ్లేషణాత్మకంగా చూస్తే మోడీ జి-7 సమ్మిట్‌లో భారత్ జాతీయ ప్రయోజనాలను, గ్లోబల్ సౌత్ ఆకాంక్షలను సమతుల్యం చేసే ప్రయత్నం చేశారు. ఉగ్రవాదంపై దృఢమైన వైఖరి, పాకిస్తాన్‌పై విమర్శలు అంతర్జాతీయ సంఘంలో భారత్ గళాన్ని బలోపేతం చేశాయి. ఇంధన భద్రత, ఎఐపై సూచనలు భవిష్యత్ -కేంద్రిత దృష్టిని సూచిస్తాయి. అయితే, ఈ ప్రతిపాదనల అమలుకు అంతర్జాతీయ సమన్వయం, రాజకీయ సంకల్పం అవసరం. జి-7 దేశాల సానుకూల స్పందన ఉన్నప్పటికీ ఆంక్షలు, సాంకేతిక బదిలీ వంటి విషయాలలో ఏకాభిప్రాయం సాధించడం సవాలుగా ఉంది. ఈ సమ్మిట్ భారత్ గ్లోబల్ లీడర్‌షిప్‌ను బలపరిచింది. ఉగ్రవాద నిర్మూలన, స్థిరమైన ఇంధనం, ఎఐ అభివృద్ధిలో భారత్ చూపిన చొరవలు ప్రపంచ శాంతి, అభివృద్ధికి దోహదపడతాయి. గ్లోబల్ సౌత్ దేశాల స్వరంగా, భారత్ ప్రతిపాదనలు సమతుల్య ప్రపంచీకరణకు మార్గం సుగమం చేస్తాయి. ఈ సమ్మిట్ ఫలితాలు భవిష్యత్ అంతర్జాతీయ సహకారానికి దిశానిర్దేశం చేస్తాయని ఆశిద్దాం.





# ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావం

ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సంఘర్షణ కేవలం రెండు దేశాల మధ్య మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, భద్రత, వాణిజ్యంపై గణనీయమైన దుష్పరిణామాలను కలిగి ఉంది. ఈ యుద్ధం కేవలం తాజా ఘర్షణల పర్యవసానం కాదు, ఇది అనేక దశాబ్దాలుగా పాతుకుపోయిన రాజకీయ, మతపరమైన, వ్యూహాత్మక విభేదాల ఫలితం. ఈ రెండు దేశాలు భౌగోళికంగా పక్కపక్కన లేనప్పటికీ, వాటి మధ్య వైరం పశ్చిమ ఆసియా భౌగోళిక రాజకీయాలకు కీలకమైనది. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం భారత ఆర్థిక వ్యవస్థపై అనేక విధాలుగా ప్రభావం చూపుతున్నది. ముఖ్యంగా, భారత్ ఇంధన అవసరాల కోసం దిగుమతులపై ఎక్కువగా ఆధారపడి ఉన్నందున ఈ యుద్ధం కీలక పరిణామాలకు దారితీస్తుంది. భారత్ తన చమురు అవసరాలలో దాదాపు 85% దిగుమతులపై ఆధారపడి ఉంది. హోర్ముజ్ జలసంధిలో రవాణాకు అంతరాయం ఏర్పడితే ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశంలో ముడి చమురు ధరలు భారీగా పెరుగుతాయి. చమురు ధరలు పెరిగితే, పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్(ఎటిఎఫ్) వంటి ఇంధన ధరలు కూడా పెరుగుతాయి. ఇది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దిగుమతి బిల్లు పెరిగి, రూపాయి విలువ బలహీనపడే అవకాశం ఉంది. ఇంధన ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు పెరుగుతాయి. ఇది నిత్యావసర వస్తువులతో సహా అన్ని వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తుంది. దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు కూడా పెరుగుతాయి. ఇది సాధారణ ప్రజల కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది. ఇజ్రాయెల్‌కు ఆసియాలో భారతదేశం రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. బాస్మతి బియ్యం, వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు వంటి వస్తువులను భారత్ ఇజ్రాయెల్‌కు ఎగుమతి చేస్తుంది. యుద్ధం వాణిజ్యాన్ని ప్రభావితం చేస్తుంది. మధ్యప్రాచ్య దేశాలకు భారతదేశం చేసే ఎగుమతుల కోసం బీమా ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. ఇది భారతీయ ఎగుమతిదారులను ప్రభావితం చేస్తుంది. ఎర్ర సముద్రం గుండా వాణిజ్య మార్గాల్లో అంతరాయం ఏర్పడితే, షిప్పింగ్ ఖర్చులు, డెలివరీ సమయాలు పెరుగుతాయి. ఇది అంతర్జాతీయ సరఫరా గొలుసులను దెబ్బతీస్తుంది. మధ్యప్రాచ్యంలో భౌగోళిక రాజకీయ అనిశ్చితి పెరిగే కొద్దీ, ప్రపంచ స్టాక్ మార్కెట్లలో ఒడిదొడుకులు పెరుగుతాయి. భారతీయ స్టాక్ మార్కెట్లు కూడా దీనికి మినహాయింపు కాదు. పెట్టుబడిదారులు అనిశ్చితి సమయంలో బంగారం వంటి 'సురక్షిత ఆశ్రయం' (%ఝటవ ష్ట్రుజవఅ%) ఆస్తులలో పెట్టుబడులు పెడతారు. ఇది స్టాక్ మార్కెట్ల నుండి నిధులను మళ్లిస్తుంది. అనిశ్చితి పరిస్థితులలో విదేశీ పెట్టుబడిదారులు భారత్ నుండి తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవచ్చు. మధ్యప్రాచ్యంలో ఉన్న భారతీయ కార్మికుల భద్రత, వారి స్వదేశానికి తిరిగి వచ్చే అవకాశం కూడా ఒక ఆందోళన కలిగించే అంశం. భారత్‌కు ఇజ్రాయెల్, ఇరాన్ రెండింటితోనూ మంచి సంబంధాలు ఉన్నాయి. ఇజ్రాయెల్‌తో రక్షణ, సాంకేతిక, వ్యవసాయ రంగాలలో సహకారం ఉంది. ఇరాన్ నుండి గతంలో పెద్ద ఎత్తున చమురును దిగుమతి చేసుకునేది, ఆంక్షలు ఉన్నప్పటికీ వారితో సంబంధాలను కొనసాగిస్తోంది. ఈ పరిస్థితులలో ఏ వైపు మొగ్గు చూపినా దౌత్యపరమైన సవాళ్లు ఎదురవుతాయి. ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధం పశ్చిమ ఆసియాకు తీవ్ర అస్థిరత, ఆర్థిక సంక్షోభం, మానవతా సవాళ్లను తెచ్చిపెడుతుంది. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో, నియంత్రించడంలో అమెరికా పాత్ర కీలకమైనది. అయితే అది ఇజ్రాయెల్ భద్రతకు తన నిబద్ధతను, ప్రాంతీయ స్థిరత్వాన్ని కొనసాగించాల్సిన అవసరం మధ్య సమతుల్యతను సాధించాల్సి ఉంటుంది. అదే సమయంలో ఈ యుద్ధం భారతదేశానికి ఆర్థికంగా గణనీయమైన సవాళ్లను ఎదుర్కొనేలా చేస్తుంది. ఇంధనభద్రత, ద్రవ్యోల్బణ నియంత్రణ, వాణిజ్య మార్గాల భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సి ఉంటుంది.

# యుద్ధం.. దేశాధినేతల వైఫల్యాలకు అద్దం

యుద్ధాలు ఆగాలి, మనుషులు గెలవాలి, ప్రతి మరణం వెనుక ఒక కుటుంబం ఉంటుందన్న జ్ఞానం మన నేతలకు తెలియదా? యుద్ధోన్మాదం ఎన్నో ఆశలను ఆశయాలను చిదిమేస్తున్నా, యుద్ధం పరిష్కరించిన సమస్య లేదని తెలిసినా నిత్యం రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారు దేశాధినేతలు. యుద్ధం ప్రభావాలు విస్తృతంగా వ్యాపించి ఉంటాయి, దీర్ఘకాలికంగా లేదా స్వల్పకాలికంగా ఉండవచ్చు. సైనికులు యుద్ధాన్ని పౌరుల కంటే భిన్నంగా అనుభవిస్తారు. యుద్ధ సమయాల్లో ఇద్దరూ బాధపడుతున్నప్పటికీ, ముఖ్యంగా మహిళలు, పిల్లలు దారుణాలకు గురవుతున్నారు.గత దశాబ్దంలో సాయుధ పోరాటాలలో మరణించిన వారిలో రెండు మిలియన్ల మంది వరకు పిల్లలే. యుద్ధాలు విస్తృతమైన భావోద్వేగ మానసిక ఒత్తిడిని సృష్టిస్తాయి. ప్రతి ప్రాణం వెనుక ఒక తల్లి ప్రసవ వేదన ఉంది. జూన్ 2025లో ఇరానియన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు, ఇరాన్ ప్రతీకార క్షిపణి దాడులతో తీవ్రతరం అయిన ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధం (%×తీుఅ-×ంతీువశ్రీఅ ఔతీ%) వినాశనానికి దారితీసింది. ఇరాన్‌లో 263 మంది పౌరులు, ఇజ్రాయెల్‌లో 24 మందితోసహా 657 మందికిపైగా మరణించారు. వేలాదిమంది గాయపడ్డారు, స్థానభ్రంశం చెందారు. జి7 శిఖరాగ్ర సమావేశంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సహా శాంతి కోసం ప్రపంచవ్యాప్తంగా పిలుపునిచ్చినప్పటికీ సంఘర్షణ కొనసాగుతోంది. ఇరాన్- ఇజ్రాయెల్ వివాదం స్పష్టమైన కేస్ స్టడీగా ఉండటంతో, లోతైన అపనమ్మకం, సంకుచిత ప్రయోజనాలు, దేశీయ రాజకీయాలు, వ్యవస్థాగత వైఫల్యాలలో సమాధానం ఉంది. ఇజ్రాయెల్, ఇరాన్ అణు ఆశయాలను అస్తిత్వముప్పుగా భావిస్తోంది, నటాంజ్, ఫోర్డోలను లక్ష్యంగా చేసుకున్న 'ఆపరేషన్ రైజింగ్ లయన్' వంటి ముందస్తు దాడులను సమర్థిస్తోంది. ప్రతిగా ఇరాన్ ఈ దాడులను సార్వభౌమాధికార ఉల్లంఘనలుగా భావిస్తోంది. టెల్ అవీవ్, హైఫా వంటి ఇజ్రాయెల్ నగరాలపై క్షిపణి దాడులను ప్రేరేపించింది. ఇరాన్ అణుబాంబును నిర్మిస్తున్నట్లు యుఎస్ నిఘా వర్గాలకు ఎటువంటి ఆధారాలు లభించలేదు. అయినప్పటికీ హిజ్బుల్లా వంటి ప్రాక్సీలకు ఇరాన్ మద్దతు ఇవ్వడం ద్వారా ఇజ్రాయెల్ భయాలు తీవ్రతను పెంచాయి. దశాబ్దాల శత్రుత్వంలో పాతుకుపోయిన ఈ పరస్పర చర్య రెండు వైపులా దౌత్యంపై సందేహాస్పదంగా ఉంది. ఎందుకంటే ప్రతి ఒక్కరూ రాయితీలను బలహీనతగా భావిస్తారు. కఠినమైన దేశీయవర్గాలు తరచుగా రాజకీయ లాభం కోసం యుద్ధాన్ని కొనసాగిస్తాయి. ఇజ్రాయెల్‌లో అవినీతి ఆరోపణలు, గాజాపై విమర్శలను ఎదుర్కొంటున్న ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సంకీర్ణం, యుద్ధం ద్వారా ప్రజల మద్దతును కూడగట్టింది, దేశాన్ని ఏకంచేసింది. ఇరాన్‌లో కమాండర్ హొస్సేన్ సలామి వంటి నాయకుల హత్య జాతీయవాదులను, పాలన విమర్శకులను కూడా సార్వభౌమాధికారం చుట్టూ తిప్పింది. ఇజ్రాయెల్ దాడులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు ఇవ్వడం, శిఖరాగ్ర సమావేశం నుంచి ముందస్తుగా నిష్క్రమించడంతోపాటు, సమష్టి దౌత్యానికి పరిమిత నిబద్ధతను సూచించింది. యూరోపియన్ నాయకులు గల్ఫ్ మధ్యవర్తుల ద్వారా అణు చర్చలకోసం ఒత్తిడి చేశారు. కానీ అమెరికా పరపతి లేకుండా, వారి ప్రయత్నాలు విఫలమవుతాయి. ఇరాన్‌తో జతకట్టిన రష్యా, చైనా బలమైన జోక్యం కంటే తమ సొంత ప్రయోజనాలకు రష్యాకు ఉక్రెయిన్, చైనాకు చమురు ప్రాధాన్యత ఇస్తారు. ప్రధాన శక్తులు పొత్తులు వ్యూహాత్మక లక్ష్యాలను సమతుల్యం చేస్తున్నందున ఈ విచ్ఛిన్నం ఏకీకృత చర్యను బలహీనపరుస్తుంది.శాంతి ప్రోత్సాహకాల కంటే ఆర్థిక వ్యూహాత్మక ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నప్పుడు యుద్ధాలు కొనసాగుతాయి. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ నియంత్రణ, దాని ఇంధన మౌలిక సదుపాయాలపై ఇజ్రాయెల్ దాడులు చమురు ధరలను పెంచాయి. ప్రపంచ మార్కెట్లను బెదిరించాయి. ఇజ్రాయెల్‌తో ఇరాన్ వ్యతిరేక అక్షంలో భాగమైన సౌదీ అరేబియా వంటి గల్ఫ్ దేశాలు వివాదం విస్తృతమైతే ప్రతీకార చర్యలను ఎదుర్కొంటాయి. ప్రధాని మోడీ నేతృత్వంలోని భారతదేశం ఈ సమతుల్య చర్యకు ఉదాహరణగా నిలుస్తుంది. చాబహార్ నౌకాశ్రయం ద్వారా ఇరాన్‌తో ఆర్థిక సంబంధాలను కాపాడుకుంటుంది.

## ధాన్యం టెండర్ల స్కాంపై మౌనం ఎందుకు?:పెద్ది సుదర్శన్ రెడ్డి



ధాన్యం టెండర్లలో రూ.1100 కోట్ల కుంభకోణం జరిగిందని బిఆర్ఎస్ నేత, మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. ఈ స్కాంపై అసెంబ్లీలో కెటిఆర్, హరీష్ రావు మాట్లాడినా ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై బిఆర్ఎస్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిందని, అయితే విచారణ సందర్భంగా ప్రభుత్వం కౌంటర్ దాఖలుకు 16 సార్లు వాయిదా కోరడంలో అంతర్యం ఏంటని నిలదీశారు. అన్ని ఆధారాలతో విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆక్షేపించారు.తెలంగాణ భవన్‌లో ఆదివారం బిఆర్ఎస్ నేతలు వై సతీష్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఇతర నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం టెండర్లలో కేవలం నలుగురు బిడ్డర్లు మాత్రమే పాల్గొన్నారని అన్నారు. మద్దతు ధరకు మించి మిల్లర్ల వద్ద రూ. 2230లకు క్వింటాల్ చొప్పున ధాన్యాన్ని కొనుగోలు చేశారని.. ఇందులో 1100 కోట్ల కుంభకోణానికి తెరలేపారని చెప్పారు. దీనిపై 270 మంది బ్యాంకు ఖాతాలు సేకరించి నగదు బదిలీ అయినట్టు ఆధారాలతో బిఆర్ఎస్ బట్టబయలు చేసిందని పేర్కొన్నారు. ఈ స్కామ్‌లో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి హస్తం ఉందని ఆరోపించారు. అక్రమాల ద్వారా సమకూరిన రూ.1100 కోట్లలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎంఎల్ఎలకు, అందులో కొంత మొత్తాన్ని ఢిల్లీకి మూటలు పంపారని విమర్శించారు. ధాన్యం కుంభకోణంపై ప్రభుత్వం స్పందించకుంటే సివిల్ సప్లై కమిషనరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సివిల్ సప్లైస్ అవినీతిపై కేంద్రమంత్రులు జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

# కొనసాగుతున్న ఆపరేషన్ సింధు

న్యూఢిల్లీ : ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతుండటంతో ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' కొనసాగుతోంది. ఇందులో భాగంగా మరో ప్రత్యేక విమానం టెహ్రాన్ నుంచి శనివారం సాయంత్రం న్యూఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సురక్షితంగా చేరుకుంది. ఇందులో 310 మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ వారి కుటుంబ సభ్యులు, అధికారులు సాదర స్వాగతం పలికారు. దీంతో 827 మంది భారతీయులను ఇప్పటివరకూ సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్టు కేంద్ర విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. యుద్ధం, ఉద్రిక్తతల నడుమ తమకు సురక్షితంగా తీసుకువచ్చిన భారత ప్రభుత్వానికి విమానాశ్రయానికి చేరుకున్న విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇరాన్ నుంచి తమను తరలించేటప్పుడు చక్కటి వసతి, లంచ్, డిన్నర్ వంటివన్నీ సకాలంలో అందించారని, తిరిగి స్వదేశానికి రావడం సంతోషంగా ఉందని అల్మాస్ రిజ్వి అనే స్టూడెంట్ తెలిపారు. ఇండియన్ ఎంబసీ ఎంతో సాయం చేసిందని, బారత ప్రభుత్వం తమపట్ల చాలా శ్రద్ధ తీసుకుందని చెప్పారు. ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా ఈనెల 20వ తేదీన ఇరాన్ నుంచి 290 మంది విద్యార్థులు ఢిల్లీకి చేరుకున్నారు. ఇరాన్ ప్రభుత్వం భారతీయుల కోసం గగనతలాన్ని తెరవడంతో పాటు అక్కడి నుంచి విమానాల ద్వారా సుమారు వెయ్యి మంది భారతీయులను తరలించేందుకు అనుమతించింది. దీనికి ముందు జూన్ 19న 110 మంది భారతీయ విద్యార్థులు అర్మేనియా, దోహా మీదుగా ఢిల్లీకి చేరుకున్నారు.

# పాడి కౌశిక్ రెడ్డికి ఊరట

## షరతులతో కూడిన బెయిల్ మంజూరు

వరంగల్ :హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి ఊరట లభించింది. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన న్యాయస్థానం అతనికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. క్వారీ యజమానిని బెదిరించిన కేసులో పోలీసులు అతన్ని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం కాజీపేట రైల్వే కోర్టులో హాజరుపర్చారు. 41ఏ నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేశారని కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరు వైపులా వాదనలు విన్న న్యాయమూర్తి.. కౌశిక్‌రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. భారాస నేతల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆరోపించారు. కాజీపేట కోర్టు.. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన అనంతరం భారాస నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై కౌశిక్‌రెడ్డి పోరాడుతున్నందుకే అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రెండేళ్ల క్రితం కేసులో అరెస్టు చేసి, కుట్ర పూరితంగా సెక్షన్లు మార్చారని ఆరోపించారు. పోలీసులు పెట్టిన సెక్షన్లు సరైనవి కావని తమ న్యాయవాదులు వాదించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించినా కోర్టులో న్యాయం జరిగిందన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తామంతా ప్రజల్లో ఉండి పోరాడుతామన్నారు.

# సంపాదకీయం

## సాంకేతికతతో సమస్యలు తీరుతయా?

ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక సాంకేతిక బోధన సేవల కోసం రేవంత్ ప్రభుత్వం ఇటీవల ఆరు సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నది. ఒక్కో సంస్థ ఒక్కో విధమైన సేవలు అందించనున్నది. ఇప్పటికే 540 పాఠశాలల్లో పనిచేస్తున్న ఓ సంస్థ 33 జిల్లాల్లో కృత్రిమమేధ ఆధారిత ప్లాట్‌ఫామ్‌తో 3 నుంచి 5 తరగతుల విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు, గణితంలో ప్రాథమిక అంశాలను బోధించనున్నది. మరో సంస్థ ఇంటర్ నీట్, జేఈఈ, క్యాట్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తూ, పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల దృక్కోణంలో శిక్షణ ఇవ్వనున్నది. ఇంకొక సంస్థ 6 నుంచి 12 తరగతుల విద్యార్థులకు బాల సురక్ష, రక్షణ కార్యక్రమాల సేవలను అందించనున్నది. ఇంకో సంస్థ 1 నుంచి 10 తరగతుల విద్యార్థులకు కోడింగ్, కంప్యూటేషనల్ థింకింగ్‌పై శిక్షణ ఇవ్వనుండగా, మరొకటి పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేల మంది విద్యార్థులను తిరిగి బడిలో చేర్పిస్తూ బాలికల అక్షరాస్యత, విద్యా అవకాశాలను పెంపొందించేందుకు కృషి చేయనున్నది. ఇక మరో సంస్థ 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు వీడియో ఆధారిత సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్ (స్టెమ్) శిక్షణను అందించనున్నది. అయితే, ఇప్పటికే 540 పాఠశాలల్లో పనిచేసిన సంస్థ ద్వారా విద్యార్థుల సామర్థ్యాలు, అభ్యసన ఏ మేరకు అభివృద్ధి చెందాయో విద్యాశాఖ సమీక్షించిందా? దాని ఫలితాలెలా ఉన్నాయి? అన్నవి ఇక్కడ ప్రశ్నలు.ల ఒప్పందం చేసుకున్న సంస్థలన్నీ విద్యకు సంబంధించిన టెక్నాలజీ రూపొందించి, అందించే వ్యాపారంలో ఉన్నవే. ప్రస్తుత ఒప్పందం ప్రకారం అవి ఉచితంగా ప్రభుత్వ పాఠశాలల్లో సేవలు అందిస్తున్నప్పటికీ, ఈ సేవలను వినియోగదారులైన ప్రైవేటు విద్యాసంస్థలకు శాంపిల్‌గా చూపిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో వాటిని విజయవంతంగా వినియోగిస్తున్నామని ప్రచారం చేసుకుంటూ, తమ వ్యాపారాన్ని మరింతగా విస్తరించుకునే అవకాశం ఉంది. సాంకేతిక విప్లవం విద్యారంగంలోనూ అనేక మార్పులు తీసుకువచ్చింది. విద్యా వ్యవస్థలో డిజిటల్ లెర్నింగ్ ప్రాధాన్యం పెరిగింది. గతంలో సాంప్రదాయ విధానంలో ఉండే బ్లాక్ బోర్డు, చాక్ పీస్ లెర్నింగ్ స్థానంలో డిజిటల్ స్క్రీన్లు తరగతి గదుల్లో ప్రత్యక్షమయ్యాయి. అయితే పుస్తకాల స్థానంలో కంప్యూటర్లను తీసుకొచ్చి దాదాపు 15 ఏండ్లపాటు డిజిటల్ ఎడ్యుకేషన్‌ను ప్రోత్సహించి, అమలు చేసిన స్వీడన్ దేశం డిజిటల్ ఫస్ట్ విధానం వల్ల విద్యార్థుల్లో చదవడం, రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు క్షీణిస్తున్నాయనే విషయాన్ని గుర్తించింది. దీంతో తమ దేశంలో సాంప్రదాయ విద్యా విధానంలో పాఠాలు బోధించాలని పాఠ్యపుస్తకాలు, చేతిరాత కోసం పేపరుకు చోటు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నది. విద్యార్థుల స్క్రీన్ టైమ్ గురించి స్వీడన్ విద్యా శాఖ మంత్రి లోటా ఎడోమ్ గతేడాది ఆందోళన వ్యక్తం చేశారు. మొదటి ఐదేండ్ల కాలంలో పిల్లలకు బొమ్మలతో బోధించి కథలు చెప్పే విధంగా ప్రాథమిక విద్య అభ్యసనా ప్రక్రియ ఉంటుంది. పిల్లలు ఆడుకోవడం, వస్తువుల అమరిక ద్వారా భాష, గణిత నైపుణ్యాలకు సంబంధించిన పూర్వజ్ఞానాన్ని ఆర్జిస్తారు. కాబట్టి, వీటికి సంబంధించిన కృత్యాలను జట్టుగా, వ్యక్తిగతంగా పిల్లలతో ఉపాధ్యాయులే భౌతికంగా చేయించడం ముఖ్యం. అప్పుడే వారిలో జ్ఞానేంద్రియాల సమన్వయం జరిగి అభ్యసనం ఆరంభమవుతుంది. పైగా వారిలో బెరుకు స్వభావం తొలగిపోయి, తార్కిక జ్ఞానం, సృజనాత్మకత పెరుగుతాయి. ఇదిలా ఉంటే భారతదేశంలో మాత్రం డిజిటల్ ఎడ్యుకేషన్ విధానం దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. డిజిటల్ ఎడ్యుకేషన్ కోసం కొత్త, కొత్త ఓటీటీ యాప్‌లు పుట్టుకొస్తున్నాయి. పలక, బలపం, పేపర్, పెన్ను స్థానంలో నర్సరీ నుంచే విద్యార్థుల చేతుల్లోకి డిజిటల్ గ్యాడ్జెట్లు వచ్చి చేరుతున్నాయి. ఈ నేపథ్యంలో డిజిటల్ ఎడ్యుకేషన్ విషయంలో స్వీడన్ ప్రభుత్వ అనుభవాల రీత్యా మన దేశంలోనూ డిజిటల్ విధానంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలనే డిమాండ్లు విద్యారంగ నిపుణుల నుంచి వినిపిస్తున్నాయి. 2008లో అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ ఉమ్మడి ఏపీలోని వెయ్యి పాఠశాలల్లో కంప్యూటర్ విద్యకు పునాది వేసింది. ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లతోపాటు, ఇన్‌స్ట్రక్టర్‌ను సమకూర్చింది. తీరా ఆ స్వచ్ఛంద సంస్థ కాలపరిమితి ముగిసిపోగానే, ఆయా పాఠశాలల్లో చెడిపోయిన కంప్యూటర్లను కనీసం మరమ్మతులు చేయించడం గాని, ఇన్‌స్ట్రక్టర్ల నియామకం గాని చేయకపోవడం వల్ల ఆ వ్యవస్థ మూలకు పడిపోయింది. స్వచ్ఛంద సంస్థలు తాము రూపొందించిన ప్రణాళిక ప్రకారం శిక్షణ ఇస్తాయే గానీ, తిరిగి ఆ ప్రణాళిక అమలు పరచాల్సింది విద్యాసంస్థలు, విద్యా శాఖనే. స్వచ్ఛంద సంస్థలు పనిచేసిన కాలంలోని మంచి పనులు, సాధించిన ఫలితాల గురించి విద్యాశాఖ వద్ద ఏమైనా సమాచారం ఉందా? జవాబుదారీతనం లేకుండా ఇటువంటి సంస్థలు పాఠశాలల్లో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యాశాఖ రూపొందించిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం జరిగే బోధనకు ఆటంకం కల్పిస్తున్నాయనే ఆరోపణలు క్షేత్రస్థాయిలో ఉన్నాయి. మన రాష్ట్రంలో పాఠశాలలకు భౌతిక వసతులు, మౌలిక వసతుల కొరత, విద్యార్థులను ఆకర్షించే పాఠశాల పరిసరాలు లేకపోవడం, పర్యవేక్షణ లేకపోవడం, ఉపాధ్యాయులకు బోధనా కార్యక్రమాలు కాకుండా యాప్‌లతో ఆన్‌లైన్‌లో రిపోర్టులను సమర్పించడం, ముఖ గుర్తింపు హాజరు వంటి అనవసర కార్యక్రమాలతో కీలక బోధనా సమయం వృథా కావడం వంటి సమస్యలున్నాయి. వాటిని తీర్చడానికి శాశ్వత విధానాలను తక్షణమే అభివృద్ధి చేయాలి. ఈ వసతులు కల్పించడానికి బడ్జెట్‌లో విద్యారంగానికి ఇతోధికంగా నిధులను కేటాయించాలి. రాష్ట్రంలో పాఠశాల విద్య అభ్యసన, పర్యవేక్షణ, విద్యా సంక్షోభాలను ఎదుర్కొంటున్నది. ఈ సమస్యలపై విద్యావేత్తలతో, విద్యా కమిషన్ సభ్యులతో, విద్యాశాఖ అధికారులతో, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి నిర్ణయాలు తీసుకొని, వాటిని శాశ్వతంగా అమలు చేసే చర్యలు తీసుకోవాలి. పాఠశాల విద్యపై ముందుచూపుతో సమగ్ర, శాశ్వత నిర్ణయాలు తీసుకోవాల్సిన ప్రభుత్వం డిజిటల్ బోధన లాంటి చిట్కాలతో సమస్యను పరిష్కరించడానికి సిద్ధపడటం శోచనీయం. ప్రభుత్వ విద్య ఆదరణ కోల్పోవడానికి కారణాలను అన్వేషించి శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు వేసిన విద్యా కమిషన్ నివేదికపై చర్యలు తీసుకోవాలి. డిజిటల్ విద్యపై పాశ్చాత్య దేశాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పాఠశాల విద్యలో సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం అత్యవసరం. అంతేగానీ పుండొకటైతే మందొకటి అన్న చందంగా పాపులిస్ట్ విధానాలతో సమస్యలకు సమూల పరిష్కారం లభించదు.

# రాజు ధర్మ స్వరూపుడైన దేశమే కోసల



## సకల సందలకు నిలయం అయోధ్య

అయోధ్య : రాజు ధర్మ స్వరూపుడే కాకుండా ప్రజలు కూడా ధర్మ స్వరూపులైతే ఎలా ఉంటుందో రామాయణంలో తెలుస్తుంది. అందుకే అయోధ్యానగర ప్రజలు అందరు ఎంతోగొప్పగా చెప్పుకొంటుండేవారు. ఆ నగరం లోపల వివిధ ఆకారాలు గల రాజభవనాలు, మందిరాలు ముచ్చటగా ఉండి నగర శోభను ఇనుమడింప చేస్తుండేవి. అక్కడ నిరంతరం అసంఖ్యాక విద్వాంసులు కనిపిస్తుండే వారు. సమస్త సంపదలకు, అంతులేని సుఖసంతోషాలకు నిలయంగా అయోధ్యా నగరం భాసిల్లుతూ ఉండేది. అంతటి గొప్ప రాజధాని నగరం ఉన్న దేశమే కోసల దేశం. ప్రజలకు ఆయువు, ఆరోగ్యం, భాగ్యాలకు కొదవలేదు, ఒక్కమాటలో చెప్పాలంటే అదొక దివ్యభూమి. ఆ దేశంలో ప్రజలలో భక్తిప్రపత్తులను పెంపొందించేందుకు అధిక సంఖ్యలో చక్కటి దేవాలయాలుండేవి. బాటసారులకు దాహం తీరుస్తూ, వారికి హాయినిచ్చే చలివేంద్రాలు ఎన్నెన్నో ఉండేవి. ఆ దేశంలోని చెరువులు ప్రజల స్నానాది అవసరాలను తీర్చుతూ ప్రకృతిసిద్ధమైన సహజసౌందర్యంతో అలరారుతుండేవి. ధర్మనిర్ణయ సభలతోనూ, సమాజానికి సంబంధించిన ఉత్సవాలతోనూ కోసల దేశం ప్రతిరోజు కళకళలాడుతుండేది. రాముడు కోసల దేశపు ప్రభువు. ఆ దేశానికి రాజధాని అయోధ్య. ఆ దేశం, ఆ ముఖ్యపట్టణం ఆనాడు ఎంత గొప్పగా ఉండేవో రాముడు భరతుడితో మాట్లాడిన సందర్భంలో ప్రకటితమవుతుంది. రామాయణం అయోధ్యకాండలో అయోధ్య, కోసల దేశాల విశేషాలు వివరంగా ఉన్నాయి. రఘువంశంలో ఉన్న పూర్వులు అసహాయశూరులు. అలాంటి ఎందరెందరో రాజులకు శత్రుదుర్భేద్యమైన అయోధ్యా నగరం రాజధానిగా ఉండేది. అంత పటిష్ఠంగా ఉండి శత్రువులెవరు ఆ నగరాన్ని సమీపించే పరిస్థితి లేనందువల్లే ఆ నగరానికి అయోధ్య అనే పేరు సార్థకమైంది. నగరం నాలుగు దిక్కులా దృఢమైన ద్వారాలుండేవి. లోపల ఎప్పుడూ రథ, అశ్వ, గజ బలాలు సంసిద్ధంగా ఉండేవి. వేల సంఖ్యలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు నిరంతరం తమ తమ ధర్మాలను నిర్వర్తిస్తూ ఉండేవారు. పచ్చని పంటచేలు, పశు సంపద వర్ధిల్లుతుండేది. హింస కానీ, మద్యమాంసాల వినియోగం కానీ కోసల దేశంలో లేనేలేదు. రఘువంశ రాజులేలిన కోసల దేశంలోని ప్రజలు వర్షాల మీద మాత్రమే ఆధారపడి వ్యవసాయం చేసేవారు కాదు. నదీజల సౌకర్యాలను వినియోగించుకుంటూ వ్యవసాయాన్ని చక్కగా వృద్ధి చేసుకుంటూ దేశాన్ని రమణీయంగా సస్యశ్యామలంగా ఉంచుతుండేవారు. పెద్దపులులులాంటి క్రూరజంతువుల బాధలు, అగ్నిభయం, చోరభయం ఉండేవేకావు.
పాడిపంటలతోనే కాక సహజవనరులు, ఖనిజసంపదలతో విలసిల్లుతుండేది కోసల దేశం. వ్యవసాయం, పశుపాలన, వాణిజ్యం తదితర వృత్తుల్లో జీవించేవారు. ఆనాటి ప్రజల నాగరికతా విశేషాలు, నగర నిర్మాణ చాతుర్యాలు, కేవలం వర్షాధారిత పంటలేకాక, నదీజలాలను సద్వినియోగం చేసుకొనే నీటిపారుదల సౌకర్యాలు ఎన్నెన్నో గొప్పగొప్పగా ఉండేవని అవగతమవుతుంది.
ధర్మబద్ధమైన పాలనతో ప్రభువులు, అంతే ధర్మబద్ధమైన జీవన విధానాలతో ప్రజలు ఆనాడు నడుచుకున్నారు.

# ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం..

## సమగ్ర ఆడిట్ కోసం సరికొత్త విధానం తేబోతున్న డీజీసీఏ..!

ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం తర్వాత విమానయానరంగంలో కీలకమైన మార్పులు చేసేందుకు డీజీసీఏ సన్నాహాలు చేస్తున్నది. ప్రస్తుతం సమగ్రమైన ప్రత్యేక ఆడిట్ కోసం సరికొత్త వ్యవస్థను ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నది. దాంతో వ్యవస్థాగత బలహీనతలను చురుగ్గా గుర్తించడం సాధ్యం కానున్నది. ఈ ఆడిట్స్ అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ప్రమాణాలు సరిగ్గా పాటిస్తున్నాయా? లేదా? తేలనున్నది. అలాగే, భారతదేశ జాతీయ విమానయాన నిబంధనలు సైతం ఖచ్చితంగా పాటించే అవకాశం ఉంటుంది. ఇదిలా ఉండగా.. ఎయిర్ ఇండియా డివిజనల్ వైస్ ప్రెసిడెంట్‌తో సహా తన ముగ్గురు అధికారులను సిబ్బంది షెడ్యూలింగ్, రోస్టరింగ్‌కు సంబంధించిన అన్ని రోల్స్ నుంచి, బాధ్యతల నుంచి తొలగించాలని డీజీసీఏ ఆదేశించిన విసయం తెలిసిందే. లైసెన్సింగ్, సౌకర్యం, ఆవిష్కరణ అవసరాల్లో లోపాలు ఉన్నప్పటికీ విమాన సిబ్బంది షెడ్యూలింగ్, ఆపరేషన్‌లో ఎయిర్ ఇండియా పదేపదే నిర్లక్ష్యం వహించిందని డీజీసీఏ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఏఆర్ఎంఎస్ నుంచి సీఏఈ విమాన-సిబ్బంది నిర్వహణ వ్యవస్థకు మారిన తర్వాత సమీక్ష సమయంలో ఈ నిర్లక్ష్యం గుర్తించారు. ఎయిర్ రూట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (%ూ=మీ% ) అనేది వివిధ కార్యాచరణ, నిర్వహణ విధుల కోసం ఎయిర్‌లైన్ ఉపయోగించే సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫారమ్. ఇందులో సిబ్బంది జాబితా-విమాన ప్రణాళిక మొదలైనవి ఉంటాయి. ఈ నెల 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన రెండు నిమిషాలకే కూలిపోయింది. ఘటన జరిగిన సమయంలో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ఈ ఘటనలో ఒక ప్రయాణికుడు మినహా అందరూ ప్రాణాలు కోల్పోయారు. ఎయిర్ ఇండియా విమానం %ూ×%-171 అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరిన వెంటనే హాస్టల్ భవనంపై కూలిపోయింది. దాంతో హాస్టల్‌లో ఉన్న మరో 29 మంది మరణించారు. విమాన ప్రమాదం ఘటనలో మొత్తంలో 270 మంది ప్రాణాలు కోల్పోయారు. వారం తర్వాత డీఎన్ఏ సరిపోలిన నేపథ్యంలో 215 మందిని గుర్తించగా.. 198 మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించారు.



# సకల ధర్మసారం రామాయణం

## వేల ఏండ్లుగా చెక్కుచెదరని విశ్వాసం

అయోధ్య : రామాయణ ప్రారంభంలో వాల్మీకి మహర్షి దగ్గరకు నారద మహర్షి వచ్చినప్పుడు వాల్మీకి నారదుడి ముందు తన మనస్సులోని సందేహాలను ఉంచాడు. సకల సద్గుణ సంపన్నుడు అయిన వారు ఎవరున్నారని ప్రశ్నించారట. అందుకు రాముడి గురించి చెప్పడంతో వాల్మీకి దానిని కావ్యంగా మలిచారు. ఎటువంటి విపత్కర పరిస్థితులలోనూ తొణకనివాడు, లౌకిక అలౌకిక ధర్మాలను బాగా తెలిసినవాడు, శరణాగతవత్సలుడు, ఎలాంటి క్లిష్టపరిస్థితులలోనూ ఆడితప్పనివాడు, నిశ్చలమైన సంకల్పం కలవాడు, సదాచారసంపన్నుడు, సకల ప్రాణులకు హితాన్ని కలిగించేవాడు, సకల శాస్త్ర కుశలుడు, సర్వ కార్యదురంధరుడు, తన దర్శనంతో అందరినీ సంతోషింపచేసేవాడు, ధ్యైర్యశాలి, అరిషడ్వర్గాలను జయించినవాడు, చక్కని రూపలావణ్యాలతో శోభిల్లేవాడు, ఎవరిపైనా అసూయ లేనివాడు, రణరంగంలో కోపిస్తే దేవాసురులను సైతం భయకంపితులను చేసేవాడు అయిన మహాపురుషణడు ఎవరైనా ఉన్నారా? అని వాల్మీకి తన మనసులోని సందేహాన్ని నారదుడి ముందుంచాడు. అప్పుడు ఆ నారదుడు అలాంటి ఉత్తమ గుణాలన్నీ ఒక్కరిలోనే ఉండటం చాలా కష్టం. అయినా అలాంటి విశిష్ట గుణాలన్నీ ఉన్న ఉత్తమ పురుషుడొకడు ఉన్నాడు. ఆయనే శ్రీరామచంద్రుడు అని నారదుడు వివరించాడు. ఈ నారద వాల్మీకి సంభాషణలో శ్రీరామచంద్రుడు ఎంతటి ధర్మాత్ముడో, సద్గుణ సంపన్నుడో అవగతమవుతుంది. అలాంటి సద్గుణాలనిధిలాంటి రామచరితాన్ని చదివినవారికి, తెలుసుకొన్నవారికి ఆ గుణాలు అబ్బుతాయన్న ఆలోచనతోనే సకల ధర్మశాస్త్రనిధి అయిన రామాయణాన్ని, ధర్మాలన్నీ మూర్తీభవించిన శ్రీరామచంద్రుడిని గురించి తెలుసుకో మంటున్నారు మన పెద్దలు. రామాయణ మహాకావ్యంలో రామకథ, సీతాచరిత్రం, రావణ వధ వర్ణితమైనట్లు పైపైకి కనిపిస్తుంది కానీ లోతుగా పరిశీలిస్తే మానవాళికి పనికివచ్చే ఎన్నెన్నో జీవన మార్గదర్శక సూత్రాలు కనిపిస్తాయి. రామాయణంలోని రాముడు,సీతాదేవి లోకాలకు ఆదర్శులే కాదూ ఆరాధ్య దేవతలు కూడా. రామాయణంలో రాముడి ప్రతి కదలికలోనూ ధర్మం, మిత్రధర్మం, భాతృధర్మం, భర్తృధర్మం, శిష్యధర్మం, శత్రుధర్మం ఇలాంటి ధర్మాలన్నీ కనిపిస్తాయి. అందుకే రామాయణాన్ని ధర్మశాస్త్రనిధి అని అంటారు. మానవ జీవితంలో ధర్మార్థకామాలనే మూడు పురుషార్థాలను సాధించటం అవసరం.

# సత్యమే రామాయణ విశిష్ఠత

## లక్షల ఏళ్లయినా చెదరని సత్యనిష్ట

తిరుమల : లోకంలో సత్యమే భగవత్ స్వరూపం. ఆ భగవంతుడే రామచంద్రుడి రూపంలో భూమ్మీద అవతరించాడు. ఆయన ఆచరణంతా సత్యమే. ఆయన ఆయుధమూ సత్యమే. అందుకే లక్షల ఏళ్లయినా రామాయణం చెక్కు చెదరలేదు.రామాయణ కథకు ఇంతటి ప్రాచుర్యం ఎందు కొచ్చిందంటే అది సత్యానికి ఉన్న ప్రాధాన్యం వల్లనే అని గుర్తించాలి. అది ఎలా సత్యమైంది అనంటే దానికి సాక్షి పురుషోత్తముడైన శ్రీరామచంద్రుడే. రామాయణ అవతరణ విశేషాలను పరిశీలిస్తే ఈ విషయాలన్నీ అవగతమవుతాయి. సంపదలన్నీ సత్యం మీదనే ఆధారపడి ఉంటాయి. అన్నింటికీ సత్యమే ఆధారం. సత్యంకంటే శ్రేష్ఠమైనది సృష్టిలో ఇంకొకటి ఏదీ లేదు. వేదవేదాంగాలు, సకల శాస్త్రాలు సత్యం మీదనే ఆధారపడి ఉన్నాయి. లోకమంతా సత్యాన్ని ఆశ్రయించి ఉంటుంది. రుషులు, దేవతలు శ్రేష్ఠమైనది సత్యమేనని భావిస్తూ సత్యాన్ని అనుసరిస్తుంటారు. అందుకే లోకంలోని సత్యవాదులు మాత్రమే భగవంతుడి నిలయమైన పరంధామానికి చేరుతుంటారు. శ్రీరామచంద్రుడు రూపుదాల్చిన సత్యస్వ రూపుడు అని రామాయణం ప్రతిపాదిస్తుంది. ఆ స్వామి తన తండ్రిని సత్యసంధుడిగా చేయటమే తన ముఖ్యకర్తవ్యమని రామాయణంలో వివరించి చెప్పాడు. సత్యలోకప్రభువు, స్వయంభువు అయిన బ్రహ్మదేవుడు స్వయంగా వాల్మీకి మహర్షికి సాక్షాత్కరించి రామాయణాన్ని రచించమని ప్రేరేపించాడు. అంతేకాదు శ్రీరామ చరిత విశేషాలన్నీ వాల్మీకి మహర్షికి సహజంగానే స్ఫురిస్తూ ఉంటాయని ఆ మహర్షికి వరాన్ని కూడా ఇచ్చాడు. ఆ వర ప్రభావంతో రామచరితమంతా స్పష్టంగా వాల్మీకి కళ్లముందు కనిపించింది. ఆ విశేషాలన్నిటినీ రామచంద్రప్రభువు రాజ్యమేలే రోజుల్లోనే ఆ మహర్షి చక్కగా శ్లోకబద్ధం చేశాడు. అంతేకాదు ఆ శ్రీరామచంద్రుడి కుమారులైన కుశలవులిద్దరికీ ఆ శ్లోకాలన్నీ కంఠస్థం అయ్యేలా చెప్పాడు.



ఆధ్యాత్మికం

# తాగునీటి ఇబ్బందులు పడకుండ కొత్త బోరు మోటర్ పంపిణీ చేసిన మాజీ ఎంపీటీసీ

◆ అధికారం ఉన్నా.. లేకపోయినా ప్రజాసేవే ఆ నాయకుని లక్ష్యం ◆ నిత్యం ప్రజల కష్టసుఖాలను పట్టించుకుంటున్న నేత





**కాటారం జూన్ 22 (హైదరాబాద్ న్యూస్ ):** సాధారణంగా రాజకీయాల్లో ఉంటే చాలు అనుకుంటారు వారంతా ప్రజలను మరిచిపోతుంటారు. కానీ కొందరు మాత్రమే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. అలాంటి అరుదైన నాయకుడే కాటారం మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్ అధికారంలో ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజల కష్టసుఖాలను పట్టించుకునే నాయకుడు ప్రజాసేవే లక్ష్యంగా కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని అంగడి బజార్లో బోరు మోటర్ చెడిపోయి అంగడి బజార్ లోని ప్రజలు తీవ్ర నీటి ఇబ్బందులు పడడంతో వారు స్థానిక మాజీ ఎంపిటీసీ తోట జనార్దన్ కి తెలియజేశారు. వెంటనే వారు స్పందించి కొత్త బోర్ మోటార్ ఇప్పించడం జరిగిందని తెలిపారు. కొత్త బోరు మోటార్ ఇప్పించిన తోట జనార్ధన్కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగడి బజార్ లోని ప్రజలు, స్థానిక నాయకుల పాల్గొన్నారు

# ముగిసేన రెడ్డి చెరువు మట్టి కథ

## ◆ అధికారుల అండ కొంతైతే రాజకీయ అండ దండలు కొండంత





**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా మంథని మండలం సూరయ్యపల్లి - గంగాపురి శివారులోని రెడ్డి చెరువు మట్టి కథ అంత ఇంత కాదు. వివరాల్లోకి వెళితే మంథని అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల సూరయ్యపల్లి - గంగపురి తదితర ప్రాంతాల్లో మట్టి మాఫియా యథేచ్ఛగా కొనసాగుతున్న పట్టించుకునే నాథుడే లేడనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి.. చెరువులో మట్టి తోడుకొని వేల కోట్ల రూపాయల మేర వ్యాపారం కొనసాగిస్తున్నారని ఈ మట్టి దందా అంత అధికారుల అండ రాజకీయ నాయకుల కొండంత అండదండ తోనే కొనసాగు తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెద్దపల్లి జిల్లాకు అతి మైళ్ళ దూరంలో మట్టి మాఫియా కొనసాగుతున్న అధికారుల అండ ఉండటం వెనుక బలమైన కారణం ఉందనే చెప్పాలి. నిన్నటి తో ఒడిసిన రెడ్డి చెరువు మట్టి తవ్వకాల్లో అడ్డు రాకుండా అందరికీ మామూళ్ళు ఇచ్చి చెరువు తల్లి పొత్తిళ్లలో ప్రోక్లైన్ బొక్కెనతో మట్టిని తవ్వారు అనే వాదనలు వినిపిస్తున్నాయి. అధికారుల అనుమతిలో పేర్కొన్నట్లు నిర్దిష్ట స్థలంలో మట్టిని తీయకుండా పోయాల్సిన టన్నుల కంటే ఎక్కువ టన్నులే లారీల్లో నింపారని ఆ టన్నుల బరువును మోసిన లారీల టైరుల కింద నలిగిన పెద్దపల్లి జిల్లా రోడ్డు ఆనవాల్లే నిజం చెప్తాయి. ఏది ఏమైనాప్పటికిని ప్రస్తుతం ఇప్పుడున్న అధికార పార్టీ నేతలే ఈ మట్టి తవ్వకాల్లో ప్రధాన పాత్ర పోషించి అన్ని తామై అధికారులతో కలిసి మట్టిని తవ్వుకున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఈ మట్టి మాఫియా సమయం దాటిన తర్వాత మట్టిని తవ్వి తరలించికు పోయిన అధికారులు ఎవరు ఎందుకు పట్టించుకోలేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ముగిసిన రెడ్డి చెరువు మట్టి తవ్వకాలపై పూర్తి స్థాయిలో పరిశీలన చేసి ఏవైనా అవతకవతలు జరిగితే తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ రెడ్డి చెరువు తల్లి పొత్తిళ్లలోని నల్లని మట్టి పెళ్ళలు ఇటుక బట్టీల్లో కాలి బూడిదై ఇటుకల రూపంలో బయటకు రాకముందే అనుమతికి మించి తవ్విన రెడ్డి చెరువు మట్టిని తిరిగి చెరువు తల్లి ఒడికి చేర్చాలని చెరువుల నుండి మట్టిని తీసి బట్టి యజమానులకు పట్టం కట్టవద్దని మట్టి లేక మోతాదు మించి చెరువులు నిండి నీరు గండిపడితే చెరువు కింద వ్యవసాయం చేసే రైతుల గుండె పగిలే రోజులు వస్తాయని తోడిన మట్టిని వదులుకొని మిగిలని మట్టిని పట్టుకొని రెడ్డి చెరువు కన్నీటి పర్యంతమైందనీ ఇకముందు మట్టిని తవ్వడానికి అనుమతినిచ్చే అధికారులు ఆలోచన చేయాలని దారికి అడ్డం తుమ్మ కంపను వేసి చెరువును కాపాడుకునే రైతు బిడ్డల కష్టం తవ్విన మట్టిలోనే కలిసిపోయిందని సదరు యువ రైతు ఆవేదన. నిన్నటితో ముగిసిన రెడ్డి చెరువు మట్టి కథ. రైతు మనుసులో తలుచుకుంటే చెరువమ్మ కన్నీటి కథ.

# బాదం పప్పు నానబెట్టి తింటే మంచిదా? లేదంటే పచ్చిగా తింటే మంచిదా?




చాలా మందికి రోజూ ఉదయాన్నే నానబెట్టిన బాదంపప్పు తినడం అలవాటు. అయితే బాదంపప్పు నానబెట్టి తింటే మంచిదా.. లేదంటే అలాగే పచ్చిగా తింటే మంచిదా అనే సందేహం కూడా చాలా మందిలో ఉంటుంది. బాదంపప్పు తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. కానీ మీరు సరైన పద్ధతిలో తింటేనే ప్రయోజనాలు పొందవచ్చు. కాబట్టి బాదంపప్పును పచ్చిగా తినాలా? నానబెట్టి ఎలా తినాలా అనే విషయం ఇప్పుడు తెలుసుకుందాం.. బాదంలో విటమిన్లు, ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా బాదంలో కాల్షియం, ఫాస్పరస్ కూడా ఉన్నాయి. ఇవి శరీరానికి పోషకాలను అందిస్తాయి. బాదం పప్పును ఉదయాన్నే పరగడుపున తీసుకుంటే ప్రయోజనాలు పొందవచ్చు. ఇందుకోసంరాత్రి పడుకునే ముందు కొన్ని బాదంపప్పులను నీళ్లతో వేసి నానబెట్టాలి. తర్వాతవాటిని తొక్క తీసి ఉదయం పూటా ఖాళీ కడుపుతో తినాలి. అలాగే బాదంపప్పును స్నాక్‌గా కూడా తినవచ్చు. పచ్చి వాటి కంటే నానబెట్టిన బాదం శరీరానికి ఎక్కువ మేలు చేస్తుంది. అలాగే బాదం షేక్ చేసి కూడా తాగొచ్చు. కానీ బాదంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల బరువు పెరగడానికి దారితీయవచ్చు. అందుకే వీటిని పరిమితంగా మాత్రమే తీసుకోవాలి.నట్ఎలర్జీ ఉన్నవారు వాటిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మర్చిపోకూడదు. ఎలర్జీ ఉన్న వారు వీటికి దూరంగా ఉండటం బెటర్.



## కొబ్బరి నీళ్లు ఏ టైమ్‌లో తాగాలి..?

# డాక్టర్లు ఏం చెబుతున్నారంటే



సమ్మర్ సీజన్‌లో ఇష్టమైన పండ్లు తింటే ఆ మజాయే వేరు. మామిడి పండ్లు, ముంజలను తినడానికి చాలామంది ఇష్టం చూపుతారు. అయితే వేసవిలో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవడం చాలా ముఖ్యం కూడా. అందుకే బాడీని కూల్ చేసే వాటిని తీసుకోవాలి. అందులో మొదటిది కొబ్బరినీళ్లు. ఒక కొబ్బరి బోండం నీళ్లు తాగితే రోజంతా హుషారుగా ఉండవచ్చు. అదే సమయంలో బాడీని కూల్ చేస్తుంది కూడా. కొబ్బరి నీళ్లలో కాల్షియం, మాంగనీస్ లాంటివి ఉంటాయి. సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు తాగడం వల్ల అనేక రకాల బెనిఫిట్స్ ఉన్నాయి. అయితే చాలామంది సమయ పాలన లేకుండా కొబ్బరి నీళ్లు తాగుతుంటాయి. అయితే సమయంలో తాగడం అనేది కూడా తెలుసుకోవాలి. కొబ్బరినీళ్లు ఏ సమయంలో తాగాలి అనే ప్రశ్న చాలమంది ఉంది. కొంతమంది ఖాళీ కడుపుతో తీసుకుంటే.. మరికొందరు మధ్యాహ్నం తాగడం మంచిదని భావిస్తుంటారు. ఈ విషయమై జైపూర్‌కు చెందిన డైటీషియన్ మాట్లాడుతూ భోజనంతో లేదా తర్వాత అసలు తాగకూడు. గుండెల్లో మంట సమస్య ఉన్నవారు ఖాళీ కడుపుతో కొబ్బరి నీటిని తాగాలి. అయితే, ఖాళీ కడుపుతో ఈ హెల్తీ డ్రింక్ తాగడం వల్ల అనేక ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. ఉదయాన్నే తాగడం వల్ల జీవక్రియ పెరుగుతుంది. అంతేకాదు బరువును తగ్గిస్తుంది కూడా. కడుపు ఆరోగ్యంగా ఉంటే శరీరం అనేక వ్యాధులు, ఇతర అనారోగ్య సమస్యల నుండి రక్షించబడుతుంది. అయితే సమస్యలతో భాధపడేవారు నిపుణుల సలహా మేరకు మధ్యాహ్నం కూడా తాగవచ్చు. సమ్మర్ సీజన్ కాబట్టి కొబ్బరి నీరు తీసుకోవడం ముఖ్యం. కానీ కిడ్నీ సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇది అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది కాబట్టి మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం పెరుగుతుంది. అలాంటివారు డాక్టర్ల సలహా తీసుకోవాల్సి ఉంటుంది.

## నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలి

- డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ



**రామగిరి, జూన్ 22:-** నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ అన్నారు.వారు ఆదివారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రత తో సాధించడానికి తీసుకొంటున్న చర్యలను వివరించారు. అనంతరం డైరెక్టర్ ఆపరేషన్స్ సంబధిత అధికారులతో సమీక్ష నిర్వహించి లాంగ్వాల్, సాల్వేజింగ్, గని డెవలపింగ్ పనుల పై చర్చించారు. వారు మట్లాడుతూ లాంగ్వాల్ సాల్వేజింగ్ పనులు త్వరగా పూర్తిచేసి, లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్వొటుజియం బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్దన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం, సర్వే అధికారి నారాయణ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, జెంకో అధికారి నర్సింహరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా జిల్లెల శంకర్



**కాటారం జూన్ 22 (హైదరాబాద్ న్యూస్ ):** కాటారం మండల ట్రాలీ ఆటో యూనియన్ సభ్యుల సమక్షంలో జిల్లెల శంకరును యూనియన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడు జిల్లెల శంకర్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు అలాగే యూనియన్ సమస్యల కొరకు మరియు అభివృద్ధి కోసం అన్ని విధాల పాటుపడతానని తెలిపారు.ు

## ఆరోగ్యానికి మేలు చేసే సోంపు షర్బత్..

### శరీర ఉష్ణోగ్రతను ఐసులా కరిగించే సూపర్ డ్రింక్ మీ కోసం..



ఎండ వేడిమి రోజురోజుకూ పెరుగుతోంది. ఏసీలు, కూలర్లు, శీతల పానీయాల వినియోగం పెరిగింది. ఐస్‌క్రీమ్‌ల నుండి స్మూతీస్ వరకు, లస్సీ నుండి ఇంట్లో తయారుచేసిన నిమ్మరసం, మజ్జిగ వరకు అందరూ ఆరోగ్యకరమైన, శరీరానికి చలువ చేసే ఆహారాన్ని కోరుకుంటున్నారు.. బాటిల్, రిఫ్రిజిరేటెడ్ పానీయాలు కెమికల్ ఆధారంగా తయారు చేస్తారు. కాబట్టి అవి వాటి ప్రత్యేక రుచిని కలిగి ఉంటాయి. కానీ, ఇంట్లో తయారుచేసిన జ్యూస్‌లు మరింత రుచిని కలిగి ఉంటాయి. అలాంటిదే వేసవిలో మనకు చలువు చేసే ఒక పానీయం ఉంది. ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోగల ఈ షర్బత్ ఎండవేడిమి, మంటను తగ్గించి మిమ్మల్నీ కూల్‌గా ఉంచుతుంది. అదేంటో ఇక్కడ తెలుసుకుందాం. సాధారణంగా మనమందరం సోంపును మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగిస్తాము. చాలా మంది దీనిని వివిధ డెజర్ట్‌లకు కూడా కలుపుతారు. సోంపు షర్బత్ అనేది ప్రజలందరికీ ఎంతగానో నచ్చే చల్లని జ్యూస్. ఇది సాధారణంగా పసుపు రంగులో ఉంటుంది. దాని ప్రత్యేకమైన రుచి, వాసనకు పేరుగాంచింది. ఇది వేసవిలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీన్ని తయారు చేయడానికి ఎక్కువ శ్రమపడాల్సిన అవసరం కూడా ఉండదు. ఇది శరీరంలోని వేడి నుండి ఉపశమనాన్ని అందజేయడమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. సోంపు షర్బత్‌ను తయారు చేయడానికి ప్రధాన పదార్థాలు సోంపు గింజలు, నిమ్మకాయ రసం, చక్కెర, నీరు. ఇకపోతే, ముందుగా ఈ సోంపు ఆరోగ్య ప్రయోజనాలను పరిశీలించినట్టయితే.. 1. జీర్ణక్రియలో.. ఇది జీర్ణక్రియను ప్రోత్సహించడానికి వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరచడానికి సహాయపడుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడే లక్షణాలను కలిగి ఉన్నాయి. ఇవి జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. ఇవి మంచి జీర్ణక్రియకు సహాయపడతాయి. అందుకే మనం ఎప్పుడు హోటల్ కి డిన్నర్ కి వెళితే భోజనం అయ్యాక సోంపు అందిస్తారు. 2 . ఫ్రెషెన్స్ బ్రీత్ .. యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉన్నాయి. దీని కారణంగా సోంపు నమలడం వల్ల శ్వాసను తాజాగా ఉంచుతుంది. ఇది లాలాజల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇది నోటిలోని బ్యాక్టీరియాను తొలగించేందుకు సహాయపడుతుంది. 3. మలబద్ధకం కోసం ప్రయోజనకరమైన.. సోంపు తేలికపాటి భేదిమందు లక్షణాలను కలిగి ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇది ప్రేగు కదలికను ప్రేరేపిస్తుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనాన్ని అందించడంలో సహాయ పడుతుంది. 4. కడుపులో మంటను తగ్గిస్తుంది.. కడుపులో గ్యాస్‌ను తొలగించడంలో సహాయపడే కార్మినేటివ్ లక్షణాలను కలిగి ఉంటుంది. జీర్ణాశయంలోని కండరాలను సడలించడం, గ్యాస్ ఉత్పత్తిని తగ్గించడం ద్వారా ఉబ్బరం, కడుపులో అసౌకర్యాన్ని తగ్గించడంలో సోంపు బాగా సహాయపడుతుంది. 5. యాంటీ ఆక్సిడెంట్ గుణాలు.. సోంపు శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్తం చేయడంలో సహాయపడే ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్స్ వంటి యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇది మంటను తగ్గిస్తుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. మీరు క్రమం తప్పకుండా సోంపును తీసుకుంటే అది మీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. సోంపుతో షర్బత్ తయారీకి కావాల్సిన పదార్థాలు, ఎలా తయారు చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. 2 టేబుల్ స్పూన్లు సోంపు 1/2 కప్పు చక్కెర మీరు కావాలంటే చక్కెరకు బదులుగా తేనెను కూడా ఉపయోగించవచ్చు. 1 నిమ్మకాయ రసం 1 లీటరు నీరు తాజా పుదీనా ఆకులు మరింత రుచి కోసం, రోజ్ వాటర్ ను కొద్దిగా కలుపుకోవచ్చు. సోంపు షర్బత్ ఆరోగ్య ప్రయోజనాలు: సోంపు షర్బత్ జీవక్రియను పెంచి, కొవ్వు కరుగుటకు సహాయపడుతుంది. శరీర ఉష్ణోగ్రతను చల్లబరుస్తుంది. వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరిగి, డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. సోంపు షర్బత్ చల్లగా ఉండటం వల్ల శరీరాన్ని చల్లబరుస్తుంది. డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది. తిన్న తర్వాత తీసుకుంటే, నోటి దుర్వాసనను తొలగిస్తుంది. సోంపు గింజల్లో యాంటి బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇవి నోటిలోని బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధించి, నోటి దుర్వాసనను తొలగిస్తాయి. సోంపు షర్బత్‌ను ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఏదైనా సరే మోతాదుకు మించి తీసుకోవటం మంచిది కాదు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష

## ◆ పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు ఆదివారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్ లో నిర్వహించిన సమీక్షలో పెద్దపెల్లి జిల్లా నుంచి మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సమీక్షలో వర్షా భావ పరిస్థితులు, క్రాప్ బుకింగ్, సాగు వివరాలు, విత్తనాలు, ఎరువుల లభ్యత, రైతు భరోసా, ఆయిల్ పామ్ సాగు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ జరిగిన ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, బడి బాట, మధ్యాహ్న భోజనం, తదితర అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. మన పెద్దపల్లి జిల్లా నుంచి విద్యాశాఖ అధికారి డి మాధవి, వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాబోయే 3.5 సంవత్సరాల వ్యవధిలో సాచురేషన్ పద్ధతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. ఎమ్మెల్యేల దృష్టిలో ఉన్న నిరుపేదల జాబితాను కలెక్టర్ లకు అందిస్తే ఇందిరమ్మ కమిటీ లో ద్వారా స్క్రూటినీ చేయించి, అర్హులైన నిరు పేదలైతే పార్టీలకతీతంగా తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్యాచరణ చేపట్టిందని, అవసరమైన డిజైన్ డిపిఆర్ రూపకల్పన పనులు జరుగుతున్నాయని అన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరికంటే రెండింతల ఆదాయం వచ్చే పంటలను రైతులకు సూచించాలని, రైతులను ఒప్పిస్తూ కూరగాయల పంట విస్తరణ చేయాలని అన్నారు. కల్తీ విత్తనాలు అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి హెచ్చరించారు. విద్యా, వైద్యం, వ్యవసాయం ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, విద్యాశాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులకు అవసరమైన బోధన శిక్షణ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. బడి బాట కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు, మౌలిక సదుపాయాల కల్పన పట్ల స్థానిక ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులతో కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాలో రివ్యూ నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. కరీంనగర్ లో ఉన్న జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలను కలెక్టర్ సందర్శించి అక్కడ పరిస్థితుల పై నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు.



**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష :** అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు పకడ్బందీ చర్యలు జిల్లాలో చేపట్టామని అన్నారు. జిల్లాలో ఉన్న 500 పాఠశాలల్లో మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తి చేశామని, రాబోయే విద్యా సంవత్సరంలో నాణ్యతతో కూడిన విద్య ప్రతి విద్యార్థికి అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయుల బోధన పద్ధతుల పై సైతం ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని అన్నారు.

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు :** రైతులకు వ్యవసాయ సాగు పై గ్రామాలలో సదస్సులు పెట్టి అవసరమైన సలహాలు, సూచనలు ఆదర్శ రైతులు, శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించామని అన్నారు. పంట మార్పిడి విధానం పట్ల విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో చాలా మంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పత్తి పంట తగ్గిపోతుందని, వరి సాగు విపరీతంగా పెరుగుతుందని అన్నారు. గ్రామాలలో శాస్త్రవేత్తలను పంపి రైతులను చైతన్యవంతం చేయాలని, వివిధ రకాల పంటల సాగు, భూ సారం పెంచడం, తప్పుడు పద్ధతుల వల్ల కలిగే నష్టాల పట్ల రెగ్యులర్ గా అవగాహన కల్పించాలని అన్నారు.

**రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ :** తమ ప్రాంతంలో చేపట్టిన ఎత్తిపోతల పథకం పూర్తి చేయడం వల్ల అంతర్గం పాలకుర్తి మండలాలు తొలిసారి సాగునీరు వచ్చిందని అన్నారు. గతం కంటే రైతులకు రెండింతల పంట పండిస్తున్నారని, పూర్తి స్థాయిలో గానే మద్దతు ధరతో కొనుగోలు చేశామని, రైతులకు రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ జరిగిందని అన్నారు. విద్యారంగంలో మంచి అభివృద్ధి పెద్దపల్లి జిల్లాలో జరుగుతుందని, పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పన , నూతన ఉపాధ్యాయుల నియామకం జరిగిందని అన్నారు. సింగరేణి ప్రాంతంలో పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ పై ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు. సింగరేణి, ఎన్టిపిసి, ఆర్.ఎఫ్.సి.ఎల్ , కేశోరాం సిమెంట్ వంటి సంస్థల డి.ఎం.ఎఫ్.టి నిధులు జిల్లాకు రావడం లేదని అన్నారు. సింగరేణి, ఎన్టిపిసి యాజమాన్యాల ద్వారా రామగుండం మంథని ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో అదనపు మౌలిక వస్తువుల కల్పన, అదనపు ఉపాధ్యాయుల ఏర్పాటు చేయాలని అన్నారు.







**ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి :** పెద్దపల్లి జిల్లాలో 10 వేల ఎకరాలలో హార్టికల్చర్ పంటలు ఉన్నాయని, వీటిలో 5400 ఎకరాలలో మామిడి తోటలు సాగు అవుతున్నాయని తెలిపారు. గత 3 సంవత్సరాల 3073 ఎకరాలలో ఆయిల్ పంప్ పంటలు విస్తరించామని అన్నారు. అంతకుముందు 15 ఎకరాలలో నాటిన ఆయిల్ పామ్ పంట దిగుబడి ఈ సంవత్సరం నుంచి వస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట ప్రస్తుత సంవత్సరం మరో వెయ్యి ఎకరాలలో విస్తరించేందుకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నామని అన్నారు. గతంలో పెట్టిన ఆయిల్ పంప్ పంటల నిర్వహణ సబ్సిడీ నిధులు అందించామని అన్నారు. రైతు వేదికల లో సమావేశాలు క్షేత్ర స్థాయి పర్యటనల వల్ల ఆయిల్ పామ్ విస్తరిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పండ్ల తోటల పెంపకం, కూరగాయల సాగు ప్రోత్సహిస్తున్నామని అన్నారు.

**వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి :** 54 క్లస్టర్ పరిధిలో 2 లక్షల 70 వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, 2 లక్షల 11 వేల ఎకరాల వరకు వరి పంట సాగు అవుతుందని, 55 వేల ఎకరాల పత్తి ,మొక్కకంది ఇతర హార్టికల్చర్ పంటలు మిగిలిన భూములలో సాగు అవుతాయని అన్నారు .ఎస్సారెస్పీ ప్రాజెక్టు క్రింద లక్షా 80 వేల ఎకరాల ఆయకట్టు ఉందని అన్నారు. జూన్ నెలలో ఆరుతడి పంటల సాగు మాత్రమే జరుగుతుందని అన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో పెట్టుకున్నామని అన్నారు. 50 శాతం పత్తి కొనుగోలు పూర్తి చేశామని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం 55 వేల ఎకరాల వరి పంట సాగు ప్రారంభించారని, జూలై నెలలో అధికంగా సాగు ప్రారంభం అవుతుందని అన్నారు. 3 కోట్ల రూపాయలతో 6600 క్వింటాళ్ల గ్రీన్ మేన్యూర్ సబ్సిడీపై పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని అన్నారు. జిల్లాలో 29 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని, మరో 3 వేల మెట్రిక్ టన్నులు అదనంగా బఫర్ స్టాక్ పెట్టుకుంటున్నామని, జి.పి.ఎస్ ట్రాకర్ ద్వారా ఎప్పటికప్పుడు ఎరువుల స్టాక్ పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి. మాధవి, ప్రజా ప్రతినిధులు,, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**ధర్మపురి, జూన్ 22, :** 2025 -2026 సంవత్సరంకు గాను ధర్మపురి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంను ఆదివారం నిర్వహించారు. ధర్మపురి లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం రోజున ధర్మపురి లోని పాలెపు గణేష్ ఏసి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని కాయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. దీనికి ముఖ్యఅతిథిగా ఇన్స్టాలేషన్ ఆఫీసర్ ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ మోర బద్రేశం మరియు రీజియన్ చైర్పర్సన్ కామని శ్రీనివాస్, డిస్టిక్ పి ఆర్ ఓ తన్నీరు రాజేందర్, జి ఎల్ టి డిస్టిక్ కోఆర్డినేటర్ ఇనుగుర్తి రమేష్, జోన్ చైర్పర్సన్ పిన్న శ్రీనివాస్, డిస్టిక్ క్యాబినెట్ మెంబెర్ జక్కు రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగిందని వారు పేర్కొన్నారు. అధ్యక్షుడిగా మామిడాల రవీందర్, సెక్రటరీగా సర్జారావు, క్యాషియర్ గా పప్పుల శ్రీనివాస్ మరియు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగిందని వారు స్పష్టంచేశారు.

## కిడ్నీ రోగులకు నిత్యవసర సరుకుల పంపిణీ



**యైటింక్లయిన్ కాలనీ.:** కాలనిలో జ్యోతి గాంధీ పౌడేషన్ ఆధ్వర్యంలో మంజు అబాకస్ కార్య నిర్వాహకులు ఆదివారం కిడ్నీ డయాలసిస్ రోగులకు ప్యాకెట్ మని, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహ భాగ్యమని.. అనారోగ్య స్థితిలో ఉన్న వారికి అక్కున చేర్చుకొవటం సామాజిక బాధ్యత అన్నారు. రోగులు కూడా మనోధైర్యంతో అనారోగ్యాన్ని కూడా జయించ వచ్చునన్నారు. ఈ కార్య క్రమంలో జ్యోతి గాంధీ పౌండేషన్ కార్య నిర్వాహకులు దయానంద్ గాంధీ, బైరి మానస, మంజు అబాకస్ కార్య నిర్వాహకులు మంజుల, లయన్స్ క్లబ్ మగువ బాధ్యులు డాక్టర్ లక్ష్మి వాణి, గాలి సునీత, అక్షయ పాత్ర స్వచ్ఛంధ సేవ సంఘం వ్యవస్థాపకులు ముద్దసాని సంధ్యా రెడ్డి పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు పై రైతులకు అవగాహన కల్పించిన ఉద్యాన శాఖ అధికారులు



**ధర్మపురి, జూన్ 22, :** నేరెళ్ళ గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో ఆయిల్ పామ్ సాగు లాభాలపై ఉద్యాన శాఖ మరియు లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ఆధ్వర్యంలో రైతులకు ఆదివారం సదస్సు నిర్వహించి అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తుందని మరియు రైతులకు అనేక రకాల సబ్సిడీలు మరియు మద్దతు అందిస్తుందని వారు తెలిపారు. తెలంగాణలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడానికి, పంట మార్పిడి అవసరంతో, వంటనూనెలకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయించిందని ఉద్యాన వన శాఖ అధికారులు తెలిపారు. జగిత్యాల జిల్లాలో బుగ్గారం మండలంలో సెప్టెంబర్ 4న ఆయిల్ పామ్ ప్యాక్టరీ కి భూమి పూజ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సదస్సు లో పాల్గొన్న రైతులను మున్నూరుకాపు రైతు సంఘం అధ్యక్షుడు న్యాయవాది జాజాల రమేష్ చేతుల మీదగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ అన్వేష్, అధికారులు మండల ఫీల్డ్ ఆఫీసర్ రమణ, శ్రీయ, రైతులు జంగిలి తిరుపతి, సంపేట నర్సయ్య, వేముల మల్లేశం, బోనగని గంగాధర్, జాజాల రాయనర్సు, చిన్నన్న ధావన్ పెల్లి ఉషన్న, సాయన్న, బంబన్న, రాజయ్య, బక్కయ్య, లక్ష్మిరాజం,రైతులు నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ధర్మపురి, జూన్ 22, :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను ఆదివారం ధర్మపురి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగన బట్ల దినేష్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగన భట్ల దినేష్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా ధర్మపురి మండల 1వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఈ రోజు షేక్ ఆర్షియా బేగం ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని దినేష్ వివరించారు. అనంతరం ఎస్సి. ఎస్టీ. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి లబ్దిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంగన భట్ల దినేష్ తో పాటు మైనారిటీ అధ్యక్షులు రఫియుద్దిన్, ఎస్సి సెల్ అధ్యక్షులు పోషన్న, సమీర్ లు కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ చేసి ఇంటి నిర్మాణం ప్రారంభించారు.

## ఓదెల ప్రెస్ క్లబ్ అధ్యక్షుని ఎన్నిక




**(హైదరాబాద్) బ్యూరో:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఫణి. సుదర్శన్ ఎన్నికయ్యారు. మూడు సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఓదెల ప్రెస్ క్లబ్ కు తొలి అధ్యక్షునిగా ఎన్నికైన ఇరుకుల్ల వీరేశం మరియు క్లబ్ గౌరవాధ్యక్షులు శ్రీరాముల కొమరయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నూతన అధ్యక్షునిగా ఫణి సుదర్శన్ ను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతానని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ప్రజల పక్షాన నిలబడి ఫోర్త్ ఎస్టేట్ గా పేరుగాంచిన మీడియా విలువలను కాపాడడానికి జర్నలిస్టులు అందరూ కృషి చేయాలని అన్నారు. పూర్తి కార్యవర్గాన్ని త్వరలో ప్రకటిస్తామని, తన ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు శంకరయ్య, వంగ మహేష్, మహమ్మద్ షబ్బీర్, బండారి వినోద్, రాచర్ల తిరుపతి, తోకల మహేందర్, నల్లగోని వెంకటేష్, బండారి రాజ్ కుమార్, మారం తిరుపతిరెడ్డి, అంబాల కుమార్, తాళ్లపల్లి రాజేందర్ కుమార్, రాపోలు రాజు, ఖ్యాతం రమేష్, సల్పాల ప్రశాంత్, తోటపల్లి మహేష్, ఉప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

### - ప్రశ్నిస్తే కేసులా? వీళ్లు పోలీసులా? కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలా?

### - బి ఆర్ ఎస్ నియోజకవర్గ నాయకురాలు దాసరి ఉష

**(హైదరాబాద్) బ్యూరో:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకురాలు దాసరి ఉష ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకు కేవలం బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల పైననే పోలీసులు ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. గతంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులను వదిలేసి ఇప్పుడు రేవంత్ దిష్టిబొమ్మను దగ్ధం చేసినందుకు బిఆర్ఎస్ నాయకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అధికార పక్ష నాయకుల ఒత్తిళ్లకు పోలీసులు తలొగ్గి పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తూ కేవలం బి ఆర్ ఎస్ పార్టీని టార్గెట్ చేసి అక్రమ కేసులు బనాయించడాన్ని ఏ పాలన అంటారు? అని ప్రశ్నించారు. ఇలాంటి కేసులకు భయపడేది లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమరపరచడంలో అధికార పార్టీని అడుగడుగునా నిలదీస్తామని, ప్రకటించిన హామీలను అమలు చేయడం చేతగాక కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి చవక బారు రాజకీయాలు చేస్తున్నదని, అన్ని విషయాలను గమనిస్తున్న ప్రజలు త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి సరైన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భరణి నక్షత్రం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు





**ధర్మపురి, జూన్ 22, :** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయంలో భరణి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనుభంద దేవాలయం అయిన శ్రీ యమధర్మరాజు వారి ఆలయంలో శ్రీ యమధర్మరాజు వారికి పురుషసూక్తం, శ్రీ లక్ష్మీ సూక్తం, మన్య సూక్తంతో అభిషేకం ఆయుష్యహోమం తో ప్రత్యేక పూజలు హారతి మంత్రపుష్పం కార్యక్రమములు నిర్వహించడం జరిగిందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమములో దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, వేద పండితులు బొజ్జా రమేష్ శర్మ, సూపరింటెండెంట్ కిరణ్, ధర్మకర్తల మండలి సభ్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నేరెళ్ల వంశీకృష్ణ, ప్రదీప్ కుమార్, వొద్దిపర్తి కళ్యాణ్ కుమార్, అభిషేకం పురోహితులు బొజ్జ సంపత్ కుమార్, సిబ్బంది అర్చకులు మరియు అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్టేషన్ మాస్టర్ మహేష్ కుటుంబానికి అండగా ఉంటాం..

**- సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు**



**జమ్మికుంట జూన్ 22 :** ఉప్పల్ రైల్వే స్టేషన్‌లో ప్రమాదవశాత్తు మరణించిన జమ్మికుంట స్టేషన్ మాస్టర్ జనగాం మహేష్ ఎస్ సి ఆర్ ఎం యు 100 రూపాయలు సభ్యత్వం కలిగి ఉన్నారు, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం. ఎస్సీఆర్ఎంయు జనరల్ సెక్రటరీ కామ్రేడ్ సి. హెచ్. శంకర్ రావు ఆదేశాల మేరకు, జమ్మికుంట బ్రాంచ్ నాయకులు, ఘటనా స్థలానికి చేరుకుని, బాధిత కుటుంబానికి రూ. 2 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి, అందులో భాగంగా ఈరోజు. రూ.50 వేలు అందిచడం జరిగింది. మరియు అంత్యక్రియల నిమిత్తం సీసీఎస్ యాజమాన్యం రూ. 10 వేలు అందజేశారు. సికింద్రాబాద్ డివిజనల్ సెక్రటరీ కామ్రేడ్ పిల్లలమర్రి రవీందర్ మహేష్ కుటుంబానికి మజ్దూర్ యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బ్రాంచ్ కార్యదర్శి బచ్చలి శ్రీనివాస్ బ్రాంచ్ చైర్మన్ ఉప్పుల రాజయ్య , బ్రాంచ్ ట్రెజరర్ ఎ.సాంబరాజు అసిస్టెంట్ సెక్రటరీ బి మొండయ్య ఎం.రవికుమార్ బ్రాంచి. వైస్ చైర్మన్లు జి. స్వప్న జి రాజేష్ ఈ. రమేష్. బ్రాంచ్ కన్వీనర్. పి.కుమారస్వామి కో కన్వీనర్ .ప్రవీణ్ అశోక్ జగన్ రాజుకుమార్ పి రాజేందర్ తదితరులు పాల్గొనడం పాల్గొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ విహారయాత్ర





**రామగిరి, జూన్ 22:-** మంథని జూనియర్ కళాశాల గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు విహారయాత్ర ఆదివారం వైభవంగా జరుపుకున్నారు. స్థానిక గ్రౌండ్ నుంచి ప్రత్యేక వాహనంలో సభ్యులు విహారయాత్రకు తరలి వెళ్లారు. తొలుత కమాన్‌పూర్ ఆదివరహ స్వామి స్వామిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి సమీపంలోని ధర్మాబాద్ లోని పురాతన ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం దేవుని పల్లెలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఫారెస్ట్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. డిజె సౌండ్స్ తో ఆడి పాడి ఎంజాయ్ చేశారు. సామూహిక భోజనాలు చేశారు. ఆత్మీయ సమ్మేళన నిర్వహణపై అభిప్రాయాలు తెలియజేశారు. వాకర్స్ అసోసియేషన్ లో మరింత బలోపేతం చేసి భవిష్యత్తులో ఇలాంటి ఉత్తేజ నిచ్చే సామూహిక కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్, చంద్రుపట్ల సుధాకర్ రెడ్డి, ఎక్కేటి అనంతరెడ్డి, కొమురోజు శ్రీనివాస్, వీకే రవి, పోతరాజు సమ్మయ్య, అంకరి ప్రకాష్,తగరం రాజు, రావుల తిరుమల్, వేల్పుల గట్టయ్య, గంధం అజిబాబు, నూకల శంకర్, జంజర్ల శంకర్, చిట్టిమెల్ల సంతోష్, విష్ణుభక్తుల రఘు, కమ్మగొని రవి, పొన్నం చంద్రయ్య, రాజిరెడ్డి హరీష్, బండి శ్రీనివాస్, బోయిని నారాయణ, వాసు లు పాల్గొన్నారు.

# సంక్షేమ సారథి తొలి సిఎం కేసీఆర్

- కేసీఆర్ పాలనే తెలంగాణ కు శ్రీరామరక్ష
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తాచాటాలి
- బిఆర్ఎస్ సైనికులు ఓట్లు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ శ్రేణులను హామీలు నేరవేర్చాలని నిలదియాలి
- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



**గోదావరిఖని ప్రతినిధి :** సంక్షేమ సారథి తొలి సిఎం కేసీఆర్ వారి పాలనే తెలంగాణ కు శ్రీరామరక్షని స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తాచాటాలి. గెలుపే లక్ష్యంగా పనిచేయాలి. బిఆర్ఎస్ సైనికులు ఓట్లు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ శ్రేణులను హామిలు నేరవేర్చాలని నిలదియాలని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. పాలకుర్తి మండల పరిధి ఎల్కలపల్లి ఎంపిటిసి పరిధిలో తెలంగాణకు కెసిఆర్ పాలన శ్రీరామరక్ష కార్యక్రమంతో పాటు బిఆర్ఎస్ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు రాష్ట్ర ప్రజలను ఆగం పట్టిస్తూ అబద్దపు పాలన కొనసాగిస్తు న్నదని మండిపడ్డారు. స్థానిక సంస్థల సమరంలో ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు గులాబీ సైనికులు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడం పక్కన పెట్టి రాష్ట్రాన్ని మళ్లీ ఆగం పట్టిస్తుందని విమర్శించారు. ఇప్పటి దాకా ఆరు గ్యారంటీలను అమలు చేయలేక రోజుకో నాటకం ఆడుతున్నదని విమ ర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రైతుభరోసాతో ప్రజలను మాయ చేస్తున్నదన్నారు. వచ్చే స్థానిక సమరంలో ప్రజలు కాంగ్రెస్కు తగిన బుద్ధి చెప్పేం దుకు వేచి చూస్తున్నారని, రాబోయేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.కెసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని చెప్పారు.తెలంగాణ రాష్ట్రం కోసం 14 ఎళ్లు పోరాటం సాగించి తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా స్వరాష్టాన్ని సాధించి కారణ జన్ములు కేసీఆర్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని మహా సంకల్పంతో కాలేశ్వరం ప్రాజెక్టు ఎంతో అద్భుతంగా నిర్మాణం చేశారన్నారు. కెసిఆర్ పాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించి ప్రజల ముఖాల్లో ఆనందం నింపారని గుర్తుచేశారు. రైతులను రాజుల చేయాలని సంకల్పంతో రైతులకు ఉచితంగా రైతుబంధు సకాలంలో ఎరువులు పంపిణీ చేసి రైతుల కళ్లలో ఆనందం నింపారని, 18 నెలల కాంగ్రెస్ పాలనలో రైతులను అరిగొస పెడుతున్నరన్నారు. కెసిఆర్ కేటీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని ప్రజా సంక్షేమాన్ని మరిచారని అన్నారు రైతులకు కెసిఆర్ పాలనలో సకాలంలో పెట్టుబడి సహాయం రైతు బంధు అందించే వారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ ముందు రైతుబంధు వేస్తున్నారని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపించాలని కార్యకర్తలు నాయకులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి, ఇంజపురి నవీన్ రాగం శ్రీనివాస్ పల్లే శ్రీనివాస్, పసూల భాస్కర్ శ్రీనివాస్, నర్సింగ్, రాంకోటి రెడ్డి బండారి ప్రసాద్ మేకల శ్రీనివాస్ బండారి భూమయ్య నారాయణదాసు మారుతి నీరటి శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ తదితరులు పాల్గొన్నారు.

# అవసరార్థులకు అండగా నిలవాలి

- లయన్స్ సేవా తరుణి అధ్యక్షురాలుగా శ్రీదేవి రెడ్డి బాధ్యత స్వీకరణ



**తొర్రూరు, :** సమాజంలో అవసరార్థులకు లయన్స్ క్లబ్ లు అండగా నిలిచి సామాజిక కార్యక్రమాల నిర్వహణతో అందరి ఆదరణ పొందుతుందని లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వరరావు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. 2025-2026 సంవత్సరానికి సేవా తరుణి నూతన అధ్యక్షురాలిగా తుమ్మూరు శ్రీదేవి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కూన పద్మావతి, కోశాధికారి వేముల మంజుల తో పాటు కార్యవర్గ ప్రతినిధులచే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న తరుణంలో తొర్రూరులో సేవా తరుణి క్లబ్ పేరున అతివలంత కలిసి ఉత్తమ సేవలు అందిస్తూ ఎన్నో రకాల సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీ యమన్నారు. నిరుపేదలకు సేవ చేయాలన్న ప్రధాన సంకల్పంతో సేవా తరుణి ప్రతి ఏటా నిర్వహిస్తున్న కార్యక్రమాలు జిల్లాలోనే అనేక క్లబ్ లకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు.ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్,జిల్లా గవర్నర్ నిర్దేశించిన కార్యక్రమాలను ఈ ఏడాది నూతన కార్యవర్గం సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు.నూతన అధ్యక్షురాలు శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ సేవా తరుణి పూర్వ కార్యవర్గాలు నిర్వహించిన కార్యక్రమాల పరంపరను కొనసాగిస్తూ మరింత సేవలను విస్తృత పరుస్తామని చెప్పారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి కనీస విద్యా అవసరాలను తీర్చే దిశగా కార్యచరణ రూపొందించుకొని జిల్లా, లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు, పూర్వ గవర్నర్లు, క్లబ్ పూర్వ బాధ్యులు, సభ్యుల సహకారంతో కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.క్లబ్ పక్షాన శాశ్వత ప్రాజెక్టు నిర్మాణం,నిర్వహణ ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు.క్లబ్ ద్వారా చేపట్టే సేవా కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు.క్లబ్ తక్షణ పూర్వ అధ్యక్షురాలు మాధవపెద్ది వాణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్.సుధాకర్ రెడ్డి, పి. హరికిషన్ రెడ్డి, పూర్వ గవర్నర్లు డాక్టర్ కే. రవీందర్ రెడ్డి, టి. లక్ష్మీ నరసింహారావు, కన్నా పరశురాములు, జిల్లా బాధ్యులు సిహెచ్. రఘునాథరెడ్డి, డాక్టర్ వి. శారద, ఆర్. వెంకన్న, డాక్టర్ పి. కిరణ్ కుమార్, రేవూరి రమణారెడ్డి, డాక్టర్ సురేష్ గారు,చంద్రగిరి ప్రసాద్, అజిత్, రాజమౌళి, రీజియన్ చైర్మన్ డి. సరేష్, రాజేశ్వరి, ఉషా మార్త, పెద్ది రేవతి, సంయుక్త,జోన్ చైర్మన్లు ఆర్. శ్రీదేవి, వి. దీప, క్లబ్ ప్రతినిధులు డాక్టర్ ఎస్. నాగవాణి, పి. రజిత, వి. శైలజ, ఏ.రాధిక, ఎం.మణి, రేణుకా దేవి,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్స్ ఉదయాస్తమాన సేవలు ప్రశంసనీయం

**- గోల్డెన్ స్టార్ వి ఎన్.మాశెట్టి ఉపేందర్**



**తొర్రూరు, :** వాసవి క్లబ్స్ ఉదయాస్తమాన సేవలు ప్రశంసనీయం అని గోల్డెన్ స్టార్ అడ్మినీ స్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ మాశెట్టి ఉపేందర్, బెస్ట్ ఆఫ్ హానర్ అయిత ప్రసాద్ లు అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆదేశం మేరకు ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ వాసవి సరస్వతి క్లబ్ వాసవి అన్నపూర్ణ సిల్వర్ స్టార్ క్లబ్ వాసవి కపుల్స్ క్లబ్ వాసవి చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు ఉచిత షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్ష శిబిరం, వీది వ్యాపారులకు గొడుగుల పంపిణీ, స్థానిక యతిరాజ రావు మెమోరియల్ పార్కులో పోలేపల్లి గ్రామంలో బీరప్ప నగర్ లో సిమెంట్ బెంచీ ల వితరణ పార్కులో వేయి లీటర్ల వాటర్ ట్యాంక్ బహుకరణ తో పాటు 8 మంది వీర జవానులకు ముగ్గురు రైతులకు ఘనంగా పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ముందుగా వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో సమావేశము లో అమరులైన సైనికులకు ఇటీవల పాల్గంలో మృతి చెందిన పౌరులకు ప్రపంచ శాంతిని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పేదవారికి సేవ చేయడం లో వాసవి క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలలో మన్ననలు పొందుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ బాధ్యులు ప్రొద్దుటూరు గౌరీ శంకర్ గోపారపు రామ ఉపేందర్ ఆర్సీలు మచ్చా సోమయ్య బిజ్జల అనిల్ కుమార్ సామరామూర్తి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్ చిదురాల రవి, లతో పాటు అశోక్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులు చిదరాల నవీన్ కుమార్ ఇమ్మడి రాంబాబు గోపరపు నిరంజన్ అధ్యక్షురాలు చిదురాల గీత ప్రధాన కార్యదర్శి ఇమ్మడి గీత రాణి, ఇతర క్లబ్లో బాధ్యులు జయప్రకాష్ గుమ్మడవెల్లి శ్రవణ్ కుమార్. ఇల్లందుల శ్రీనివాస్. గందె వెంకటేష్ నిఖిల్ అఖిల్ పాల్గొనగా జవాన్లు సైనికులు కొండ్రెడ్డి దేవేందర్ రెడ్డి అంగడాల శ్రీనివాస్ ఉడారి యాకయ్య, ధరావత్ భాస్కర్ నాయక్ బర్మావత్ శ్రీను, ఏ . శ్రీనివాస్ కొండాపురం సైదులు ఆంగోత్ సోమన్న లు రైతులు తీసి అంజయ్య కాంతల సంపత్ రెడ్డి, గూగులోతు రమేష్ లకు ఆత్మీయ సత్కారం చేశారు.





## ఘనంగా ఏ ఐ ఎఫ్ బి 86వ ఆవిర్భావ వేడుకలు




**పెద్దపల్లి ప్రతినిధి :** ఆల్ అండియా పార్వర్డ్ బ్లాక్ 86వ ఆవిర్భావ వేడుకలు పెద్దపల్లిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఏ ఐ ఎఫ్ బి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి బొంకూరి సురేందర్ సన్నీ మాట్లాడుతూ కులమత రహిత సమాజ నిర్మాణం, అంతరాలు లేని దృఢమైన నూతన భారతావని నిర్మాణమేలక్ష్యంగానేతాజీ సుభాష్‌చంద్రబోస్ ఆలోచనలో పార్టీ ఆవిర్భవించందని అన్నారు. నిత్యం దేశంలోని అన్నివర్గాల ప్రజల హక్కుల కోసం పోరాటాలను నిర్మిస్తూ పోరాడుతున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి నాయకత్వంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలలో అభ్యర్థులను పోటీలో నిలుపుతుందని ప్రకటించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకురాలు పులిపాక అనూష, కళ్లేపల్లి రవి, కందుల మౌనిక ప్రశాంత్, బొంకూరి నవీన్, సింగారపు భవాని, పల్లె రాజేందర్, భూమయ్య, వినయ్, శ్యాం, జోగు అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జానపద కళా పురస్కార్ అవార్డు అందుకున్న పలిగిరి రాజేందర్



**ధర్మపురి, జూన్ 22,** : రాష్ట్ర జానపద కళా పురస్కార్ అవార్డు ను ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామ నివాసి అయిన పలిగిరి రాజేందర్ ఆదివారం అందుకున్నారు. పెద్దపెల్లి జిల్లా బసంత్ నగర్ లో స్థాపించిన ఆలయ ఫౌండేషన్ వారు అందించిన జానపద కళా పురస్కార్ అవార్డు ను శనివారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలిగిరి రాజేందర్ అందుకున్నారు. నేరెల్ల గ్రామానికి చెందిన రాజేందర్ గత 25 సంవత్సరాలుగా కళారంగంలో రాణిస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వేలాది ప్రదర్శనలు ఇస్తూ, ప్రజలలో సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పిస్తూ, కళామతల్లి సేవలో అంచెలంచెలుగా ఎదుగు తున్నందుకు గాను ఈ అవార్డును అందజేస్తున్నట్లుగా ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరికిపండ్ల నరహరి, ఐఏఎస్ తెలియజేశారు. గతంలో ఎన్నో అవార్డులను రివార్డులను అందుకున్న రాజేందర్ ఈ సందర్భంగా ఈ అవార్డు నాకెంతో ప్రోత్సాహం మరియు ఉత్తేజాన్ని నింపిందని ఇదే స్ఫూర్తితో కళారంగంలో మరింత ముందుకు వెళ్తానని ఆనందాన్ని వెలిబుచ్చారు. ఈ అవార్డును పెద్దపెల్లి మాజీ పార్లమెంటు సభ్యులు వెంకటేష్ నేత చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీజడ్పీటీసీ సభ్యురాలు కందుల సంధ్యారాణి, వకుళాభరణం కృష్ణ మోహన్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మృతునికి సదాశయ, కార్మిక ప్రతినిధుల నివాళి



**యైటింక్లయిన్ కాలనీ. :** ఇటీవలే మరణించిన కాలనీ వాసి గోసిక రోహిత్ నేత్రాలను, మృతుని కుటుంబసభ్యులు సదాశయ ఫౌండేషన్ వారికి దానం చేశారు. ఆదివారం ఫౌండేషన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మృతుని నివాసం వద్ద ఏర్పాటు చేసిన రోహిత్ సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణ రెడ్డి, సదాశయ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు నూక రమేష్ లు అవయవ, శరీర, నేత్ర దానాలపై మృతుని కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా, మృతుని తల్లిదండ్రులు గోసిక అశోక్, శోభారాణి మృతుని నేత్రాలను దానంచేసేందుకు ముందుకువచ్చారు. కాగా వారికి పౌడేషన్ ప్రతినిధులు జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి నారాయణ, మహమ్మద్ ఇస్మాయిల్, దావు రమేష్, వీరస్వామి, పాల్గొని మృతునికి నివాళి అర్పించి, ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు అనంత రాములు, వెల్ది కవిత, నూతి సురేష్ కుమార్, బంధువులు గోషిక మల్లేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**ముత్తారం.జూన్.22.:** ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దుబాసి దేవేంద్ర-శ్రీనివాస్ తల్లి మల్లేసవ్వ ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని ఆదివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడిన మార్త లక్ష్మి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు తగరం శంకర్ లాల్, వేగోలపు శంకర్ గౌడ్,నూనె కుమార్, నాంసాని సమ్మయ్య,పోతిపెద్ది రమణారెడ్డి,మద్దెల దేవాకర్,చిగురు విద్యాసాగర్,నిమ్మతి రమేష్,తాండ్ర మధుకర్, తదితరులు పాల్గొన్నారు.



# కాపాడింది ఎంత..? ఉన్నది ఇంకెంత...?

◆ కబ్జా అయ్యింది 6 వందల ఎకరాలు ◆ భూ పంపిణీ, మాట ఎన్నికల ముందు ◆ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మారం, జూన్, 22 ):** భూ అక్రమ దారులనుండి కాపాడింది ఎంత ఉన్నది ఇంకెంత, భూమి లేని పేదలకు పంపిణీ చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కోరుతున్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పలు గ్రామాల్లో భూమి లేనివారికి భూ పంపిణీ చేయుటకు ధర్మపురి నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట కోసం గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భూములను సర్వే చేసి కబ్జా దారుల నుండి ఉన్నంత భూమి కాపాడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సర్వే నిర్వహించిన అధికారులు అక్రమంగా భూ కబ్జా చేసినవారికి 2025 మార్చి 7 న హెచ్చరిక నోటీసులు జారీ చేసి కొంత భూమి స్వాధీనం చేసుకున్నారని తెలుస్తుంది, కానీ అక్రమ దారుల నుండి కాపాడింది ఎంత భూమి ఉన్నది ఇంకెంత మిగతావారి గురించి ఊసే లేదు అంటున్నారు. నర్సింగాపూర్ గ్రామంలో అన్యాక్రాంతం (కబ్జా) అయిన భూమి సుమారు 6 వందల ఎకరాలు ఉన్నప్పటికీ నేటికి కబ్జా దారులను అధికారులు ఆపలేకపోతున్నారు.? తు.. తూ.. మంత్రంగా సర్వే నిర్వహించడమే కాకుండా కొందరు పదుల ఎకరాల భూమి కబ్జా చేసిన వారి నుండి అధికారులు భూమి స్వాధీనం చేసుకోలేకపోతున్నారని గ్రామస్తులు స్వయంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా గ్రామ సభలో ప్రజల సమక్షంలో కబ్జా చేసిన వారిని వదిలిపెట్టేది లేదు అన్నారు. ఐతే అధికారులు భూమి ని



కుక్కలు చింపిన ఇస్తారు ఆకుల చేస్తున్నారని గ్రామస్తులు తెలుపుతున్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక దృష్టితో భూమి అన్యాక్రాంతం కాకుండా అధికారులను ప్రత్యేకంగా ఆదేశించి గ్రామస్తులకు భూ పంపిణీ చేయాలని కోరుతున్నారు.

# బెదిరింపు కేసుకు,కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు

◆ బెదిరింపులు, వసూళ్ళు, ఇదే కౌశిక్ రెడ్డి రాజకీయం.. ◆ దమ్మక్కపేటలో పైప్ లైన్ పనులకు శ్రీకారం.

◆ హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి మా లక్ష్యం..

**హుజూరాబాద్ జూన్ 22 :** హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్దే తమ ప్రధాన లక్ష్యమని,ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కారం చూపిస్తున్నామని, భవిష్యత్‌లో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణ పరిధిలోని దమ్మక్కపేటలో 20లక్షలతో చేపట్టిన పైప్ లైన్ పనులను ప్రారంభం చేశారు.అనంతరం ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబానికి తొత్తులుగా మారిన వ్యక్తులు ఎవరు తప్పు చేసిన అది ఒప్పు అన్నట్టుగా కేటీఆర్,హరీష్ రావు మాట్లాడడం సిగ్గుచేటని,అసలు కేసు ఎందుకు అయ్యిందో బీఆర్ఎస్ నాయకులు గమనించాలని అన్నారు.ఒక గ్రానైట్ వ్యాపారిని బెదిరించి 50 లక్షల రూపాయలు ఇస్తావా, చస్తావా అని బెదిరిస్తే వ్యాపారి భార్య సుబేదారి పోలీసు స్టేషన్ లో కేసు పెడితే పోలీసులు కేసు నమోదు చేశారనీ,ఏదో ఉద్యమం చేసి రిలీజ్ అయిన వ్యక్తిలాగా సోషల్ మీడియాలో కౌశిక్ రెడ్డి బిల్డప్ ఇవ్వడం చూస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని, ఎలాంటి తప్పు చేయకపోతే ముందస్తు బెయిల్ కు ఎందుకు వెళ్లాడనీ?ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి చిల్లర వీధిరౌడీలాగా, రాజకీయ జోకర్ లాగా ప్రవర్తించడం సిగ్గుచేటని అన్నారు. మహిళ ఫిర్యాదు చేస్తే ఆ కేసు మీకు ఫాల్తు కేసులాగా కనపడుతుందా అని కేటీఆర్,హరీష్ రావు ను ప్రశ్నించారు.ఇదే కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు 25 లక్షలు ఇచ్చాను అని వ్యాపారి చెప్పింది నిజం కాదా అని నియోజకవర్గంలో అనేక మందిని



ఇబ్బందులకు గురి చేసింది కౌశిక్ రెడ్డి,స్వయంగా బాధితులే ప్రెస్ మీట్ పెట్టి చెప్పారనీ, ఇంకోసారి కౌశిక్ రెడ్డి స్థాయికి మించిన మాటలు మాట్లాడితే గ్రామాల్లో తిరగనియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

◆ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నేతలు

**జమ్మికుంట జూన్ 22 :** కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఉద్యమకారులకు పేర్కొన్న హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కోరారు. ఆదివారం స్థానిక జమ్మికుంట పట్టణ ప్రెస్ క్లబ్ లో ఫోరం నేతలు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కడి సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉద్యమకారుల హామీల అమలు సాధనకు ప్రెస్ మీట్ నిర్వహించినట్టు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను మాత్రమే గుర్తు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ఒక కమిటీని వేయాలని సూచించారు. తద్వారా భావితరాలకు ఉద్యమకారుల గురించి తెలిసే అవకాశం ఉంటుందని వెల్లడించారు. సంక్షేమ కార్యక్రమాలలో ఉద్యమకారులకు 20 శాతం వాటా ఇవ్వాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అవకాశాలు ఇవ్వాలని అన్ని పార్టీలను అడిగారు.

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ..** సెప్టెంబర్ 17 లోపు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరు బాటలో నడిచిన ఉద్యమకారులను మరువద్దని విన్నవించారు. 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ ఉద్యమకారులకు ఇవ్వాలన్నారు. తాము కోరుతున్నవి ఆర్థికేతర అంశాలు మాత్రమేనని స్పష్టం చేశారు. ఉద్యమకారుల పక్షాన వారి సంక్షేమం కోసం ఉద్యమకారుల ఫోరం కొట్లాడుతుందని వెల్లడించారు. ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, జార?ండ్ తరహాలో పింఛన్లు ఇవ్వాలనిచెప్పారు. ఉద్యమకారులను




గుర్తించేందుకు తొలుత ఓ కమిటీని వేయాలన్నారు.

**వాసాల రామస్వామి మాట్లాడుతూ..** కాంగ్రెస్ సర్కారు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. 1969 తర్వాత మలిదశ ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర కీలకమైనదని వెల్లడించారు.

**ఆకుల రాజేందర్ మాట్లాడుతూ..** ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పింఛన్లు .. మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలు మాత్రమే అని, వాటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నట్టుగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఆకుల రాజేందర్, వాసాల రామస్వామి, మండల టౌన్ అధ్యక్షులు పొట్టాల మల్లేష్, నారపల్లి అంజన్న, కారింగుల రాజేందర్, బిజిగిరి శ్రీకాంత్, రామిడి సూర్య, ఇటుకల గణేష్, పచ్చిమట్ల భాను, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

◆ చిల్డ్రన్ సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ కౌన్సిలర్ కడారి లత..

**ఎండపల్లి, జూన్ 22:** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం శానబండ గ్రామపంచాయతీ చర్చిలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ కౌన్సిలర్ కడారి లత ఆధ్వర్యంలో బాల్య వివాహాల పైన అవగాహన కార్యక్రమం ఆదివారం ఏర్పాటు చేశారు. బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి, 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం చేయడం చట్టరీత్యా నేరం . బాల్య వివాహం చేసినట్లయితే వారిపైన బాల్యవివాహ నిరోధక చట్టం-2006 ప్రకారం 2సంవత్సరాల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా ఉంటుందని, అలాగే వారికి మానసిక, శారీరక సమస్యలు ఉంటాయని ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహాలు కల్యాణ,



లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు ఎక్కడైనా జరిగినట్లయితే లేదా బాల కార్మికులు మరియు బాలలపై లైంగిక వేధింపులు,అక్రమ రవాణా గురి అవుతున్న పిల్లలను చూసినప్పుడు 0 నుండి 18 సంవత్సరాల లోపు బాలబాలికలకి ఏదైనా సమస్య ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత ఫోన్ నెంబర్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ కాల్వ రాజేందర్, సెర్చ్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు వాళ్ల రామిరెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గాదం భాస్కర్, గాదం శంకరయ్య, కడారి రాజ్ కుమార్, శేఖర్, రవీందర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువ ఆటగాడికి స్థానం కోసమే కోహ్లీ రిటైర్మెంట్!!

దిగ్గజ క్రికెటర్లు విరాట కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడం వెనకాల చాలా పెద్ద కథే నడిచిందని తాజాగా కొన్ని కథనాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా కోహ్లీ సడెన్ రిటైర్మెంట్ నిర్ణయం వెనకాల ఒక ఉద్దేశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే సీనియర్ ఆటగాళ్లు రిటైర్మెంట్ కు దగ్గర పడిన స్థితిలో జట్టు సంధి కాలంలో కెప్టెన్ గా ఉండాలని కోహ్లీ భావించాడని తెలుస్తోంది. అందుకే ఇంగ్లాండ్ పర్యటనకు తనను సారథిగా ఎంపిక చేయాలని బోర్డును కోరాడని సమాచారం. అయితే ఈ నిర్ణయాన్ని బోర్డు సున్నితంగా తిరస్కరించి, యువ ఆటగాడికి ఇవ్వనున్నామని చెప్పడంతో కోహ్లీ ఇలా సడెన్ గా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు గత రెండేళ్లుగా ఫామ్ లేమితో సతమతమవుతున్న కోహ్లీ.. తన వీడ్కోలు సిరీస్ లాగా ఇంగ్లాండ్ సిరీస్ ఆడాలని, అందులో సత్తా చాటి, తనకెంతో ఇష్టమైన రెడ్ బాల్ ఫార్మాట్ కు టాటా చెప్పాలని భావించినట్లు తెలుస్తోంది. బీసీసీఐ నిర్ణయంతో అసంతృప్తికి లోనయిన కోహ్లీ.. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రితో పంచుకున్నాడని సమచారం. అలాగే తన డియరెస్ట్ ఫ్రెండ్ తోపాటు బోర్డులోనే చాలా ఇన్ఫ్లుయెన్స్ ఉన్న రాజీవ్ శుక్లాతో పలు దఫాలుగా ఈ నిర్ణయంపై చర్చలు జరిగాయని తెలుస్తోంది. అయితే ఇవేమీ కోహ్లీ రిటైర్మెంట్ నిర్ణయాన్ని మార్చలేక పోయాయని, దీంతో ఆటకు అల్విదా పలికినట్లు సమాచారం. అలాగే నిర్ణయాన్ని ప్రకటించేముందు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తోనూ రెండుసార్లు మాట్లాడాడని, ఐపీఎల్ కు స్మాల్ బ్రేక్ రావడంతో, ఈ చర్చలు ముమ్మరంగా సాగినట్లు తెలుస్తోంది.గతంలో



ఉన్నట్లుగా డ్రెస్సింగ్ రూం.. ప్రస్తుతం లేదని, తనకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వడం లేదని కోహ్లీ కంప్లయింట్ చేసినట్లు తెలుస్తోంది. అలాగే మునుపటిలాగా సీనియర్లకు ఉన్న సౌకర్యాలు కరువైనట్లు తెలుస్తోంది. ఈ విషయమై బోర్డు పెద్దలతో మాట్లాడినా పెద్దగా ఫలితం లేదని సమాచారం. నిజానికి ఇంగ్లాండ్ టూర్ తర్వాత రోహిత్, కోహ్లీ రెడ్ బాల్ కు దూరమవ్వాలని భావించారని, అయితే పరిస్థితులు అనుకూలించక అంతకుముందు గానే అల్విదా చెప్పినట్లు తెలుస్తోంది. ఇక రెడ్ బాల్ క్రికెట్లో పది వేల పరుగులను సాధించాలని కోహ్లీ ఎన్నోసార్లు చెప్పాడు. అయితే ఆ కోరిక తీరకుండానే తను టెస్టు ఫార్మాట్ కు వీడ్కోలు పలికాడు. అలాగే కేవలం వన్డేలకే పరిమితమవడంతో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ నెలకొల్పిన అంతర్ జాతీయ వంద సెంచరీల రికార్డును కూడా విరాట్ కోహ్లీ చేరే అవకాశం లేదని తెలుస్తోంది.

# స్పోర్ట్స్




## 10వ తరగతి పరీక్షల్లో ఫెయిలైన వైభవ్ సూర్యవంశీ?

యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి వార్తల్లోకెక్కాడు. ఇటీవల వైభవ్ ఐపీఎల్లో అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డ్ కొట్టాడు. ఆ తర్వాత కెరీర్?లో ఆడిన మూడో మ్యాచ్లోనే విధ్వంసం సృష్టించాడు. కేవలం 35 బంతుల్లోనే సెంచరీ బాది యావత్ క్రికెట్ ప్రపంచం దృష్టిని తన వైపునకు తిప్పుకున్నాడు. ఇవన్నీ అటుంచితే తాజాగా మరోసారి వైభవ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాడు. అతడు 10వ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయ్యాడంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్?ఈ) ఇటీవల 10వ తరగతి పరీక్ష ఫలితాలు వెల్లడించింది. ఈ ఫలితాల్లో ఐపీఎల్ సంచలనం వైభవ్ ఫెయిల్ అయ్యాడంటూ సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. అతడి పరీక్షా పేపర్లను బీసీసీఐ డీఆర్ఎస్ పద్ధతిలో రివ్యూ చేయాలంటూ ఓ పోస్ట్ వైరల్ అవుతోంది. అయితే అది 'సెటైరికల్ పోస్ట్'. వైభవ్ 10వ తరగతి ఫెయిల్ అయ్యాడంటూ వస్తున్న వార్తల్లో ఏ మాత్రం నిజం లేదు.'ఫెయిల్ అయ్యాడనే దాంట్లో నిజం లేదు. మరి పాసయ్యాడా?' అంటూ ఫ్యాన్స్ గూగుల్?లో తెగ వెతికేస్తున్నారు. అయితే వైభవ్ పాస్ కూడా కాలేదు. అదేంటి అనుకుంటున్నారా? అసలు పరీక్ష రాస్తేనే కదా, ఫెయిల్ లేదా పాస్ అయ్యేది. వాస్తవానికి వైభవ్ ఈ ఏడాది ఎలాంటి %జదీూజు 1ౌష్ట్ర% పరీక్షలు రాయలేదు. సోషల్ మీడియా పోస్టులన్నీ ఉత్తుత్తి ప్రచారమే!అయితే వైభవ్ ఐపీఎల్? కారణంగానే పది పరీక్షలు రాయలేదని కథనాలు వస్తున్నాయి. అవి కూడా రూమర్సే. ఎందుకంటే వైభవ్ ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన మనోడు 10వ పరీక్షలకు ఇంకో ఏడాది సమయం ఉందన్న మాట!ఇక వైభవ్ క్రికెట్ కెరీర్ విషయానికొస్తే, గతనెల లఖ్?నవూ మ్యాచ్?తో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఈ సీజన్?లో 5 మ్యాచ్?ల్లో వైభవ్ 155 పరుగులు చేశాడు. ఇందులో గుజరాత్?పై 35 బంతుల్లో సెంచరీ బాది, ఐపీఎల్?లో అత్యంత వేగంగా శతరం నమోదు చేసిన భారత బ్యాటర్?గా నిలిచాడు. ఇక గతేడాది జరిగిన మెగా వేలంలో రాజస్థాన్ ఫ్రాంచైజీ అతడిని రూ. 1.10 కోట్లకు దక్కించుకుంది.

## ఫ్రాంచైజీలకు దెబ్బ, టోర్నీకు దూరం కానున్న 8 మంది ఆటగాళ్లు

ఐపీఎల్ 2025 సీజన్ 18 మే 16 నుంచి మళ్లీ ప్రారంభం కానుంది. ఇండియా పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ద పరిస్థితుల నేపథ్యంలో టోర్నీ మే 9వ తేదీన ఆగిపోయింది. యుద్ధం నిలిచిపోవడంతో బీసీసీఐ టోర్నీ రీ షెడ్యూల్ చేసింది. అయితే టోర్నీ ఆలస్యం కావడం వల్ల కొన్ని ఫ్రాంచైజీలు కీలకమైన ఆటగాళ్లను కోల్పోనున్నారు. ఐపీఎల్ 2025 తిరిగి ప్రారంభమౌతున్నా వివిధ ఫ్రాంచైజీల్లో ఆడుతున్న దక్షిణాఫ్రికా ఆటగాళ్లు టోర్నీకు దూరం కానున్నారు. దక్షిణాఫ్రికా నుంచి అత్యధికంగా 20 మంది ఆటగాళ్లు వివిధ ఫ్రాంచైజీల తరపున ఆడుతున్నారు. ఈ 20 మందిలో 8 మంది ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్కు దక్షిణాఫ్రికా జట్టుకు ఎంపికయ్యారు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ కు ముందు కొద్దిగా విశ్రాంతి ఇవ్వాలనే ఆలోచనతో ఈ 8 మంది ఇండియా విడిచి స్వదేశానికి మే 26వ తేదీ నాటికి వచ్చేయాలని దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డ్ ఆదేశించింది. ప్రాధమిక ఒప్పందం ప్రకారం మే 25న ఫైనల్ జరగాల్సి ఉంది. దాంతో మే 26న బయలుదేరిపోవచ్చని అనుకున్నారు. కానీ ఇప్పుడు మ్యాచ్ దాదాపు వారం రోజులు ఆలస్యం కావడంతో 8 మంది కీలక ఆటగాళ్లు దక్షిణాఫ్రికా వెళ్లక తప్పడం లేదు. దాంతో కొన్ని ఫ్రాంచైజీలు కీలకమైన ఆటగాళ్లను కోల్పోనున్నారు. ముంబై ఇండియన్స్ జట్టుకు ఆడుతున్న కార్బిన్ బాష్, సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు తరపున ఎంపికైన వియాన్ ముల్డర్, పంజాబ్ కింగ్స్ లెవెన్ జట్టుకు ఆడుతున్న మార్కో జాన్సెన్, లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు ఆడుతున్న ఐడెన్ మార్క్రమ్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆడుతున్న లుంగి న్గిడి, గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్న కగిసో రబాడ, ముంబై ఇండియన్స్ మరో ఆటగాడు ర్యాన్ రికెల్టన్, ఢిల్లీ కేపిటల్స్ ఆడుతున్న ట్రిస్టన్ స్టబ్స్ ఉన్నారు. అయితే సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లే ఆఫ్లో ఆడకపోవడంతో వియాన్ ముల్డర్ విషయంలో ఎలాంటి సమస్య లేదు. మిగిలిన ఆటగాళ్లనే ఆయా జట్లు కోల్పోవల్సి వస్తుంది.

## రాణించిన రాహుల్.. భారీ ఆధిక్యం దిశగా భారత్ ..!

ఉత్కంఠగా సాగుతున్న హెడింగ్లే టెస్టులో భారత్ పటిష్ట స్థితిలో నిలిచింది. పేసర్ల విజృంభణతో ఇంగ్లండ్ను 465కే ఆలౌట్ చేసిన టీమిండియా.. అనంతరం రెండో ఇన్నింగ్స్లో అదరగొట్టింది. ఓపెనర్ కేఎల్ రాహుల్(47 నాటౌట్), సాయి సుదర్శన్(30)లు రాణించారు. స్టోక్స్ బౌలింగ్లో సుదర్శన్ ఔటైన కాసేపటికే వర్షం మొదలైంది. అప్పటికి సమయం ఆరు కావడంతో అంపైర్లు స్టంప్స్గా ప్రకటించారు. మూడో రోజు ఆటముగిసే సరికి గిల్ సేన 2 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది. ప్రస్తుతానికి భారత్ ఆధిక్యం 96కు చేరింది. భారత పేసర్ల ధాటికి తొలి ఇన్నింగ్స్లో ఇంగ్లండ్ కుప్పకూలింది. జస్ప్రీత్ బుమ్రా(5-83) విజృంభణతో రెండో సెషన్లోనే ఆతిథ్య జట్టు ఇన్నింగ్స్ ముగిసింది. ఓలీ పోప్(106), హ్యారీ బ్రూక్(99)రాణించడంతో భారీ స్కోర్ దిశగా పయనించిన ఇంగ్లండ్ను ప్రసిధ్ కృష్ణ గట్టి దెబ్బకొట్టాడు. ఆ తర్వాత బుమ్రా తన పేస్ పవర్ చూపిస్తూ టెయిలెండర్లను పెవిలియన్ చేర్చాడు. దాంతో స్టోక్స్ సేన తొలి ఇన్నింగ్స్లో 465 పరుగులకే పరిమితమైంది. భారత్కు 5 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది.



## 2025 ఐపీఎల్ మే 17న రీస్టార్ట్

### హంగు, ఆర్భాటాలు లేకుండా నిర్వహణ!!



2025 ఐపీఎల్? మే 17న రీస్టార్ట్ కానుంది. ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న జట్లన్నీ టోర్నీకి రెడీ అవుతున్నాయి. ఆటగాళ్లు ఇప్పటికే తమతమ ఫ్రాంచైజీ క్యాంపుల్లో చేరి ప్రాక్టీస్ మొదలు పెట్టేశారు. మే 17న ఆర్సీబీ- కేకేఆర్ మ్యాచ్?తో టోర్నీ పునః ప్రారంభం కానుంది. అయితే మిగిలిన మ్యాచ్?లను ఎలాంటి హంగు, ఆర్భాటాలు లేకుండా నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుత ఐపీఎల్?లో ప్లేఆఫ్స్? సహా 17 మ్యాచ్?లు మిగిలి ఉన్నాయి. అయితే ఈ మ్యాచ్?లను సింపుల్?గానే నిర్వహించాలని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ బీసీసీకి సూచించాడు. గ్రౌండ్?లో చీర్ లీడర్స్, డీజే హడావుడి లేకుండా టోర్నీ జరపాలని బోర్డుకు చెప్పాడట. గతనెల కశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో కుటుంబాల గౌరవార్ధం ఈ నిర్ణయం తీసుకోవాలని కోరినట్లు తెలుస్తోంది. అయితే గావస్కర్ ప్రస్తావించిన అంశాన్ని బీసీసీఐ కూడా పరిగణలోకి తీసుకున్నట్లు సమాచారం. అందుకు సమ్మతిస్తూ హంగు, ఆర్భాటాలు లేకుండా మిగతా మ్యాచ్లు నిర్వహించేందుకు బీసీసీఐ ప్లాన్? చేస్తున్నట్లు తెలుస్తోంది.కాగా, పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో మే 08న టోర్నీ తాత్కాలిక వాయిదా పడింది. ధర్మశాల వేదికగా జరిగిన దిల్లీ- పంజాబ్ మ్యాచ్?ను మధ్యలోనే రద్దు చేశారు. దేశంలో నెలకొన్ని టెన్షన్ వాతావరణం దృష్ట్యా టోర్నీకి బ్రేక్ ఇచ్చారు. తాజాగా భారత్- పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడం వల్ల టోర్నమెంట్?ను మళ్లీ ప్రారంభిస్తున్నారు. అయితే భద్రతా కారణాల వల్ల మిగిలిన టోర్నీని ఆరు వేదికల్లో నిర్వహిస్తున్నారు. మే 17న పునః ప్రారంభం కానున్న టోర్నీ జూన్ 03న ముగుస్తుంది. అయితే ఈసారి ఐపీఎల్?లో ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా సాగేలా కనిపిస్తోంది. టోర్నీలో ఇప్పటికే 57 మ్యాచ్?లు పూర్తైనా అధికారికంగా ఏ జట్టు కూడా ప్లే ఆఫ్స్?కు అర్హత సాధించలేదు. మూడు (సన్?రైజర్స్, రాజస్థాన్, చెన్నై) జట్లకు మినహా ఏడు టీమ్స్?కు ప్లేఆఫ్స్ అవకాశాలు సజీవంగా ఉన్నాయి. దీంతో మిగిలిన టోర్నీ ఫుల్ మజా అందించడం పక్కా.

## విరాట్ కోహ్లీ దగ్గర శిక్షణ పొందా

### సంజయ్ బంగర్ కుమార్తె అనయ బంగర్

భారత మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ కుమార్తె అనయ బంగర్ విరాట్ కోహ్లీతో తన సంభాషణను గుర్తు చేసుకుంది. తన తండ్రితో పాటు విరాట్ కోహ్లీ దగ్గర శిక్షణ పొందానని చెప్పింది. ఆ సమయంలో విరాట్ కోహ్లీ అనయ బంగర్కు బ్యాటింగ్ చిట్కాలు కూడా ఇచ్చినట్లు తాను చెప్పుకొచ్చింది. గతేడాది తన హార్మోన్ల మార్పుల కారణంగా వార్తల్లో నిలిచిన అనయ బంగర్.. విరాట్ కోహ్లీ నుంచి సలహాలు తీసుకున్నానని.. కోహ్లీ తన బలాలపై దృష్టి పెట్టమని ప్రోత్సహించినట్లు చెప్పింది.అనయ బంగర్ మాట్లాడుతూ.. “నేను విరాట్ కోహ్లీని చాలా సార్లు కలిశాను. నా తండ్రితో పాటు విరాట్ కోహ్లీ దగ్గర శిక్షణ కూడా పొందాడు. కోహ్లీ నాకు కొన్ని సలహాలు ఇచ్చాడు. నేను బ్యాటింగ్ చేయడం చూశాడు. కోహ్లీ బ్యాటింగ్ చేయడాన్ని దగ్గరగా చూసే అవకాశం నాకు లభించింది” అంటూ అనయ బంగర్ చెప్పుకొచ్చింది.మ్యాచ్ ఒత్తిడిని ఎలా ఎదుర్కొంటారని విరాట్ ను ఒకసారి అడిసారి అడిగినట్లు అనయ బంగర్ తెలిపింది. తమ సొంత బలాలను పూర్తిగా అర్థం చేసుకుని నమ్మే స్థాయి వరకు ప్రాక్టీస్ చేస్తామని విరాట్ కోహ్లీ తనకు చెప్పారని ఆమె వెల్లడించింది. మైదానంల తాము ఏం చేయగలరో వారికి తెలుసన్నారు. వారు దానిని నమ్ముతారని అనయ బంగర్ పేర్కొంది.

# టెస్ట్ కెప్టెన్ రేసులోకి మరో పేరు!

## రెండేళ్ల పాటు కెప్టెన్గా రవీంద్ర జడేజా?!

రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత టీమిండియా కొత్త టెస్ట్ కెప్టెన్ గురించి చాలా చర్చలు జరుగుతున్నాయి. భారత జట్టు కెప్టెన్సీ రేసులో శుభ్మన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా పేర్లు ముందంజలో ఉన్నాయి. జస్ప్రీత్ బుమ్రా ఫిట్నెస్ను దృష్టిలో ఉంచుకుని, కెప్టెన్సీ బాధ్యతను శుభ్మన్ గిల్కు అప్పగించవచ్చని భావిస్తున్నారు. అయితే భారత మాజీ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ కెప్టెన్ కోసం ఒక ఆటగాడి పేరును సూచించాడు. అశ్విన్ సూచించిన ఆటగాడి పేరు కూడా ఎప్పుడూ చర్చలోకి రాలేదు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్ అయిన తర్వాత జట్టులో అత్యంత అనుభవజ్ఞుజైన ఆటగాడిని జట్టుకు కెప్టెన్గా చేయాలని అశ్విన్ సూచించాడు.రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్లో స్పోర్ట్స్ జర్నలిస్ట్ విమల్ కుమార్తో మాట్లాడుతూ .. టీమిండియా కొత్త టెస్ట్ కెప్టెన్ గురించి మాట్లాడారు. 25 ఏళ్ల శుభ్మన్ గిల్పై ఇప్పుడు అంత ఒత్తిడి తీసుకురావడం సరైనది కాదని అశ్విన్ అన్నాడు. రవీంద్ర జడేజాను రెండేళ్ల పాటు కెప్టెన్గా చేయవచ్చని ఆయన అన్నారు. “జట్టులో అత్యంత అనుభవజ్ఞుడైన ఆటగాడు రవీంద్ర జడేజా. మీరు కొత్త ఆటగాడికి శిక్షణ ఇవ్వాలనుకుంటే జడేజాను రెండేళ్లపాటు కెప్టెన్గా చేయండి. జడేజా రెండేళ్ల పాటు జట్టుకు నాయకత్వం వహించవచ్చు. శుభ్మన్ గిల్ను రవీంద్ర జడేజాకు డిప్యూటీ అంటే వైస్ కెప్టెన్గా చేయవచ్చు” అని అశ్విన్ అన్నాడు.భారత జట్టుకు కెప్టెన్ కావడం ప్రతి ఆటగాడి కల అని అశ్విన్ అన్నాడు. ఈ క్రమంలో రవీంద్ర జడేజా కూడా ఈ పాత్రను సంతోషంగా అంగీకరిస్తాడని చెప్పుకొచ్చాడు. జడేజాను కెప్టెన్ గా చేయమని తాను




బలవంతం చేయడం లేదని.. కానీ జడేజాకు కెప్టెన్సీని అప్పగించడంలో ఎటువంటి హాని లేదని అశ్విన్ పేర్కొన్నాడు.రవీంద్ర జడేజా గతంలో ఐపీఎల్లో కెప్టెన్గా వ్యవహరించాడు. అయితే రవీంద్ర జడేజా కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ ప్రదర్శన చాలా నిరాశపరిచింది. రవీంద్ర జడేజా సీజన్ మధ్యలో కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. రవీంద్ర జడేజాకు అనుభవానికి లోటు లేదు. రవీంద్ర జడేజా 2012లో టెస్ట్ క్రికెట్లో అరంగేట్రం చేశాడు. అంటే జడేజా భారత్ తరఫున టెస్టుల్లో 13 సంవత్సరాల నుంచి ఆడుతున్నాడు. జడేజా తన బ్యాటింగ్, బౌలింగ్తో టీమిండియా అనేక మ్యాచ్లను గెలిపించడంలో సహాయపడ్డాడు.

# విశ్వజి



## ఈ నూనె జుట్టుకు రాసుకుంటే.. మీరు వద్దన్నా జుట్టు పెరుగుతుంది, గుంజినా కూడా ఊడదు

ఈ మధ్యకాలంలో చాలా మంది ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్య జుట్టు రాలిపోవడం. జుట్టు అధికంగా రాలిపోవడం వలన చాలా మంది తమలోని ఆత్మ విశ్వాసాన్ని కోల్పోతున్నారు. బయటికి కాన్ఫిడెంట్‌గా ఉండలేకపోతున్నారు. అలాంటి వ్యక్తులు చియా విత్తనాల నుంచి తీసే నూనె రాసుకుంటే అత్యద్భుతమైన ఫలితాలు వస్తాయి. వద్దన్నా జుట్టు పెరుగుతుంది. అలాగే రాలిపోవడం కూడా తగ్గిపోతుంది. అసలు ఈ నూనె వలన జుట్టుకు ఎలాంటి ఉపయోగాలు కలుగుతాయనేది ఈ స్టోరీలో వివరంగా తెలుసుకుందాం. 1. బలమైన జుట్టు చియా విత్తనాల్లో ఉండే ప్రోటీన్ జుట్టుకు బలం కలిగిస్తుంది. డ్యామేజ్ అయిన జుట్టును ఈ నూనె లోపలి నుంచి వాటిని రిపేర్ చేస్తుంది. ఇది హెయిర్ ఫాలికల్స్‌ని బలంగా మార్చుతుంది, తద్వారా జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. "పిచ్చెక్కించే పచ్చి మామిడికాయ పచ్చడి.. రుచి నషాళానికి ఎక్కాల్సిందే, ఎలా చేసుకోవాలంటే?" 2. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ చియా విత్తనాలు ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కలిగి ఉంటాయి. ఇవి జుట్టుకు పోషణను అందించి, కుదుళ్లను హైడ్రేట్ చేయడంలో సహాయపడతాయి. హైడ్రేటెడ్ జుట్టు వల్ల హెయిర్ ఫాలికల్స్ డ్యామేజ్ కాకుండా ఉంటాయి, దీంతో జుట్టు బలంగా, మందంగా పెరుగుతుంది. "ఏడాది తర్వాత పవర్ ఫుల్ రాజయోగం..3 రాశులు నక్కతోక తొక్కబోతున్నారు" 3. కుదుళ్లకు మాయిశ్చర్ చియా విత్తనాలు జుట్టుకు తగిన మాయిశ్చర్‌ను అందిస్తాయి. ఈ నూనెను జుట్టుకు అప్లై చేసినప్పుడు, స్కాల్ప్‌కు మంచి పోషణ అందించి, జుట్టు తేమను నిలుపుతుంది. దీని వల్ల చుండ్రు సమస్య తగ్గిపోతుంది. అలాగే జుట్టు రాలే సమస్యకు చెక్ పెట్టగలుగుతుంది. 4. యాంటీ ఆక్సిడెంట్లు " కోటీశ్వరులు కూడా కక్కుర్తి పడి తినే రెసిపి ఇదే..ఎలా చేయాలంటే" చియా విత్తనాల నూనెలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌ను నిరోధించి, ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. తద్వారా, జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది మరియు తెల్లవెంట్రుకల సమస్య రాకుండా చేస్తాయి. 5. కుదుళ్ల ఆరోగ్యం చియా విత్తనాల్లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇది జుట్టుపై వచ్చే దురద మరియు ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తుంది. తద్వారా జుట్టు ఆరోగ్యంగా ఉంటుందని చెప్పవచ్చు. వీటితో పాటు అనేక రకాల ప్రయోజనాలను ఈ నూనె అందజేస్తుంది. టిప్స్: చియా విత్తనాల నూనెను జుట్టుకు నేరుగా అప్లై చేసి మసాజ్ చేయండి. దీనివల్ల బ్లడ్ సర్కులేషన్ మెరుగవుతుంది. చియా సీడ్ ఆయిల్ యొక్క కొన్ని చుక్కలను జుట్టుకు అప్లై చేసి, 10-15 నిమిషాలు మసాజ్ చేయాలి. తర్వాత తలస్నానం చేయండి. మీరు జుట్టుకు మాస్క్ కూడా తయారుచేసుకోవచ్చు. 2 టేబుల్ స్పూన్ చియా సీడ్స్ ఆయిల్ లో తేనె కలిపి అప్లై చేయండి. ఇది జుట్టు హైడ్రేషన్‌కు మేలు చేస్తుంది.

## లివర్‌ను కాపాడుకోండి.. లివర్ ఆరోగ్యం కోసం ఈ పండ్లు తినండి



మన శరీరంలో లివర్ అత్యంత ముఖ్యమైన అవయవం. లివర్ మన శరీరంలోని రక్తాన్ని శుద్ధి చేయడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. మన శరీరం నుంచి విషపదార్థాలను తొలగించి శరీరాన్ని డిటాక్సిఫై చేయడంలో లివర్ ది కీలకమైన పాత్ర. అటువంటి లివర్ మన శరీరాన్ని శుభ్రపరిచి, మన కొవ్వులను, చక్కెరలను నియంత్రించి మన శరీర ఆరోగ్యాన్ని కాపాడుతుంది. లివర్ ఆరోగ్యంగా ఉంచే సీజనల్ పండ్లు

లివర్ ఆరోగ్యంగా ఉంటేనే మనిషి ఆరోగ్యంగా ఉంటాడు. అటువంటి లివర్ పనితీరును మెరుగుపరుచుకోవడానికి, లివర్ ఆరోగ్యంగా ఉంచుకోవడానికి కొన్ని రకాల పండ్లు మనకు ఎంతగానో దోహదం చేస్తాయి. ముఖ్యంగా సీజనల్ పండ్లు లివర్ ఫంక్షన్ ను మరింత సమర్థవంతంగా జరిగేలా చేస్తాయి. సీజనల్ పండ్లలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ సమృద్ధిగా ఉండి మన లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

సిట్రస్ పండ్లు.. ముఖ్యంగా లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే వాటిలో సిట్రస్ పండ్లు ఒకటి. సిట్రస్ పండ్లు లివర్ కు అద్భుతమైనవి గా పనిచేస్తాయి. వీటిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇవి మన శరీరంలోని టాక్సిన్స్ ను బయటకు పంపించడంలో సహాయపడతాయి. నారింజ, బత్తాయి, నిమ్మకాయ వంటి సిట్రస్ పండ్లు లివర్ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఇవి మాత్రమే కాకుండా బెర్రీలు కూడా లివర్ కు ఎంతగానో ఉపయోగపడతాయి.

బెర్రీలు, యాపిల్స్

బ్లూ బెర్రీలు, క్రాన్ బెర్రీలు యాంటీ ఆక్సిడెంట్ లతో నిండి ఉండి లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇక ద్రాక్ష పండ్లు కూడా లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. యాపిల్స్ లివర్ ఆరోగ్యాన్ని కాపాడతాయి. యాపిల్స్ లో పెక్టిన్ ఉంటుంది. ఇది మన జీర్ణవ్యవస్థను శుభ్రపరచడానికి సహాయపడుతుంది. మన లివర్ ఫంక్షన్ కు మద్దతు నిస్తుంది

కివీలు,బొప్పాయి.. కివి పండ్లు, బొప్పాయి పండ్లు లివర్ యొక్క పనితీరును మరింత మెరుగు పరుస్తాయి. కాలేయం యొక్క ఆరోగ్యాన్ని కాపాడడానికి ఇవి ఎంతగానో దోహదం చేస్తాయి. కాలేయ ఆరోగ్యం కోసం ఈ పండ్లను తినడంతో పాటు ఈ పండ్లను స్మూతీలు లేదా జ్యూస్‌లలో కూడా తీసుకోవచ్చు. వాటి పోషక విలువను నిలుపుకోవడానికి వాటిని తాజాగా తినడం చాలా మంచిది. మీ ఆహారంలో సీజనల్ పండ్లను చేర్చుకోవడం లివర్ ఆరోగ్యానికి ఎంతో మంచి చేస్తుంది. విటమిన్లు మరియు యాంటీఆక్సిడెంట్లలో సమృద్ధిగా ఉన్న తాజా పండ్లను ఎంపిక చేసుకుని తినడం ద్వారా, మీరు మీ శరీరం యొక్క డిటాక్సిఫికేషన్ ప్రక్రియలను

## శరీరంలో రక్త ప్రసరణ తగ్గితే .. మీ ఆరోగ్యం డేంజర్ జోన్‌లో పడ్డట్లే.. లక్షణాలు ఇవే!


మన శరీరం ఒక అద్భుతమైన యంత్రం. ప్రతి అవయవానికి సక్రమంగా రక్తం సరఫరా అయితేనే అది సక్రమంగా పనిచేస్తుంది. రక్తం ద్వారానే కణాలకు ఆక్సిజన్, పోషకాలు అందుతాయి. వ్యర్థాలు తొలగిపోతాయి. అయితే, జీవనశైలి మార్పుల వల్ల చాలామందిలో రక్త ప్రసరణ సరిగ్గా జరగడం లేదు. దీనివల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయి. కాబట్టి, రక్త ప్రసరణ సరిగా లేనప్పుడు మన శరీరం కొన్ని సంకేతాలు ఇస్తుంది. వాటిని గుర్తిస్తే సమస్య తీవ్రం కాకుండా నివారించవచ్చు. శరీరం చేసే హెచ్చరిక సంకేతాలు: పాదాలు, చేతులు చల్లగా ఉండటం: చలికాలంలో చేతులు, కాళ్ళు చల్లగా ఉండటం సహజమే. కానీ, ఎప్పుడూ చల్లగా ఉంటే రక్త ప్రసరణ సరిగా లేదని అర్థం. ముఖ్యంగా కాలి వేళ్లు నీలం రంగులోకి మారినా, తిమ్మిర్లు వచ్చినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. నడిచేటప్పుడు కండరాలు పట్టేసినట్లు అనిపించడం, నొప్పి రావడం రక్త ప్రసరణ సరిగా లేకపోవడానికి ఒక సంకేతం. దీనిని "క్లాడికేషన్" అంటారు. రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడటం వల్ల కండరాలకు తగినంత ఆక్సిజన్ అందక నొప్పి వస్తుంది. చర్మం రంగు మారడం: చర్మంపై నీలం లేదా ఊదా రంగు మచ్చలు కనిపించడం కూడా రక్త ప్రసరణ సమస్యకు సంకేతం. చర్మానికి తగినంత రక్తం అందకపోతే ఇలా జరుగుతుంది. గాయాలు త్వరగా మానకపోతే రక్త ప్రసరణ సరిగా లేదని అనుమానించాలి. రక్తం సరఫరా సరిగా లేకపోతే కణాలకు పోషకాలు అందవు. దీంతో పుండ్లు మానడానికి ఎక్కువ సమయం పడుతుంది. నపుంసకత్వం: పురుషుల్లో అంగస్తంభన సమస్యలు కూడా రక్త ప్రసరణ సరిగా



లేకపోవడం వల్ల వస్తాయి. అంతే కాకుండా జుట్టు రాలడం, గోళ్లు పెరగకపోవడం కూడా రక్త ప్రసరణ సమస్యలకు సంకేతాలు. తలకు, గోళ్లకు రక్త ప్రసరణ సరిగా లేకపోతే ఇలా జరుగుతుంది. రక్త ప్రసరణ సరిగా లేకపోతే వచ్చే సమస్యలు: గుండె, మెదడు సమస్యలు: గుండెకు రక్త ప్రసరణ సరిగా లేకపోతే గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు వస్తాయి. మెదడుకు రక్త ప్రసరణ సరిగా లేకపోతే స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. దీనివల్ల పక్షవాతం, జ్ఞాపకశక్తి కోల్పోవడం వంటి సమస్యలు వస్తాయి. కాళ్ళకు రక్త ప్రసరణ సరిగా లేకపోతే కాలు తీసివేయాల్సిన పరిస్థితి కూడా రావొచ్చు. అంతే కాకుండా కిడ్నీలకు రక్త ప్రసరణ సరిగా లేకపోతే కిడ్నీలు ఫెయిల్ అయ్యే ప్రమాదం ఉంది. రక్త ప్రసరణ మెరుగుపరచుకోవడానికి చిట్కాలు: క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. ముఖ్యంగా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా తినండి. కొవ్వు, ఉప్పు, చక్కెర తక్కువగా తీసుకోండి. ధూమపానం మానేయండి. ఈ ధూమపానం రక్తనాళాలను దెబ్బతీస్తుంది. బరువు అదుపులో ఉంచుకోండి. అధిక బరువు వల్ల రక్తనాళాలపై ఒత్తిడి పెరుగుతుంది. %కాశ్రీంశీ =ఝఃు% షుగర్ ఉన్నవారు కొబ్బరి నీరు తాగితే ప్రమాదమా? ఒత్తిడి తగ్గించుకోండి. దీని వల్ల రక్తనాళాలు కుంచించుకుపోతాయి. యోగా, ధ్యానం వంటివి చేయండి. నీరు ఎక్కువగా తాగడం వల్ల రక్తం పలుచగా ఉంటుంది, ప్రసరణ సాఫీగా జరుగుతుంది. మీ శరీరంలో పైన పేర్కొన్న సంకేతాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. రక్త ప్రసరణ సమస్యలను ముందుగా గుర్తిస్తే తీవ్ర పరిణామాలను నివారించవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా రక్త ప్రసరణను మెరుగుపరచుకోవచ్చు, ఆరోగ్యంగా ఉండవచ్చు.


# మార్కెట్

## శాంతించిన పసిడి.. తులంపై రూ.1,550 తగ్గుదల



న్యూఢిల్లీ : ఈక్విటీ మార్కెట్లతోపాటు బంగారం ధరలు భారీగా తగ్గాయి. ఆభరణాల వర్తకులు, స్టాకిస్టులు అమ్మకాలకు మొగ్గుచూపడంతో పుత్తడి ధర ఒకేరోజు రూ.1,500కి పైగా పడిపోయింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం ధర రూ.1,550 తగ్గి రూ.91,450కి పరిమితమైనట్టు ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. గతవారంలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన తులం ధర రూ.93 వేల స్థాయిలో ఉండగా, ప్రస్తుతం రూ.92 వేల దిగువకు పడిపోయింది. ఈక్విటీ మార్కెట్లు కుప్పకూలడంతో మరోసారి ఆర్థిక మాంద్యం గుప్పిట్లోకి ప్రపంచ దేశాలు వెళ్లే అవకాశం ఉన్నదన్న ఆందోళనలు మదుపరులో నెలకొన్నాయని, ఫలితంగా విక్రయాలకు మొగ్గుచూపడం ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ ఉన్నతాధికారి సౌమిల్ గాంధీ తెలిపారు. పెట్టుబడిదారుల్లో సెంటిమెంట్ పూర్తిగా దెబ్బతిన్నదని, వాణిజ్య ఉద్రిక్తత పరిస్థితులపై అమెరికా స్పష్టతనిచ్చే అవకాశం కోసం మదుపరులు వేచి చూసే ధోరణి అవలంభిస్తున్నారని చెప్పారు. ఇటు హైదరాబాద్ బులియన్ మార్కెట్లో తులం ధర రూ.280 దిగి రూ.90,380గా నమోదైంది. వెండిది కూడా అదే దారి.. వరుసగా తగ్గుతూ వచ్చిన వెండి ధరలు సోమవారం కూడా భారీగా తగ్గాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోవడంతో కిలో వెండి రూ.3,000 దిగొచ్చి రూ.92,500కి పరిమితమైంది. గత ఐదు సెషన్లలో వెండి రూ.10,500 తగ్గినట్టు అయింది. ఇటు హైదరాబాద్‌లో కిలోవెండి రూ.1.03 లక్షలుగా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ 10.16 డాలర్లు తగ్గి 3,027.20 డాలర్లకు పరిమితమవగా, వెండి 30.04 డాలర్ల వద్ద కొనసాగుతున్నది.

## ఇజ్రాయెల్-ఇరాక్ యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు.. చమురు దిగుమతుల వ్యూహాన్ని మార్చిన భారత్..!




ఇజ్రాయెల్-ఇరాక్ ఉద్రిక్తతల మధ్య ఆదివారం ఉదయం అమెరికా మూడు అణుకేంద్రాలపై దాడులకు పాల్పడింది. దాంతో యావత్‌ప్రపంచం ఉలిక్కిపడింది. ఈ దాడులను ప్రతీకారం తప్పదని ఇరాన్ హెచ్చరించింది. ఈ క్రమంలో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తున్నది. ఈ ప్రభావం చమురు ధరలపై పడే అవకాశం ఉన్నది.

రష్యా నుంచి భారీగా పెరిగిన కొనుగోళ్లు

ప్రపంచ చమురు మార్కెట్ లోని సంక్షోభాన్ని ముందుగానే గుర్తించింది భారత్. ఈ క్రమంలో ప్రత్యేక వ్యూహాన్ని రూపొందించి.. చమురు దిగుమతుల్లో కీలక మార్పుల చేసింది. గల్ఫ్‌దేశాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తూ రష్యా, అమెరికా నుంచి చమురు దిగుమతులను భారీగా పెంచింది. ప్రపంచ వాణిజ్య విశ్లేషణ సంస్థ 'క్యాప్లర్' సమాచారం ప్రకారం.. భారత్ జూన్ నెలలో రష్యా నుంచి రోజుకు 20%-%22 లక్షల బ్యారెల్స్ చమురును దిగుమతి చేసుకుంది. ఇది గత రెండేళ్లలోనే అత్యధికం. మే నెలలో ఈ సంఖ్య 11 లక్షల బ్యారెల్స్‌గా ఉండేది. గతంలో రష్యా నుంచి భారత చమురు దిగుమతులు ఒకశాతం ఉండగా.. ప్రస్తుతం 40-44 శాతానికి చేరాయి. గల్ఫ్‌దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించిన భారత్ ఇజ్రాయెల్%-%ఇరాన్ యుద్ధ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని భారత్ చమురు వ్యూహాన్ని మార్చుకుంది. జూన్ నెలలో ఇరాక్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైట్ నుంచి మొత్తం 20 లక్షల బ్యారెల్స్ మాత్రమే చమురు దిగుమతి చేసుకుంది. ఇది గత నెలలతో పోల్చితే తక్కువగా ఉంది. ఇరాన్ హెచ్చరికల నేపథ్యంలో అమెరికా యుద్ధంలోకి ప్రవేశించడంతో ప్రతిగా హర్మూజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించింది. ఇదే జరిగితే పెద్ద ఎత్తున సరుకు రవాణా నిలిచిపోనున్నది. భారత్‌ఇప్పటికీ 40శాతం చమురు హర్మూజ్ జలసంధి ద్వారానే వస్తున్నది. అలాగే రెడ్ సీలో హౌతీ తిరుగుబాటుదారులు నౌకలను లక్ష్యంగా చేసుకొని దాడులకు దిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

అమెరికా నుంచి దిగుమతుల్లోనూ పెరుగుదల


భారతదేశం గతంలో ఎక్కువగా గల్ఫ్ దేశాల నుంచే చమురు కొనుగోలు చేసేది. కానీ, రష్యా%-%ఉక్రెయిన్ యుద్ధం సమయంలో రష్యా భారీ రాయితీలతో చమురు అందించడంతో భారత్ చమురు వ్యూహాన్ని మార్చుకుంది. భారత్ ప్రస్తుతం రష్యా, అమెరికా, లాటిన్ అమెరికా దేశాలనుంచి కూడా చమురు దిగుమతి చేసుకుంటోంది. క్యాప్లర్ నివేదిక ప్రకారం.. భారత్ జూన్ నెలలో అమెరికా నుంచి రోజుకు 4.39 లక్షల బ్యారెల్స్‌ను చమురు కొనుగోలు చేసింది. మునుపటి 2.80 లక్షల బ్యారెల్స్‌తో పోల్చితే చాలా ఎక్కువ. భారత్ రోజూ 51 లక్షల బ్యారెల్స్‌చమురు దిగుమతి చేసుకుంటోంది. వీటిని భారత రిఫైనరీల్లో ప్రాసెస్ చేసి పెట్రోల్, డీజిల్ తదితర ఇంధనాలను తయారు చేస్తుంటారు.

## భారత్‌లో 39శాతానికిపైగా బ్యాంకు ఖాతాలు మహిళల పేరిటే..!

### పొదుపులోనూ బెస్టే..!

భారతదేశంలోని మొత్తం బ్యాంకు ఖాతాల్లో 39.2శాతం అకౌంట్స్ మహిళల పేరిట ఉన్నాయి. ఇందులో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. పట్టణ మహిళల కంటే గ్రామీణ ప్రాంతాల మహిళల సంఖ్యే ఎక్కువగా ఉన్నది. 42.2శాతం బ్యాంకు ఖాతాలు గ్రామీణ మహిళల పేరిట ఉన్నాయి. ఈ విషయాన్ని గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ 'ఉమెన్ అండ్ మెన్ ఇన్ ఇండియా 2024': సెలెక్టెడ్ ఇండికేటర్స్ అండ్ డేటా పేరుతో నివేదిక విడుదల చేసింది. ఈ నివేదిక భారత్‌లో లింగ ప్రాతిపదికన సమగ్ర చిత్రాన్ని చూపించింది. ఇందులో జనాభా, విద్య, ఆరోగ్యం, ఆర్థిక భాగస్వామ్యం, నిర్ణయాలు తీసుకోవడం వంటివాటికి సంబంధించిన సమగ్ర డేటా ఉన్నది. ఈ గణాంకాలను వివిధ మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ విభాగాల నుంచి సేకరించారు. ఈ డేటా ప్రకారం.. బ్యాంకు డిపాజిట్లలో మహిళల వాటా 39.7శాతంగా ఉన్నది. గ్రామీణ భారతదేశంలోని వారి భాగస్వామ్యం అత్యధికంగా ఉన్నది. ఇక్కడ ప్రతి రెండు ఖాతాల్లో దాదాపు ఒకటి మహిళ పేరుతో ఉంది. ఇంకా విశేషమేంటంటే.. బ్యాంకు ఖాతాల్లో మహిళల భాగస్వామ్యం గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికం. ఇక్కడ ఖాతాదారుల్లో వారి వాటా 42.2శాతంగా ఉన్నది.

# బనకచర్ల చిచ్చు చల్లారేదెలా?



రాయలసీమ ప్రాంతానికి సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం (%ద్ఖుఋఖుఎష్ఖుతీశ్రీఖ ాఱఅట్ ×తీతీఅస్త్రుఁఱశీఅ ాఎష్త్రవఎవ%) ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాస్పద అంశంగా మారింది. రాష్ట్రవిభజన తర్వాత గోదావరి –కృష్ణా జలాల వినియోగంపై తెలుగు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న ఉద్వేగపూరిత పోరాటానికి బనకచర్ల ప్రాజెక్టు తాజా ఉదాహరణగా మారింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి –బనకచర్ల లింక్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రస్తుతం తీవ్ర వివాదానికి దారితీసింది. ఒకవైపు ఇది రాయలసీమ సాగునీటి అవసరాల తీర్చడానికని ఎపి వాదిస్తుండగా, మరోవైపు అనుమతులు లేకుండానే ప్రాజెక్టును ప్రారంభించడంపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై పోలవరం, పత్యరేడు, గాలేరు నగరి, వేలు గోడు వంటి ప్రాజెక్టుల విషయంలో అనుమతులలేమిపై నిరసన వ్యక్తం చేస్తోంది. ఇక బనకచర్ల లిఫ్ట్ (%ద్ఖుఋఖుఎష్ఖుతీశ్రీఖ ాఱఅట్%) కూడా అదే కోవలోనిదే. గోదావరి నుంచి సముద్రంలోకిపోతున్న నీటిని ఎత్తిపోసి నంద్యాల జిల్లా బనకచర్ల వరకు తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ లింక్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇది పూర్తిగా ఎత్తిపోతల పథకంగా రూపొందించబడింది. గోదావరి నుంచి నీటిని తీసుకొని కృష్ణా నదీ పరీవాహక ప్రాంతమైన రాయలసీమకు తరలించాలన్నదే దీని లక్ష్యం. బనకచర్ల లిఫ్ట్ ప్రాజెక్టు, కృష్ణా నదిపై ఉన్న సంజీవయ్య సాగర్ (వెలిగొండ జలాశయం) వద్ద నుండి నీటిని ఎత్తిపోసి ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు సాగునీటిగా వినియోగించాలనే ఉద్దేశంతో రూపొందించబడింది. ఇది ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి నీటి అవసరాలను తీర్చడానికే లక్ష్యంగా ఉంది. ప్రాజెక్టు ద్వారా నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాల్లో కొత్తగా 7.4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు, ఇప్పటికే సాగులోఉన్న 22.6 లక్షల ఎకరాలకు స్థిరీకరణ చేయనున్నారు. పథకాన్ని పురోగతిలో పెట్టేందుకు 9,600 కోట్ల రూపాయల టెండర్లు మే 2024లోనే విడుదల చేయడమే కాకుండా, పనులు ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. అయితే ఈ ప్రాజెక్టుపై నైతిక, న్యాయ, పారిశ్రామిక, పర్యావరణపరంగా అనుమతుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖనుంచి టెక్నికల్ క్లియరెన్స్, కేంద్ర పర్యావరణశాఖనుంచి పర్యావరణ అనుమతులు, కేంద్ర జలకమిషన్ (సిడబ్లుసి), గోదావరి నది నిర్వహణ మండలి (జిఆర్ఎంబి), రెండు రాష్ట్రాల సమన్వయ సంస్థ అయిన ఏపెక్స్ కౌన్సిల్‌నుండి ఎలాంటి అంగీకారం లేకుండానే ఎపి ప్రాజెక్టును చేపట్టింది. ఇది ఏకపక్షచర్యగా భావిస్తూ తెలంగాణ రాష్ట్రం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రధానంగా నాలుగు విషయాల్లో అభ్యంతరాలు తెలియజేసింది. మొదటిది ఇది చట్టఉల్లంఘన. 2014లో అమలులోకి వచ్చిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య నీటి వినియోగానికి సంబంధించి ఏవైనా ప్రాజెక్టులు ప్రారంభించడానికి కేంద్ర అనుమతులతోపాటు ఏపెక్స్ కౌన్సిల్ అంగీకారం తప్పనిసరి. రెండవది ఈ లింక్ ప్రాజెక్టు వల్ల గోదావరిలో ప్రవాహం తగ్గి తెలంగాణలోని ములుగు, భూపాలపల్లి, మానుగూరు ప్రాంతాలలో బాక్‌వాటర్ ప్రభావంతో వరద ముప్పు పెరిగే అవకాశం ఉంది. మూడవది ఎత్తిపోతల ద్వారా 250 మీటర్ల ఎత్తువరకు నీటిని తరలించాలి. ఇందుకోసం విద్యుత్ వినియోగం, పారిశ్రామిక నిర్మాణం, బాక్‌వాటర్ ప్రభావం వంటి అంశాలు వివరంగా పరిశీలించాల్సి ఉంటుంది. వంటి కీలక నివేదికలు అందుబాటులో లేవు. ఇక కేంద్రం పాత్ర విషయానికి వస్తే, అది ఇప్పటికీ స్పష్టత ఇవ్వకుండా రెండు రాష్ట్రాలకు మధ్య వివాదాన్ని పెంపొందించేలా వ్యవహరిస్తోంది. రెండు రాష్ట్రాలు ఒకే నదిని పంచుకుంటున్నప్పుడు కేంద్రం నిష్పక్షపాత ధోరణితో మెలగాల్సిన, వ్యవహరించాల్సిన అవసరం ఉంది. కానీ ప్రస్తుతం కనిపిస్తున్న పరిణామాలు రాజకీయ పక్షపాతం, ప్రాంతీయ ఒత్తిళ్లకు లోనవుతున్నట్టు అనిపిస్తోంది. సంపూర్ణంగా చూస్తే బనకచర్ల ప్రాజెక్టు అవసరం కలిగిన ప్రాంతానికి నీరు అందించాలన్న మంచి ఉద్దేశంతో ప్రారంభమైనా, పారదర్శకత, చట్టపరమైన ప్రక్రియలు, పర్యావరణ ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఈ ప్రాజెక్టు వ్యతిరేకతకు గురవుతోంది. ఒక రాష్ట్రం నీటి ప్రాజెక్టును కొత్తగా ప్రారంభించడమంటే అది పరస్పర అపనమ్మకానికి, నదీ జలాల పంచాయితీకి, అవకాశం లేకుండా ఉండాలి. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు తమతమ ఆవశ్యకతలు సమర్పించుకుని, కేంద్ర ప్రభుత్వం పారదర్శక విచారణతో తేల్చాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం నీటిప్రాజెక్టు అనేగాక, నీటి రాజకీయం, న్యాయం, సహకార పద్ధతుల పరీక్షగా భావించాలి. బనకచర్ల లిఫ్ట్ ప్రాజెక్టు దక్షిణ ఆంధ్రప్రదేశ్‌కు సాగునీటి శాపమా, లేక తెలంగాణకు నదీ హక్కుల అపహరణ అనే ప్రశ్న ఇప్పటికీ తేలలేదని చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు అమలు చేయకుంటే రెండు రాష్ట్రాలకు మధ్య సంఘర్షణ కొనసాగే అవకాశం ఉంది. జలాలపై సమన్వయ, పారదర్శకత, న్యాయబద్ధమైన వాటా నిర్ణయాలు కేంద్రం ద్వారా తీసుకోవడం అత్యవసరం. రాష్ట్రాలు పరస్పరం నమ్మకం కలిగి పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# కులగణనతో కొత్త ప్రయాణం

మార్చి 1, 2027 నుండి జరిగే జ.నగణనతోపాటు కులగణన చేపట్టేందుకు కేంద్రం అంగీకరించింది. భారతదేశంలో కులగణన చేపట్టాలని చాలా కాలంనుండి, వివిధ వర్గాలనుండి బిసి సంఘాల డిమాండు వస్తున్నప్పటికీ కేంద్రం ఎస్‌సి, ఎస్‌టి వరకు మాత్రమే జనగణనలో చేర్చటం జరిగింది. ఇప్పుడు ఎత్తులు పైఎత్తులతో నిర్ణయాలు తీసుకోవటం రాజకీయాల్లో సహజం. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇలాగే అర్థం చేసుకోవచ్చు. ఈ నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తున్నారు. హిందూ సమాజ ఏకీకరణకు, హిందూ సంస్కృతిపై ఆధారపడే జాతీయవాదానికి కులభావాలు, మమకారాలు అడ్డంకిగా ఉన్నాయన్నది సంఘ్ పరివార్ సైద్ధాంతిక అవగాహనగా ఇప్పటివరకు చలామణి అయింది. అందుకే కాంగ్రెస్ వైపు నుండి కులగణనకు సంబంధించి ఎన్ని సవాళ్లు ఎదురైనా బిజెపి నుంచి గాని, ఆర్‌ఎస్‌ఎస్ నుంచి గాని తమ విధానం ఇది అంటూ స్పష్టమైన ప్రకటనలు రాలేదు. కులగణనకు నెహ్రూ వ్యతిరేకమంటూ బిజెపి వైపు నుంచి చాలా వ్యాఖ్యానాలు వచ్చాయి. రిజర్వేషన్లను రాజీవ్ గాంధీ లోక్‌సభలోని వ్యతిరేకించారంటూ విమర్శలు కురిపించారు. మండల్ కమిషన్ సిఫార్సులను ఇందిరా గాంధీయే తొక్కిపెట్టారని ఆరోపణలు ఎక్కుపెట్టారు. సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా సమయ, సందర్భాలను బట్టి అలాంటి ప్రకటనలు చేయలేదని చెప్పలేం. 2011లో జనగణనతోపాటు కులగణన చేస్తామని ఆనాడు కాంగ్రెస్ ప్రకటించి, ఆ తర్వాత సామాజిక, ఆర్థిక, కులగణన చేస్తామని చెప్పి, కులగణనను పక్కకు పెట్టింది. ఒకప్పటి విధానాలకు భిన్నంగా కులగణనను ప్రధాన రాజకీయ అజెండాగా మలుచుకుని నాలుగేళ్ల నుంచి కాంగ్రెసు పార్టీ కార్యాచరణ అంతా దాని చుట్టూనే తిప్పుతోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సొంతంగా ఆధిక్యతను సాధించకుండా చేయడంలో కాంగ్రెస్ ప్రచారం బాగానే తోడ్పడింది. మోడీ కోరినట్లుగా 400 లోక్‌సభ స్థానాలను కట్టబెడితే రిజర్వేషన్లను బిజెపి రద్దు చేస్తుందని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ ప్రచారానికి ఉధృతిని ఉరవడిని తీసుకొచ్చారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా, ఎంతో పకడ్బందీగా తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తి చేశామని, దాన్ని మోడీ విమర్శించలేరని రేవంత్ రెడ్డి ఒకటికి పదిసార్లు చెప్పారు.ఒక రకంగా ఇప్పుడు అదే నిజమైంది. అయితే కాంగ్రెస్ ఎక్కుపెట్టిన కులగణన అస్త్రం భవిష్యత్తులో రాజకీయంగా మళ్ళీ ఇబ్బంది పెట్టకుండా దీన్ని ఒడుపుగా అందుకొని తనకు ఉపకరించే రీతిలో ప్రయోగించుకోవటానికి బిజెపి సిద్ధమైంది. దీంతో ఎంతవరకు సఫలం అవుతుందో ఇప్పుడే చెప్పలేం. కానీ కులగణనపై కాంగ్రెస్ అనుకున్నంత స్థాయిలో రాజకీయంగా మరింత విజృంభించకుండా బిజెపి పావులు కదిపిందని అర్థం. కులగణన వివరాల ఆధారంగానే ప్రభుత్వ పథకాలు సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేస్తే ఆ వర్గాలకు మేలు జరుగుతుందని మేధావులు, నిపుణులు సూచించారు. ఈ నేపథ్యంలో కేంద్రం కులగణనకు ఆమోదం తెలిపింది. కులగణన సేకరణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఉదా: తెలంగాణలో 134 కులాలు బిసి లిస్టులో ఉన్నాయి. కానీ కేంద్ర ఒబిసి లిస్టులో 86 కులాలు మాత్రమే ఉన్నాయి. సెన్సెస్ ఆఫ్ ఇండియా యాక్ట్ 1948 ద్వారా సెన్సెస్ జరుగుతున్నది. ఇప్పుడు అన్ని మతాలలోని కులాల జనగణన జరుగుతున్నది. కాబట్టి ఆ సెన్సెస్ చట్టాన్ని కూడా అవసరమైన మేరకు సవరించాలి. సమగ్రంగా పారదర్శక విధానాలతో కులగణన చేపట్టాలి. ఈ కులగణన ద్వారా సామాజిక, ఆర్థిక అవసరమైతే రాజకీయ అంశాలను లెక్కించి రాబోయే కాలంలో తగు విధాన నిర్ణయాలు, ప్రణాళికలు రచించి మానవాభివృద్ధి సూచికలలో ముఖ్యంగా విద్య, ఆరోగ్యాలలో ఘన స్థానాన్ని మెరుగుపరచుకోవచ్చు.

# 30 లక్షల మంది తల్లులకు వందనం ఎగవేత

### సంక్షేమ పతకాలకు కూటమి సర్కార్ తూట్లు

### జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం

### పుస్తకావిష్కరిణలో మల్లాది విష్ణు విమర్శలు

విజయవాడ : చంద్రబాబు అధికారం కోసం వైఎస్ జగన్ సంక్షేమ పథకాల పేర్లు మార్చారని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ విచ్ఛిన్నం అయిపోయింది. 30 లక్షల మందికి తల్లులకు తల్లికి వందనం ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచారని ఘాటు విమర్శలు చేశారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి, వైఎస్సార్ కార్పొరేటర్ విజయవాడలో జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. ఏపీలో కూటమి ప్రభుత్వం చేస్తున్న విధ్వంసాలనుఈ పుస్తకంలో వివరించాము. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచారు. చంద్రబాబు అధికారం కోసం వైఎస్ జగన్ సంక్షేమ పథకాల పేర్లు మార్చారు. 30 లక్షల మందికి తల్లులకు తల్లికి వందనం ఎగ్గొట్టారు. వైజాగ్ ప్రభుత్వ పాఠశాలలో టీచర్స్ లేరని విద్యార్థులు ధర్నా చేసిన సందర్భాలు ఉన్నాయి. చంద్రబాబు 17 వందల కోట్లు పెట్టిన బకాయిలను వైఎస్ జగన్ తీర్చారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం దారుణం. జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని అందరు చదవాలి. కరెంటు చార్జీల పేరుతో చంద్రబాబు రూ.15 వేల కోట్లు వసూలు చేస్తున్నారు. బుడమేరుతో ముంపు గురైన ప్రజలకు న్యాయం చేసిన పరిస్థితి లేదు. శాతవాహన కళాశాల ను కబ్జాకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. హిందూ దేవాలయాల మీద తెలుగుదేశం పార్టీకి సంబంధించి వారు దాడి చేస్తున్నారు. సంవత్సరం కాలంలోనే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకత వచ్చింది. లోకేష్ మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు. తల్లికి వందనంలో 87 లక్షల మంది తల్లులకు ఇవ్వాలని లెక్కలు ఉన్నాయి. లోకేష్ తనకు తానే సవాల్ విసురుకుంటున్నాడు' అని అన్నారు. డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో వైఎస్ జగన్ బటన్ నొక్కితే హేళనగా మాట్లాడారు. మీరెందుకు బటన్ నొక్కి ప్రజల ఖాతాల్లో నగలు జమ చేయడం లేదు. చంద్రబాబు ఎవరికీ మంచి చేసిన విధానం లేదు. చంద్రబాబు మద్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. వైఎస్ జగన్ స్కూల్ డెవలప్మెంట్ కోసం డబ్బులు కేటాయిస్తే హేళన చేశారు. మీరు.. 13 వేలు తల్లులు ఖాతాలో వేసి మోసం చేశారు. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టండి. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని రాష్ట్ర ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. చదువుకునే విద్యార్థులు, రైతులు, మహిళలను చంద్రబాబు మోసం చేశాడు' అని తెలిపారు.

# జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు చిత్రవిచిత్రమైన ఆంక్షలు


### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు

గుంటూరు : జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు పోలీసులు చిత్రవిచిత్రమైన ఆంక్షలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. పోలీసుల వేధింపులకు ఆత్మహత్యకు పాల్పడ్డ వైసీపీ కార్యకర్త నాగ మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించ నున్నారు. ఆయన పర్యటనకు అనుమతి తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు.. జగన్ ఇంట్లో నుంచి బయటకు వస్తే ఊరుకోం అనేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పొదిలి పర్యటనలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్ళారు.. అక్కడ నలుగురు మహిళల్ని పెట్టీ నల్ల బెలూన్లతో జగన్ కి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు.. వాళ్ళే రాళ్ళు వేసి మావాళ్ళ మీద కేసులు పెట్టారు అని అంబటి రాంబాబు÷ర్ అయ్యారు.అయితే,పోలీసుల వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పేందుకు జగన్ వస్తున్నారని మాజీమంత్రి అంబటి రాంబాబు తెలిపారు. జగన్ వెళ్తున్నారంటే అనేక మంది అనుసరిస్తారు.. వైఎస్సార్ బిడ్డగా జగన్ కోసం జనం వస్తారు.. పార్టీ కార్యకర్త మృతి చెందారు.. కాబట్టే వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శకు వెళ్తున్నారు.. ఇక, జగన్ బయటకు వస్తున్నాడంటే చంద్రబాబు, లోకేష్ భయపడుతున్నారు అని ఎద్దేవా చేశారు. మేం ఇన్ని పర్యటనలకు వెళ్ళాం.. ఎక్కడైనా లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చిందా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలు భగ్నం చేయాలనే కుట్రలు చేస్తున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. మిస్టర్ లోకేష్, మిస్టర్ చంద్రబాబు అధికారం ఉంది కదా అని మీ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు అని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఓ పక్క కేసులు పెడతారు.. మాపైనే దాడులు చేస్తారు.. ప్రజాస్వామ్యంలో ఎన్నాళ్లు సాగుతుందో మేము చూస్తామని అన్నారు. మీరు చేసిన వాగ్దాన భంగాలు ప్రజల్లోకి తీసుకువెళ్తున్నాం.. మీరు ఎన్నాళ్లు అనిచి వేస్తారో మేము చూస్తామని తెలిపారు. జగన్ కు ప్రజల్లో జనాదరణ పెరుగుతుంది.. ఇప్పటి వరకు చంద్రబాబు వెన్నుపోటు మంచితనాలు చాలా చూశాం.. భయపడితే రాజకీయాలు చేయలేం అని మాజీ మంత్రి అంబటి రాంబాబు చెప్పుకొచ్చారు.

# అరకొర ఫీజు రియంబర్స్‌మెంట్

అమరావతి : గత ఏడాది పూర్తిగా ఎగ్గొట్టి, ఈ ఏడాది కూడా అరకొర నిధులు ప్రకటించిన టీడీపీ కూటమి ప్రభుత్వం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయకుండా, వారి జీవితాలతో ఆడుకుంటోందని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర ఆక్షేపించారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని, పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఎ.రవిచంద్ర హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆటలు: విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడుకుంటోంది. ఈ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా ఇంతవరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు జమ చేయలేదు. ఫీజు చెల్లించకపోవడంతో కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులకు టీసీ ఇవ్వకుండా వేధిస్తున్నాయి. మరోవైపు దీనిపై ఇప్పటికే సమావేశమైన ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు, ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశాయి. ఇందులో అధికార పార్టీ నాయకులకు చెందిన కాలేజీలు కూడా ఉన్నాయి. విద్యార్థుల తరఫున చెల్లించాల్సిన ఫీజుకు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి నారా లోకేష్, ఆ మాట నిలబెట్టుకోకుండా.. ఏడాది పాలన ఘనతలంటూ డప్పుకొట్టుకోవడం దారుణం. వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్ల కాలంలో అమలు చేసిన విద్యా సంస్కరణలను ఏడాదిలోనే నాశనం చేశారు. విద్యార్థులకు విద్యాదీవెన కిట్లు కూడా సకాలంలో అందని పరిస్థితి నెలకొంది. పరీక్షలు కూడా విజయవంతంగా నిర్వహించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. ప్రైవేటు ఎయిడెడ్ కాలేజీల భూములపై కన్నేసి కాజేయడానికి టీడీపీ నాయకులు పోటీ పడుతున్నారు. పిల్లల చదువులను ఈ ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవడం లేదు. విద్యార్థుల బకాయిలు రూ.6,400 కోట్లు: 2024 ఏప్రిల్ నుంచి 2025 జూన్ 16 నాటికి ఆరు త్రైమాసికాలకు సంబంధించి విద్యార్థులకు ప్రభుత్వం రూ.6,400 కోట్లు బకాయి పడింది. అందులో రూ.4,200 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ కాగా, రూ.2,200 కోట్లు స్కాలర్‌షిప్ బకాయిలు ఉన్నాయి. కొందరు విద్యార్థులు ఫీజులు కట్టుకోవడం కోసం కూలీ పనులకు వెళ్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక క్వార్టర్లీ ఫీజు చెల్లింపు విధానాన్ని రద్దు చేసి హాఫ్ ఇయర్లీ విధానం తీసుకొచ్చారు. రెండుసార్లు గడువు పూర్తయినా విద్యార్థుల తరఫున ప్రభుత్వం ఫీజులు జమ చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులను తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నాయి. పరీక్షలప్పుడు హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెట్టాయి. విద్యార్థుల తల్లిదండ్రులతో అంగీకార పత్రాలు రాయించుకుని వారిని పరీక్షలకు పంపించిన దుస్థితికి రాష్ట్ర విద్యావ్యవస్థను తీసుకెళ్లారు. అబద్దాలు చెబుతున్న ప్రభుత్వం: రెండు క్వార్టర్ల ఫీజు చెల్లించామని ఈ ప్రభుత్వం అబద్దాలు చెబుతోంది. వాస్తవానికి ఏడాది కాలంలో కేవలం ఒకటిన్నర క్వార్టర్ ఫీజును మాత్రమే జమ చేసింది. ఒక క్వార్టర్ పూర్తిగా ఇచ్చి ఇంకో క్వార్టర్ సగం మాత్రమే చెల్లించి రూ.300 కోట్లు పెండింగ్ పెట్టారు.

# అమెరికా అండతో ఇజ్రాయెల్ కండకావరం



ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య గత వారం రోజులుగా సాగుతున్న యుద్ధాన్ని గమనించిన మీదట కొన్ని విషయాలు స్పష్టమవుతున్నాయి. అమెరికా శిబిరపు పూర్తి మద్దతులేనట్లయితే ఇజ్రాయెల్ ఎప్పుడో ఓడి ఉండేది. తనంతట తాను ఒంటరిగా యుద్ధం చేయవలసివస్తే బహుశా అందుకు అసలు సాహసించేదే కాదు. ఈ 13వ తేదీన వారు ఇరాన్ పై దాడులు ప్రారంభించినపుడు అంతటా ఉండిన అభిప్రాయం ఏమిటి? ఇజ్రాయెల్ ఒక అజేయశక్తి. శత్రువులందరినీ తరచు ఒంటిచేత చిత్తు చేస్తున్నది. తన శక్తితోపాటు అమెరికా, యూరోపియన్ దేశాలనుంచి ఆయుధ, ఆర్థిక బలాలు అందుతున్నాయి. రాజకీయంగా ఐక్యరాజ్య సమితి మొదలు కొన్ని అన్ని వేదికలపై సమర్థన, రక్షణ లభిస్తున్నాయి. అందుకు భిన్నంగా ఇరాన్ బలహీనమైన దేశం. పశ్చిమాసియాలోని అరబ్ దేశాలేవీ వెంటలేవు. అందువల్ల వారిని ఇజ్రాయెల్ చూస్తూ చూస్తూండగానే ఓడించి లొంగదీయగలదని. ఇపుడు జరుగుతున్న దానితో యావత్ ప్రపంచం నివ్వెరపోతున్నది. ఇజ్రాయెల్ అయితే ఉక్కిరిబిక్కిరి అవుతూ కేవలం నాలుగు రోజులు తిరిగే సరికి తట్టుకోలేక, యుద్ధంలో ప్రత్యక్ష జోక్యం చేసుకోవలసిందిగా అమెరికాను అర్థించటం మొదలుపెట్టింది. అత్యద్భుత రక్షణ కవచమని ఏళ్ల తరబడి ప్రచారం చేసిన తమ 'ఐరన్ డోమ్' అధిక భాగం నిరర్ధకంగా మారింది. స్వయంగా తాము ఉత్పత్తి చేసే క్షిపణులకు అదనంగా అమెరికన్ శిబిరం సరఫరా చేసేవి శక్తివంతమైనవే కాగా, అంతకు తీసిపోని శక్తి గల క్షిపణులతో ఇరాన్ వరుసగా ఎదురు దాడులు సాగిస్తున్నది. ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌లో ఎంత విధ్వంసం జరుగుతున్నదో ఇరాన్ దాడులలోనూ అటువంటి విధ్వంసం విస్తారంగా కనిపిస్తున్నది. ఆ విధంగా కూలుతున్న వాటిలో ఇజ్రాయెల్‌కు చెందిన సైనిక ప్రధాన కార్యాలయాలు, మొస్సాద్ కేంద్రం, రక్షణ స్థావరాలు సైతం ఉన్నాయి. ఐరన్ డోమ్‌కు అవసరమైన క్షిపణుల నిల్వలు తరిగిపోతున్నాయి. ఈ దిగ్భ్రమల నుంచి తేరుకోలేని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ, (%×ంతీఖువశ్రీఱ ాతీఱఎవ వీఱఅఱర్‌వతీ చీమ్ఖుఅఘ్ఖుష్త్రబ%)ఆయన రక్షణ మంత్రి, సైన్యాధిపతి భయకంపితులవుతున్నట్లు వారి ముఖ కవళికలు రెచ్చిపోయిన మాటలే చెప్తున్నాయి. నెతన్యాహూ యుద్ధానికి మొదట అన్నదేమిటి? ఇరాన్ అణు పరిశోధనా కేంద్రాలను ధ్వంసం చేయటం, సైనిక శక్తిని పూర్తిగా దెబ్బతీయటం, అంతింగా అక్కడి ప్రభుత్వాన్నే కూలదోసి తమకు అనుకూలమైన కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం. ఇదంతా నల్లేరుపై బండి నడకవలే చకచకా కొన్ని రోజులలోనే జరిగిపోగలదన్నది వారి అంచనా. ఆ తరహాలో యుద్ధం కోసం కొన్ని సంవత్సరాలుగా సన్నాహాలు చేస్తున్నారు. దీనంతటికి అమెరికన్ శిబిరపు మద్దతు పూర్తిగా ఉంది. పైకి ఇరాన్‌తో చర్చలు అని కపటపు రాజకీయం సాగిస్తూ, తెరవెనుక మాత్రం మరొకటి చేస్తూ వచ్చారు. కాని ఇజ్రాయెల్ మూడు లక్షాలలో ఏదీ నెరవేరకపోగా, అటువంటి అవకాశం అయినా లేదని ఈ వారం రోజుల యుద్ధంలో తేలింది. ఇరాన్ అణుకేంద్రాలపై దాడులైతే జరిపారు గాని స్వల్పంగా తప్ప నష్టం చేయలేకపోయారు. ఇరాన్ క్షిపణుల ఉత్పత్తి కేంద్రాలు, నిల్వలు ఆ సువిశాల దేశంలో అనేక చోట్ల విస్తరించి ఉన్నందున వాటి జాడలైనా పూర్తిగా తెలియటం లేదు. ముఖ్య సైన్యాధికారులు కొందరిని చంపగలిగినా, ఆ స్థానాలను వెంటనే ఇతరులు భర్తీ చేస్తున్నారు. ఇక ప్రభుత్వ మార్పిడి అన్నది ఒక హాస్యాస్పదపు మాట. ఇరానియన్లు ఒక సుదీర్ఘమైన చరిత్ర గల గొప్ప జాతి. అంతర్గత అసంతృప్తులు కొంత ఉన్నా బయటినుంచి ముప్పు ఏర్పడటంతో వెంటనే జాతీయతా భావనలతో అంతా ఒకటయ్యారని వార్తలు సూచిస్తున్నాయి. మరొక వైపు, ఇజ్రాయెల్ వద్ద గల ఆయుధ నిల్వల కన్న ఇరాన్ వద్ద చాలా ఎక్కువ. రెండింటికి సరిహద్దులు కలిసిలేవు గాని, ఉండి ఉంటే ఇజ్రాయెల్ కన్న కొన్ని రెట్లు ఎక్కువ సైన్యం గల ఇరాన్ ఇప్పటికే ఇజ్రాయెల్‌లోకి చొచ్చుకుపోయి ఉండేది. ఇజ్రాయెల్‌కు పైచేయి ఉన్నది ఒక్క వైమానిక బలంలోనే. అయితే, తమ రక్షణ వ్యవస్థలను ఒక రోజు గడిచేసరికి క్రియాశీలం చేసిన ఇరాన్, ఎదురు దాడులతో కొన్ని విమానాలను ఇప్పటికే కూల్చివేసింది. యుద్ధ పరిస్థితి తాము అంచనా వేసినట్లు లేకపోవటంతో, ఇది ఇట్లానే కొనసాగితే ఓటమి తప్పదని అర్థమైన నెతన్యాహూ వరుసుగా ట్రంప్‌ను సంప్రదించటం మొదలుపెట్టారు. ఆ మీదట జరుగుతున్నదేమిటో చేస్తూనే ఉన్నాము. యుద్ధంలో తమ ప్రమేయం ఏమాత్రం లేదని, అది తమ యుద్ధం కాదని, వారేదో చిన్నపిల్లల్లా పోట్లాడుకుంటున్నారని, పోట్లాడుకోనివ్వండని, ఇరాన్‌తో తమ చర్చలు కొనసాగుతాయని, తాము కోరుకునేది ఇరాన్‌కు అణ్వస్త్రాలు లేకపోవటం ఒక్కటేనని అంటూ వచ్చిన ట్రంప్, ఇజ్రాయెల్ ఓడుతున్న స్థితిని గమనించే సరికి ఒక్కసారిగా మాట మార్చారు. తన నటనలను వదలివేసారు. అమెరికన్ ప్రయోజనాలకోసం ఇజ్రాయెల్‌ను ముందుంచి యుద్ధాలు నడిపించే ఎత్తుగడ చెల్లటంలేదని అర్థం కావటంతో ఇక తప్పనిసరి అయి తానే రంగంలోకి దిగటం మొదలు పెట్టారు.ఆ విధంగా, పశ్చిమాసియా ప్రాంతంలో గల 19 సైనిక స్థావరాలను క్రియాశీలం చేసారు. సమీప సముద్రాలలోకి నౌకాబలాలను పంపుతున్నారు. ఇప్పటికే గల 40,000 సేనలకుతోడు మరిన్ని పటాలాలను బట్వాడా చేస్తున్నారు.

# యువతిపై చేయి చేసుకున్న ర్యాపిడో రైడర్

బెంగళూరు : ర్యాపిడో బైక్ డ్రైవర్ ఓ యువతిపై చేయి చేసుకున్న సంఘటన సోమవారం కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో చోటుచేసుకుంది. ర్యాపిడో బైక్ రైడర్ ఓ అమ్మాయిపై చేయి చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ర్యాపిడో, ఊబర్, ఓలా వంటి సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. ఆన్‌లైన్‌లో రైడ్ బుక్ చేసుకుని ఈజీగా గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు ఎక్కువగా వీటిపైనే ఆధారపడి ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో బెంగళూరులో ఓ యువతి ర్యాపిడో బైక్ రైడ్ బుక్ చేసుకుంది. ఈ క్రమంలో ఆమెకు చేదు అనుభవం ఎదురైంది. ర్యాపిడో బైక్ డ్రైవర్ ర్యాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంప్ చేశాడు. దీంతో ఆమె రైడ్‌ను మధ్యలోనే ఆపి కిందకు దిగింది. ర్యాష్ డ్రైవింగ్‌పై అతడిని ప్రశ్నించింది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఆగ్రహంతో ఊగిపోయిన బైక్ డ్రైవర్.. ఆ యువతిపై చేయి చేసుకున్నాడు. రోడ్డుపైనే యువతి చెంప ఛెళ్లుమనిపించాడు. దీంతో ఆమె ఒక్కసారిగా కింద పడిపోయింది. అక్కడున్న స్థానికులు ఈ తతంగాన్నంతా చూస్తున్నారు తప్పితే ఆపే ప్రయత్నం చేయలేదు. ఈ నెల జూన్ 14న జయనగర్ ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ ఘటన తాజాగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సంఘటన పై బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# జాయినింగ్ ఆర్డర్ కోసం 20వేలు డిమాండ్

### ఎసిబికి చిక్కిన ములుగు డిఇవో

ములుగు : జిల్లాలో అవినీతి నిరోధక శాఖ దాడు చేసింది. ములుగు జిల్లా డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కార్యాలయంలో ఏసీబి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కన్నాయిగూడెం మండలం, లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఓ ఉద్యోగి జాయినింగ్ ఆర్డర్ కోసం డీఈఓ కార్యాలయంలో 20 వేల రూపాయలు లంచంగా డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ముందస్తు సమాచారం మేరకు ఏసీబీ అధికారులు రైడ్ నిర్వహించారు.



# దర్శకుడికి ఖరీదైన బహుమతి ఇచ్చిన నాని..

## ఈ విషయాన్ని ఎందుకంత సీక్రెట్‌గా ఉంచారు..!

ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చి స్వయంకృషితో స్టార్ హీరోగా ఎదిగారు నాని. చూడటానికి పక్కింటి అబ్బాయిలా కనిపించే నాని ఎక్కువగా ఫ్యామిలీ ఆడియన్స్‌ని అలరిస్తూ స్టార్ హీరోగా ఎదిగాడు. సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా ప్రేక్షకులకి విభిన్నమైన సినిమాలని అందించాలని ఎప్పుడు తాపత్రయపడుతుంటారు. ఇక ఇప్పుడు నాని మాస్ హీరోగా ఎదిగేందుకు కృషి చేస్తున్నాడని అనిపిస్తుంది. హిట్ 3, ది ప్యారడైజ్ అనే చిత్రాలతో నాని ప్రేక్షకులకి డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతున్నట్టు తెలుస్తుంది. నాని నటించిన హిట్ 3 మూవీ మరి కొద్ది రోజులలో ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ సినిమాలో అర్జున్ సర్కార్ అనే పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. గతంలో ఎప్పుడు కనిపించని పాత్రలో కనిపించి అలరించబోతున్నట్టు తెలుస్తుంది. ఇక నాని హీరోగానే కాకుండా అటు నిర్మాతగానూ సక్సెస్ అవుతున్నారు. కొత్త వాళ్లని పరిచయం చేస్తూ మంచి హిట్స్ కూడా అందిపుచ్చుకుంటున్నారు. ఇటీవల తన సొంత బ్యానర్ పై కోర్టు అనే చిన్న చిత్రాన్ని నిర్మించారు నాని. చిన్న సినిమాగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. ఈ సినిమాతోనే రామ్ జగదీష్ అనే మరో కొత్త దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు. కోర్టు చిత్రంలో ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించగా, ఈ సినిమా ప్రేక్షకులని ఎంతగానో అలరించింది. ప్రస్తుతం ఓటీటీలో కూడా ఈ మూవీ స్ట్రీమ్ అవుతుండగా, ఇందులోను మంచి రెస్పాన్స్ వస్తుంది. అయితే కోర్టు మూవీ మంచి విజయం సాధించిన నేపథ్యంలో చిత్ర నిర్మాత నాని దర్శకుడికి ఖరీదైన కారుని బహుమతిగా ఇచ్చారట. నాని ఈ మధ్య కాలంలో చాలా ఇంటర్వ్యూలలో పాల్గొన్నా కూడా ఎక్కడా ఈ విషయాన్ని రివీల్ చేయలేదు. కోర్టు డైరెక్టర్ ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని రివీల్ చేసాడు. నాని చేతుల మీదుగా కారు బహుమతిగా తీసుకోవడం పెద్ద అచీవ్ మెంట్ అని చెప్పిన ఆ దర్శకుడు..ఈ విషయాన్ని ఆనందంగా అందరికీ చెప్పుకోవాలని ఉందని.. కానీ గిఫ్ట్ ఇచ్చి ఇలా బయటకు చెప్పుకోవడం నానికి ఇష్టం లేదని.. అందుకే ఎవరికీ చెప్పలేదని పేర్కొన్నారు.



# సూర్యతో జోడీగా..

గత రెండేళ్లుగా తెలుగు సినిమాలు బ్రేక్‌నిచ్చింది అగ్ర కథానాయిక కీర్తి సురేష్. ప్రస్తుతం ఈ భామ తమిళ ఇండస్ట్రీపై ఎక్కువగా దృష్టి పెడుతున్నది. తాజాగా ఆమె తెలుగు, తమిళ ద్విభాషా చిత్రంలో ఓ భారీ ఆఫర్‌ను దక్కించుకున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. 'లక్కీ భాస్కర్'తో బ్లాక్‌బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు దర్శకుడు వెంకీ అట్లూరి. త్వరలో ఆయన తమిళ అగ్ర హీరో సూర్యతో ఓ సినిమా చేయబోతున్నారు. మారుతీ కార్లకు సంబంధించిన నేపథ్య కథాంశంతో తెరకెక్కించనున్న బయోపిక్ ఇదని సమాచారం. '796 సీసీ' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారని తెలిసింది. ఈ సినిమాలో కథానాయికగా చాలా మంది పేర్లు వినిపించాయి. తాజా సమాచారం ప్రకారం కీర్తి సురేష్‌ను ఫైనల్ చేసే ఆలోచనలో చిత్ర బృందం ఉన్నట్లు తెలిసింది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ భారీ వ్యయంతో తెరకెక్కించనుంది. మే రెండో వారం నుంచి ఈ సినిమా షూటింగ్ మొదలుకానుందని సమాచారం.

# పాకిస్థాన్ నటులపై భారత్‌లో నిషేధం..

## 'అబీర్ గులాల్' సినిమాపై కేంద్రం బ్యాన్

జమ్మూ కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన పహల్గాంలో ప్రకృతి అందాలను ఆస్వాదించడానికి వెళ్లిన పర్యటకులపై సోమవారం మధ్యాహ్నం ఉగ్రవాదులు దాడి జరిపిన విషయం తెలిసిందే. ఈ నరమేధంలో 28 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడితో కశ్మీర్‌లోయతోపాటు దేశంమొత్తం భగ్గుమంది. ఈ ఉగ్రదాడికి ప్రతీకారంగా కేంద్రం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇదిలావుంటే ఈ ఘటన అనంతరం పాకిస్థాన్‌కి చెందిన నటులపై భారత ప్రభుత్వం నిషేధం విధించినట్లు తెలుస్తుంది. ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. పాకిస్తానీ నటుడు ఫవాద్ ఖాన్ 9 ఏండ్ల తర్వాత మళ్లీ బాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇవ్వబోతున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ నటి వాణీకపూర్ పాకిస్థాన్ నటుడు ఫవాద్ ఖాన్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'అబీర్ గులాల్'. ఈ సినిమా మే 09న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. ఇందులో పాకిస్థాన్ నటుడు ఫవాద్ ఖాన్ హీరోగా నటిస్తుండడంతో మూవీని కేంద్రప్రభుత్వం బ్యాన్ చేసినట్లు తెలుస్తుంది. అలాగే పాకిస్థాన్‌కి చెందిన నటులపై భారత్‌లో నిషేధం విధించబోతున్నట్లు సమాచారం. ఇటీవలే ఈ మూవీ నుంచి రెండు పాటలను చిత్రయూనిట్ విడుదల చేయగా.. తాజాగా వాటిని యూట్యూబ్‌లో నుంచి మేకర్స్ తొలగించారు.







# ఆ రోజు కోసం ఎదురుచూస్తున్నా

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన మనసులోని కోరికను బయటపెట్టేసింది సహజనటి సాయిపల్లవి. ఆమెకు జాతీయ అవార్డు అందుకోవాలని ఎంతో ఆశగా ఉందట. దానికి బలమైన కారణం కూడా ఉందట. ఆ విషయం గురించి ఆమె మాట్లాడుతూ 'పెళ్లప్పుడు కట్టుకోమని మా మామ్మ నాకు ఓ చీర ఇచ్చింది. అప్పుడు నాకు 21ఏళ్లు. అప్పటికింకా నేను సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వలేదు. అసలు ఆ ఆలోచనే లేదు. పెళ్లి చేసుకునేటప్పుడు కట్టుకుందామని ఆ చీర దాచుకున్నాను. కొనేళ్లకు అనుకోకుండా 'ప్రేమమ్'తో నటిని అయ్యాను. 'ఫిదా'తో మంచి పేరొచ్చింది. ఏదో ఒక రోజు తప్పకుండా ఒక ప్రతిష్టాత్మక అవార్డు కూడా అందుకుంటాననే నమ్మకం వచ్చింది. అందుకే.. జాతీయ అవార్డు అనేది నిజంగా నాకొస్తే.. అప్పుడు మా మామ్మ ఇచ్చిన చీర కట్టుకొని ఆ అవార్డు అందుకోవాలి అని నిశ్చయించుకున్నా. నిజంగా అవార్డు వచ్చినా, రాకపోయినా.. ఆ చీర ధరించే వరకూ ఆ ఒత్తిడి మాత్రం నన్ను వదలదు.' అంటూ చెప్పుకొచ్చింది సాయిపల్లవి. నిజానిక్కూడా ఈ దఫా సాయిపల్లవికి నేషనల్ అవార్డు పక్కా అని పలువురి అభిప్రాయం. 'అమరన్'లోని ఆమె నటనకు తప్పకుండా అవార్డు వస్తుందని చాలామంది నమ్ముతున్నారు. అదే జరిగితే సాయిపల్లవి ఒత్తిడీ తీరుతుంది. అభిమానుల ఆకాంక్షా నెరవేరుతుంది.



# ఆ హీరో తెగ ఇబ్బంది పెట్టేవాడు : శ్వేతబసు

మొదటి సినిమాతోనే కుర్రకారును హృదయాల్లో ప్రత్యేక క్రేజ్ తెచ్చుకుంది. కొన్నేళ్లుగా ఆమె తెలుగు సినిమాకు దూరంగా ఉంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్ గురించి మాట్లాడారు. ఒక తెలుగు సినిమా సెట్‌లో దారుణంగా అవమానించారని అన్నారు. ఆ సెట్‌లో ప్రతిఒక్కరూ శరీరాకృతి విషయంలో ఎంతగానె ఎగతాళి చేశారని చెప్పారు. ఆ మాటలు ఎంతగానో బాధించాయని ఆవేదన వ్యక్తం చేశారు. "నటిగా నేను సంతృప్తిగానే ఉన్నా. నాకు నచ్చిన సినిమాలు చేశాను. ప్రస్తుతం టెలివిజన్ ఇండస్ట్రీలో రాణిస్తున్నాను. కెరీర్ పరంగా ఇబ్బందిపడిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా ఒక తెలుగు సినిమా సెట్‌లో చాలా ఇబ్బందిపడ్డా. హీరోతో పోలిస్తే నేను ఎత్తు తక్కువగా ఉన్నానని సెట్‌లో ఉన్న ప్రతిఒక్కరూ నన్ను ఎగతాళి చ్టేసవారు. హీరో ఆరడుగులు ఉంటే ఈవిడేమో 5 అడుగులు ఉందని కామెంట్ చేసేవారు. ఇక, హీరోతో వచ్చిన సమస్య మరో స్థాయిలో ఉండేది. అతను ప్రతి సన్నివేశాన్ని మార్చేస్తుండేవాడు. గందరగోళానికి గురి చేసేవాడు. రీటేక్స్ ఎక్కువగా తీసుకునేవాడు. నిజం చెప్పాలంటే నాక్కూడా తెలుగు సరిగ్గా రాదు. కానీ, నేను ఏదో ఒకరకంగా డైలాగ్స్ నేర్చుకొని షూట్‌లో నడిపించేదాన్ని. అతను మాత్రం అలా కాదు. మాతృభాష తెలుగే అయినప్పటికీ అతనికి భాషపై పట్టు లేదు కానీ, నన్ను మాత్రం నా కంట్రోల్‌లో లేని నా ఎత్తు గురించి కామెంట్ చేసేవాడు. ఎత్తు అనేది వారసత్వంగా వస్తుంది కదా. దానికి నేనేం చేసేది. నాకు తెలిసి నేను అంత బాధపడిన సెట్ ఏదైనా ఉందంటే అదే" అని శ్వేతా బసు అన్నారు. 11 ఏళ్ల వయసులోనే నటిగా కెరీర్ ప్రారంభించింది శ్వేతా బసు ప్రసాద్. 'మక్డి' అనే సినిమా ఆమె నటించిన తొలి చిత్రం. 2008లో తెరకెక్కిన 'కొత్తబంగారు లోకం'తో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమా విజయం తర్వాత 'రైడ్', 'కాస్కో', 'కళవర్ కింగ్', 'ప్రియుడు', 'జీనియస్' వంటి చిత్రాల్లో యాక్ట్ చేశారు. 2018లో విడుదలైన 'విజేత' తర్వాత ఆమె తెలుగు సినిమాల్లో యాక్ట్ చేయలేదు. ప్రస్తుతం వెబ్‌సిరీస్‌లు, సీరియళ్లు చేస్తూ బిజీగా ఉంది. అప్పుడప్పుడు దర్శకత్వ శాఖలోనూ పని చేస్తుంటుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com